వ్యాసచంద్రిక

(ముద్రితాముద్రిత రచనాసంపుటి)

రచన:

మహాకవి గురజాడ

సంకలితము:

అవసరాల సూర్యారావు



విశాలాంధ్ర ప్రచురణాలయము,

విజయవాడ-2.

ప్రథమ ముద్రణ :
నవంబరు : '౫౩.
ద్వితీయ ముద్రణ :
ఫిబ్రవరి '౫౫

ప్రచురణ నెం. 11

వెల : 1—8—0

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు,
విజయవాడ-2,

పీఠిక

ఆంధ్రసాహితికి అప్పారాయకవీంద్రులు అమర్చిన ఆభరణాలనేకం. నీలగిరి పాటలు, ముత్యాలసరాలు, సుభద్ర, కన్యాశుల్కం, కొండుభట్టీయం, కొన్ని ఆణిముత్యాలవంటి కథలు, మరికొన్ని సారస్వత వ్యాసాలు: ఇవి ఆయన మన కందించిన కృతులు. అయితే మహాకవి అందించిన రచనలకంటే అందివ్వదలచుకున్న కృతులనేకం. తలపెట్టిన రచనా వ్యాసంగం మహత్తరమైనది. ఆంధ్రకవుల చరిత్ర, కళింగ దేశ చరిత్ర, కొన్ని సాంఘిక నాటకాలు, నవలలు, చిన్నకథలు, సారస్వత విమర్శలు. ఇవి అప్పారావుగారు వ్రాయసనుకట్టి పూర్తిచేయకుండానే పరమ పదించారు. ఆంధ్ర సాహిత్యాన్ని మరికొన్ని కావ్యాలతో సంపన్నవంతం చేయాలనే ఆయన సంకల్పం నెరవేరిందే కాదు. అన్నీ అసంపూర్ణ రచనలుగనే మిగిలిపోయినవి. కారణం, ఆయనకు తీరికలేని లావాదేవీలు: కలిసిరాని ఆరోగ్యం.

సగం సగం వ్రాసి, పూర్తిచేయక విడచిన కృతులు, వ్రాద్దామనే తలంపుతో తీసుకున్న నోట్సు, మిత్రులతో ఆయన జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలూ, డైరీలలో ఉల్లేఖించుకున్న ఉదంతాలు, ప్రకృతి పరిశీలనలు; వీటిని మనం గమనించినట్లయితే మహాకవి నిశితమేధాసంపత్తీ, నిండు హృదయమూ ద్యోతకమవుతాయి. అసంపూర్ణంగా పడివున్న ఆయన రచనలు మన కంటపడ్డపుడు 'యివికూడా పూర్తయితే ఎంత బాగుండును!' అనే కోరిక ఉదయిస్తుంది. ఆయన వ్రాసిన అచ్చొత్తించిన అనేక ఆంగ్లపద్యాలు, వ్యాసాలు యిపుడు లభించడంలేదు. అప్పారావుగారు తాము చదివిన కావ్యాలపై తమ అభిప్రాయాలను ఆ కావ్యాల మార్జినులలో వ్రాసి వుంచారు; కాని ఆ కావ్యాలు అన్నీ యిపుడు మనకు కనిపించవు. కారణం ఆయన లైబ్రరీ నలుమూలలకు చెదిరిపోయింది. ఇదేవిధంగా ఆనాటి కవుల

తోను, విద్యానేత్రులతోను వారు జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు, అప్పుడప్పుడు సమావేశాలలోను, సభలలోను ఆయన కావించిన ప్రసంగాలు పత్రికలలో అచ్చు అయినా మనకు మిగిలినవి కొన్నో, రెండో!

నవ్యాంధ్ర సాహిత్యయుగ పురుషులుగా గురజాడ మహాకవి గారి వాఙ్మయసేవ ఎంతటి అమూల్యమైనదో అవగాహన చేసుకొనేందుకు వారి ముద్రితరచనల పరిశీలన చాలును. అయితే సాహిత్య సామాజిక రంగాల్లో వారి పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకుందుకు ఆయన రచించిన అముద్రిత ముద్రిత కృతుల అధ్యయనం అవసరం.

ఇదివరకు ప్రకటింపబడినవీ, ప్రకటింపబడనివీ అన్ని రచనలను కొన్ని సంపుటాలుగా వెలువరించాలని మా సంకల్పం. అట్టి ఉద్యమ తొలిపూవు ఈ వ్యాసచంద్రిక. శశిలేఖ, ఆంధ్రభారతి మొదలైన పత్రికలలో వెలువడిన వ్యాసాలుకొన్ని, అసలు వ్రాతప్రతులలోనే వుండిపోయిన వ్యాసాలు మరికొన్నీ ఈ వ్యాససంపుటిలో సంతరించాము. 'రవీంద్రకవి'లోని ఒకభాగమూ, విశ్వవిద్యాలయాలు : సంస్కృతి, మాతృభాషలు, ఆధునిక ఆంధ్రవచనరచన, మద్రాసు కాంగ్రెసుమహాసభ అనే వ్యాసాలు మహాకవి ఆంగ్లభాషలో రచించినట్టివి. 1918 వ సంవత్సరములో మదరాసు విశ్వవిద్యాలయ సెనేటు యావజ్జీవితసభ్యులుగా నియుక్తులైన పిదప ప్రస్తావరూపంగాను విశ్వవిద్యాలయానికి సమర్పించిన రెండు నివేదికలు యీ సంపుటిలో సంకలితము. రచనాకాలం, 1915వ ప్రాంతం. భాష. ఆంగ్లం. విద్యాలయాలలో సంస్కృతి, మాతృభాషల బోధనాపద్ధతులు ఎలాగున వుండవలెనో "విశ్వవిద్యాలయాలు : సంస్కృతి, మాతృభాషలు" అనే రచనలో విపులంగాను చర్చించారు. ఏవిధమైన తెలుగు వచనకావ్యాలు ఎంతవరకు పాఠ్యగ్రంథాలుగా నియమింపవలెనో వివరిస్తూ వ్రాసిన వ్యాసం "ఆధునిక ఆంధ్రవచనరచన." ఇది సుప్రసిద్ధ విద్యావేత్త కీ. శే. కట్టమంచి రామలింగారెడ్డిగారి సూచనలకు అనుగుణంగా మహాకవి విశ్వవిద్యాలయానికి సమర్పించిన నివేదిక. విద్యావేత్తగా ఆయన ఘనతను చెప్పేందుకు యీ వ్యాసాలు చాలు.

రవీంద్రకవి, వంగీయ సాహిత్యపరిషత్తు అనే వ్యాసాలు వారికి వంగదేశపు కవులతో, పండితులతో గల స్నేహసంబంధాల్ని తెల్పుతున్నాయి.

కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి, కొక్కొండ వేంకటరత్నం, వావిలకొలను సుబ్బారావు, వేదము వేంకటరాయశాస్త్రి, శ్రీరాముల సచ్చిదానందశాస్త్రి, కొమర్రాజు లక్ష్మణరావుపంతులు, భోగిరాజు నారాయణమూర్తి మొదలైన గ్రాంథికుల గ్రాంథికభాషావాదాన్ని సోపపత్తికంగా పూర్వపక్షంచేసి తమ వ్యావహారికభాషావాదాన్ని స్థాపించారు అప్పారావుగారు. మన ఇళ్లల్లో మనం ఎలా మాట్లాడుకుంటున్నామో, ఉత్తరాలను ఏ భాషలో రాస్తున్నామో అలాగునే పుస్తకాలను రాయాలని, ప్రజలు మాట్లాడుకునే భాషకు తప్ప గ్రాంథికభాషకు కావ్యాలలో స్థానంలేదని, వారు అనేక వ్యాసాలను రాశారు. ప్రసంగాలను చేశారు. ఊరూ పేరూ లేని పండితులు ఎవరో రాసిన నిరసింపు ఉత్తరాలకు శ్లోకాలతో సమాధానా లిచ్చారు.

సంస్కృతానికి, తెలుగుకు జన్య జనకభావసంబంధము లేదని "ప్రాచీన ద్రవిడము" నుండి ఆంధ్ర, కర్నాట, తమిళ, మలయాళములు విభాగిల్లినవని అప్పారావుగారు కొన్ని పరిశోధకవ్యాసాలను రాయ సంకల్పించినట్లు వారి మన 1895 సంవత్సరపు డైరీ తెలియజేస్తున్నది. అయితే ఆయన కృషి అక్షరరూపం దాల్చలేదు. అట్టి పరిశోధనలలో వెలువడినదే "కన్నడ వ్యాకరణముల"నే వ్యాసం.

నన్నయకు పూర్వము ఆంధ్రకవితాతత్వం తెలుసుకొందుకు ఆధారాలు లేవు. తెలుగున రాయబడ్డ శాసనాలే ఆధారం. నన్నయయే మొట్టమొదటి కవి అని కొందరు, కాదని మరికొందరు ఆ రోజులలో దీర్ఘచర్చలను సాగించారు. యుద్ధమల్లుడి బెజవాడ శాసనములో మధ్యాక్కర పద్యాలు వున్నవి. కనుక యుద్ధమల్లుడు నన్నయకు పూర్వుడు. నన్నయకు ముందు తెలుగున పద్యరచన కలదని తేలినది. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, కీ.శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మున్నగు పండితప్రముఖులు అనేక శాసనాధారాలతో, ఛందోప్రమాణాలతో నన్నయకుపూర్వము తెలుగున పద్యరచన కలదని పరిశోధనలవలన తేటతెల్లంచేశారు. యీ వాదాన్ని పండితు లందరూ అంగీకరించడంవలన యిప్పుడిక యిది వివాదగ్రస్త విషయం కాక పోయింది. కాని యీ ప్రశ్న వొకనాడు ఎటూ తేలలేదు. వివాదగ్రస్త మైనది. నన్నయకు పూర్వము ఆంధ్రమున పద్యరచన కలదని అప్పారావుగారు

శాసనపరిశోధనలతో, ఆధారాలతో యుక్తియుక్తమైన కాలాన్ని నిర్ణయిస్తూ "ఆంధ్రకవితాపిత" అనే వ్యాసంలో నిరూపించారు.

విద్యాశాస్త్రిగా, భాషాశాస్త్రిగా, విమర్శకునిగా మహాకవిని "వ్యాస చంద్రికలో" మనం దర్శిస్తాము. వివిధ విషయాలపై ఆయన అభిప్రాయాలేమో అవగతం చేసుకుంటాము. మహాకవి భావనలు ఆంధ్రసాహిత్యానికీ, సాహిత్యాభిమానులకీ వేడుక అయినాయి.

సాహిత్యవేత్తలు, అభిమానులు మా ఉద్యమాన్ని ఆదరించి ప్రోత్సహిస్తారని ఆశ. తెలుగుగడ్డ అన్నివిధాలా చేయూతనిస్తుందని మా దృఢవిశ్వాసం.

— ప్రచురణకర్తలు

విషయసూచిక

పుట

కావ్యాలలో శృంగారం

కావ్యములలో శృంగార మెంతవరకు వర్జనీయ మను చర్చ తెనుగు పత్రికలలో జరుగుచున్నది. ఒక్కొక్క పుస్తక మునుబట్టి దానిలో పదిపంక్తులుతీసి, నాటిని పచ్చిశృంగారంగా యెంచి, పుస్తకమును గ్రహించుటన్నది అల్పదృష్టి. గత కాలము లోను, అన్యదేశములలోను కళలస్థితిని కానక చేయు సిద్ధాంతము లట్టి సిద్ధాంతములు కాని, గట్టి సిద్ధాంతములు కానేరవు.

పాశ్చాత్యకవులలో శృంగారము మెండా, మనలో మెండా అను విషయమున పండితులు భిన్నాభిప్రాయులయి యున్నారు. పాశ్చాత్యులు మన కావ్యములందు పచ్చి శృంగారము మెండని అనాలోచితముగా వ్రాయుటకలదుగాని, వారింటి మంటికింపటిని వారు చూచుకున్నచో, వారు నోరెత్తరని నా నమ్మకము.

గ్రీకు దేశమున శిల్పకారులకళ దిశిమొల బొమ్మలతో నారంభమై యీనాటి ఫ్రెంచి యకాడమి బొమ్మలుగ పరిణమించినది. ఒంటినస్త్రీ, యవయవముల బయటబెట్టు పుట్టముల గట్టి, నేలకొలది పెద్దమనుష్యులమను మగవారియెదుట, నాట లాడి, వారి నానందమగ్నులను జేయు కౌశలము పాశ్చాత్య

లదేకదా. పదుగురియనుట స్త్రీని ముద్దుపెట్టుకొనుట, ఆలింగనము చేసికొనుట, వారిలో సర్వసామాన్యమేకదా.

మతగ్రంథములట్లుండగా బొకాసియో వ్రాసిన డికామిరన్ మొదలగు యూరోపుభాషలలోని పచ్చిశృంగారగ్రంథములమాట చెప్పనవసరములేదు. అందులో ఫ్రెంచికవులమాట లోకప్రసిద్ధమేకదా.

ఇంగ్లీషు కవులలో వాల్మీకి యగు చాసరుకథలందలి పచ్చిశృంగారమునకు యీనాడు సమాధానము కల్పించుకోవలసివచ్చినది. మార్లో అను కవికృతమగు "హీరో అండ్ లియాండర్" అను కావ్యమును, ఆవిడ్ అను రోమను కావ్యముల భాషాంతరీకరణమును, షేక్స్పియరుని "రేప్ ఆఫ్ లుక్రీస్" "వీనస్ అండ్ యడోనిస్" అను కావ్యములను, "మెర్రీ వైవ్స్ ఆఫ్ విండర్సు, హెన్రీ ది ఫోర్తు" అను నాటకములును మన ప్రబంధములకు తీసిపోవు.

మన దేశమున వేదములు మొదలుకొని సంస్కృతములో యీనాటివరకును రచితములయిన అనేక గ్రంథములలో పచ్చిశృంగారమున్నదే. సంస్కృతకవుల త్రోవనుబోయిన ప్రాచీన ఆంధ్రకవులమాట అటులుంతము. ఈనాటికవులలో ముసగాంద్ర కొందరినెంచి వారి సరణిని పరీక్షించినచో కూడిన దెద్దియో కూడనిదెద్దియో బయలుపడగలదు.

అందు భాషాసంస్కర్తలలో మొనగాండ్రు శ్రీ రాయబహద్దర్ వీరేశలింగముపంతులుగారు. వారిమార్గమును ముందు విచారించి చూచెదను. గ్రామ్యభాషకు ప్రాణముపోసిన వారు వీరేశలింగము పంతులుగారు. వారు తమ గ్రంథముల

వన్నిటిని జేర్చి అనేక సంపుటములుగా నచ్చొత్తిరి. తెనుగుభాషకు వారు మహోపకారము చేసిరనుటకు సందియము లేదు. అట్టి సంపుటములలో నగ్రస్థానముపొంది ప్రథమసంపుటములో జేరనవి గ్రామ్యభాషలో వ్రాయబడిన కొన్ని ప్రహసనములు.

వీ రేశలింగముపంతులుగారు ఆంగ్లేయ నాటకమహా ప్రపంచంలోనుండి తెనుగుచేసిన ప్రహసనములు చాల నున్నవి. విషయవినోదసాఫల్యము లే. చుంబనాలింగనము లనుగూర్చి మొదట సంపుటము 10, 15, 34, 41 పుటలను చూడుడు.

లాక్షణికులలో బ్రహ్మశ్రీ వేదము వెంకటరాయశాస్త్రుల వారు అగ్రగణ్యులుకదా. వారు రచించిన ఉషయను నాటకమున 13, 25, 27, 28, 37, 38, 68, 69 పుట లీవిషయమున చూడతగ్గవి.

శ్రీ పంతులుగారు భాషాసంస్కరణకర్తలును, సంఘ సంస్కర్తలును నైనను రక్తబలముచేత మన ప్రాచీనకవుల శృంగారము వీరికి ఆమూలాగ్రముగా నబ్బినది. అందుకు నిదర్శనము ప్రథమసంపుటములో నగ్రాసనమునకు బూనిన అపూర్వ బ్రహ్మచర్యమను ప్రహసనమే.

పచ్చిశృంగారము రెండురీతులుగా నుండును. రత్యాది వర్ణనమును, స్త్రీల అవయవములను వర్ణించుటయు నందొకటి. నిజమయిన పచ్చిశృంగారమన్నది పరకీయ శృంగారము. ఈ శృంగారమే "అపూర్వ బ్రహ్మచర్య ప్రహసనము"నందు వర్ణింపబడినది.

ఈ నాటక కథానాయకుడు రమాకాంతంపంతులుగారు. ఇతని గూర్చి భృత్యుడగు కరటకరెడ్డి, యిట్లు చెప్పు చున్నాడు :

"రెండు సంవత్సరములనుండి నాభాగ్యము యజమానుని కంటిపెట్టుకుంటా కాపాడుకొస్తున్నాను. అతనికంటె ఎక్కువ యిక నాకు భార్య ఆనేదేమి. పెళ్ళికాకున్న యీ పిల్లవాడంటేనా ఆయన జీవానికి వుపాయముని ఆలోచిస్తూ వున్నాను. ఆయనను మునిసిపల్ కమీషనరు, లోకల్ఫండు మెంబరు, గుంటూరి మేజిస్ట్రేటు, డిస్ట్రిక్టుకోర్టు ప్లీడరవటంచేత యిప్పుడు చదువు చేసే హోదాలో అని అందరు జనుస్తూవుంటారు. వాసుదేవరావు పంతులుగారిభార్య పుట్టింటికి వెళ్ళిపోవటంచేత ఆవిడనిమిత్తం మా పంతులుగారు, యీవేళ స్త్రీ మరుమీద కొవ్వూరు వెళ్ళా రారు".

ఈ నాటకమునందు కథ యేమనగా రమాకాంతం పంతులుభార్య పుట్టింటికి వెళ్ళియుండును. పట్నమున పనులు అయినను తన్ను వదలి పుట్టింట నామె యుండదనియు, పట్టమానమందగనే బండి చేసుకొని, మడుంగున వచ్చి తన స్వేచ్ఛా ప్రవర్తనకు భంగము కలుగచేయుననియు, రమాకాంతం పంతులుకు విచారము మెండు. వాసుదేవరావు పంతులు పెండ్లాము పుట్టింటికి పోవుచుండ, నామెను తగిలిపోవుటకు రమాకాంతము కొవ్వూరుకు ప్రయాణమయి వెడలును. ఈ పంతులుగారి భృత్యుడు కరటకరెడ్డి అనువతడు రెండు సంవత్సరములకు ముందే రూపవతియగు భార్యను పెండ్లాడియున్నను, తన భార్యను యజమానుని కంటికి

యెదుట బెట్టునెంచి తన పెండ్లికథనే యజమానునికి జెప్ప సంకోచెను గాని, ఆనాడు యజమానుడు పొరుగూరు పోయెనని యెంచి, తన భార్యను తెచ్చి యజమానునియింట ఆమెతో సుఖింపతలచెను. అంతలో యజమానుడు పొరుగూరుకు పోక, ఇంటికి మరలివచ్చి, భృత్యుని భార్యయగు మోహినిని జూచి అతని భార్యయని యెరుగక, మగని యెదుటనే ఆమెతో సరసమాడ నారంభించెను.

అది చూచి భర్త దిగులొందెను. ఇంతలో యజమానురాలగు శ్యామలాంబకూడా ఇంటికివచ్చెను. ఆమె రాగానే రమాకాంతంపంతులు మోహినిని వసారాలోనికి పంపివేయును. యజమానురాలుకూడ ఒక మల్లెచెట్టును చూచుటకు, ఆ వసారాలోనికి పోవ నుంకించును. అట్టి చిక్కుసమయములో, నేస్తుని ఒక పెద్దబొంకు బొంకి, తనమానము దక్కించుమని రమాకాంతము కరటకశెట్టిని రహస్యముగ వేడును. మోహిని తన భార్యయనియు, పంతులుగారు యజమానురాలు నిమిత్తము మంచి దాసీని కుదర్చుమనియు చెప్పియుండుటచే తా నామెను అటకు తెచ్చితిననియు కరటకశెట్టి యజమానురాలితో చెప్పెను.

శ్యామలాంబ పోయి, మోహినిని చూచి దాని రూపమునకును, మాటలకును సంతసించి తిరిగివచ్చి మగనితో తనసంతోషము నీరీతి చెప్పెను: "వాళ్ల అనురాగమూ, ఐకమత్యమూ చూస్తే నాకు ముచ్చటవుతూవున్నది." గాని రమాకాంతమునకు సంతోషము లేదు. మోహినిని తన వస్తువుగా నెంచి, అత డేమనుకొనెను: "వాడు యెంత సేపటికీ కదలిరాకుండా

వున్నాడు. చూడ్డి దానితో యేమి చేస్తూవున్నాడో." భార్య భర్తతో యిలాగున అనెను:

"ఈ అద్దంలో వాళ్లు కనబడుతున్నారు. మన రెడ్డి పెళ్లామును యేలా ముద్దుపెట్టుకుంటూవున్నాడో ?"

"పట్టపగలు ఆడదాన్ని వాడలా చెయ్యడం నీకు యిష్టముగా నున్నదా ?"

"మొగుడు పెళ్లామును ముద్దుపెట్టుకుంటే అందులో తప్పేంవున్నది ?"

"తప్పిదం లేదుగాని నేను వక్కమారు కరటకరెడ్డికి నూకలు వెయ్యవలెను. నీ పవతలకు పో."

ఆపైని యజమానునకును, భృత్యునకును జరిగిన సంభాషణలోని రెండు ముక్కల నుదహరింతును:

"మీకోసమే ముద్దుపెట్టుకున్నాను. అమ్మగారి మనస్సులో మీయందు వుండే అనుమానం పోగొట్టడానికి నే నా పని చేసినాను."

"ఆ ముద్దు నాకోసం కాకుండా నీ కోసమే పెట్టుకున్నావని నాకు యిప్పటికీ అనుమానం బాధిస్తూనేవున్నది."

"అయ్యా, మోహిని వకవేళ వచ్చి మోహించి నన్ను యేమయినా చేస్తే అది నా తప్పేనా? ఆడవాళ్లు వచ్చి యెదుట నిలవబడ్డప్పుడు మగవాళ్లు మనసు పట్టలేరు."

తుదకు కరటకరెడ్డియు మోహినియు దంపతులని క్లర్జిమేను రుజువిచ్చును. కథ కంచికి వెళ్ళినది. మన యింటికి వచ్చితిమి! కాని యీ గొప్ప కథవలన వ్యక్తమగు నీతి యెద్దియో? శ్రీ రాయిబహదర్ గారు దెలుపవలసి యున్నది.

దుష్టవర్తనునకు తగినశిక్ష జోటింకంచుకాగడాలువేసి వెతకినను గానరాదు. ఇది పచ్చిబూతుశృంగారమునకు గొప్పనిదర్శనము.

బ్రహ్మవివాహమను ప్రహసనాంతమున, భాను మూర్తి అనునతడు పాపావధానులతో నిట్లుపలికెను: "ఈ గాజంతా రంకుపురాణములతోనే కాలక్షేపము చేసినాము". ఇట్టి రంకుపురాణములు బ్రహ్మశ్రీ వీరేశలింగముపంతులుగారు తాము కల్పించిన ప్రహసనమునందు నిండియున్నవి.

దానినెత్తివ్రాయుట తగదుగాని సత్యమరయగోరినవారి కొరకు కొన్ని పట్లు సూచించెదము.

పుట సంఖ్య	పంక్తులు
310	15, 17, 23, 24, 25,
312	26
313	14
318	మూడవరంగము
368	2, 6, 7, 11, 12
370	12, 13, 14, 15, 16
372	12, 13, 14, 15, 16, 27, 28
402	13, 15, 16, 25
415	21, 22
462	29, 30, 31
463	8, 9, 10
464	5
467	16
468	7
522	16, 17, 18

రెండవ సంపుటములో ప్రథమాశ్వాసము [illegible] సప్తమాంతము రెండవసంపుటము. [illegible] ప్రథమాశ్వాసమునందలి [illegible] పద్యములు. [illegible] శ్వాసము సంఖ్య 52 [illegible] 81 వ పద్యము [illegible] ప్రాచీనుల గ్రంథాల [illegible]. ఇది [illegible] ద్వితీయాశ్వాసము 114 వ పద్యము నుండి [illegible] సంపూర్ణము [illegible] లేదు [illegible].

ఇట్టి గ్రంథమును లోకమునకు సమర్పించుచున్నాము. దీనిని సహృదయులాదరింతురని మా నమ్మకము.

కవిత్వము : వర్డ్సువర్త్

వర్డ్సువర్త్ కవిత్వమునకును, అంతకుపూర్వము కవిత్వము వ్రాసిన యింగ్లీషుకవీశ్వరుల కవిత్వమునకును చాల భేదము కలదు. అతనికి ముందు పదునెనిమిదవ శతాబ్దమున నుండిన కవులు రెండు నిశ్చయములు చేసికొనియుండిరి. అవి ఏమనియనిన (అ) కావ్యమున నుపయోగించుమాటలు నాజూకుగను, లలితముగను నుండవలయుననియు (ఆ) కవిత్వమున వర్ణింపదగిన వస్తువులుకూడ సామాన్యమైనవికాక నాజూకుగాను, లలితముగాను, గొప్పవిగాను నుండవలయుననియు.

మనలోకూడ కావ్యములు లోకములో వాడుకలోలేని గ్రాంథికభాషలోనే వ్రాయవలయునని లక్షణములు వ్రాసిన కవుల నిర్ణయము.

అట్లుగాక, సామాన్యమగు వస్తువులనుగూర్చి, వాడుకలో నుండుమాటలతో కవిత్వముచెప్పి కవితాసామర్థ్యమువలన వానికి సొంపు తెచ్చి చదువరుల మనసుల రంజింపచేయవచ్చునని వర్డ్సువర్త్ అభిప్రాయము. అట్లని నాజూకుమాటల నతడు ఉపయోగించకపోలేదు. నాజూకగు సంగతులగూర్చి కావ్య

ములు వ్రాయకపోలేదు. ఇటీవలి కాలమునుండి ఇంగ్లీషు కవిత్వము త్రోవనే మారి మిక్కిలి ఉచ్ఛస్థితికి వచ్చినది.

మన దేశపు కవులు కావ్యములలో వర్ణించు పాత్రములు, దేవతలు, దేవతాస్త్రీలు, రాజులు, రాజకుమారికలు, పెద్దయింటిపురుషులు, స్త్రీలు వీరిచర్యలు అవస్థలనే వర్ణింతురు. అందులో కథానాయకులకు లోకములో కానరాని గుణసంపత్తి, పరాక్రమాదులు, సౌందర్యమును ఆరోపింతురు. తక్కువజాతివారినిగూర్చి వర్ణించి వ్రాయరు. కవిత్వమున వ్రాయతగిన వర్ణ్యలు అట్టి తక్కువ మనుష్యుల బ్రతుకులలో నుండనేరవని మన దేశపు కవుల అభిప్రాయము. పాశ్చాత్యపు పూర్వపు కవుల అభిప్రాయముగూడ కొంతవర కిట్టిదియే.

ఆధునిక కవులు అట్లుగాక మనుష్యుల సుఖదుఃఖములు అన్నియును చక్కగా తెలిసికొని, మనిషి అయివుండుటలో వకనితక్కువ, వకని హెచ్చు లేదనియు, సుగుణములు, సత్ప్రవర్తన గొప్ప అవస్థలో నుండువారికిని, తక్కువ అవస్థలో నుండువారికి సామాన్యములనియు, కావ్యములను రసవంతము చేయుటకు రాజుల, రెడ్ల, బ్రాహ్మణుల చర్యల వర్ణన యెట్లు తగియున్నదో, రైతుల, తక్కువజాతులవారి చర్యలుకూడ నట్లనే తగియున్నవనియు నభిప్రాయపడి, యింపయిన కావ్యములు తక్కువస్థితిలో నుండు మనుజుల సుఖదుఃఖములగూర్చి వ్రాసిరి. వర్డ్స్వర్తు అందుచేతనే ఒక గొల్లవాని బ్రతుకునుగూర్చి కావ్యము వ్రాసెను.

మన పండితులు ఈ కావ్యమును జూచినచో ఇదియా కావ్యము; ఒక గొల్లవాడు కొండలంట దిరిగెనట. వాని కుమారుడు చెడుతిరుగులు తిరిగి దేశాంతరగతుడాయెనట. తండ్రి

ముందరా పాకకట్టు నారంభించి దుఃఖముచే గొంచలేపోయెనట. ఇదియూ కావ్యమునకు తగిన కథ ? అని నవ్వెదును !

పుట్టుకవల్ల గొప్ప రానేరదు. గుణయోగ్యతల వలననే గొప్పవచ్చును. పెద్ద యవస్థలోనుండు దుర్జనునికన్న తక్కువ స్థితిలోనుండు సజ్జనుడు నిజమైన గొప్పవాడు కాడా ?

టెన్నిసన్ అనెను :

Kind hearts are better
Than coronets and served
Faith than Norman blood

పెద్ద ప్రభుత్వమై యుండుటకంటె దయగల హృదయము కలిగియుండుటే శ్రేష్ఠము. రాజరక్తముకన్న నమ్మిన నీతియే శ్రేష్ఠము. బర్న్సు అనెను :

"Rank is but the guenea stamp
The man is the gold for all this"

లోకములో యెక్కువ అవస్థ అనునది తెచ్చిపెట్టుకున్నది. నాణెముపై ముద్రవంటిది. మనిషే బంగారము. అనగా గుణయోగ్యతలనుబట్టి మనిషికి విలువ కలుగును. గాని ఉద్యోగములవలన, ధనధాన్యములవలన, పెద్దింట పుట్టుటవల్ల కలుగనేరదు.

మైకేల్ అను గొల్లపిల్లవాడు అట్టి బంగారము. గుణ సంపదచే ఎన్నికైన మనుష్యుడు.

ముత్యాలసరాల లక్షణము

ఆగస్టునెల 17 వ తేదీని వెలువడిన ఆంధ్రపత్రికలో ఒక శతావధానిగారు నే రాసిన ముత్యాలసరములను గేయములను విమర్శించిరి. ఆ పత్రిక నాకు అందినప్పుడు, నే నా విమర్శనమును చూచియుండ లేదు. తరువాత కొందరు మిత్రులు చూసి నాతో చెప్పిరి. ఇంతలోనే మా పత్రికనే 'భారతమాత' శతావధానిగారి వ్రాతను గర్హించుచును వ్రాసినది. పిమ్మట శతావధానిగారి విమర్శనమునుకూడా నేను చదివితిని.

విమర్శనమును రాసినందుకు శతావధానిగారికి నేను కృతజ్ఞుడను. చర్చజరిగినగాని నిజము వెల్లడికానేరదు. నా ఉద్యమమువల్ల ఆంధ్రభాషకు ముప్పువచ్చునను భయము వారికి పొడమి, వారు కొంచెము కఠినముగా రాసియుందురు. తప్పేమి ? ఆంధ్రభాషయందు వారికి మిక్కిలి యభిమాన ముండుటచేకదా, వారి మనసుకు వ్యథకలిగి ఆరీతిని వ్రాసియుండిరి. స్వమతాభిమానమును, పరమత నిరసనమును అందరికిని సహజమేకదా !

'భారతమాత' శతావధానులుగారిని గురించి కొంచెము కఠినముగా వ్రాసినందుకు నేను ఎంతో విచారిస్తున్నాను.

లోకోపకారకమైన గొప్ప సంగతులు చర్చించుతున్నప్పుడు, మనసులు నొచ్చునట్లు రాసి, ఆగ్రహమునకు అవకాశము కలుగచేయ్యరాదని నా అభిప్రాయము. శతావధానులు పండితులు; పూజ్యులు. వారివల్ల నాలుగు తిన్నను, చేతనైనయడల వారిని మెప్పించడముగాని, తెలియనిచోట వారివల్ల తెలుసుకోవడముగాని లాభకరము. దూషణమువల్ల లాభము లేదు.

సులభమైన క్రొత్తగ్రాంధికభాషను కల్పించుకొనడమును గురించి నా అభిప్రాయములను తెలియజేయవలెనన్నచో, పెద్దగ్రంథమును రాయవలసివచ్చును. ఆ విషయము చర్చించుటకు నాకు యిప్పుడు అవకాశము చాలదు. శతావధానిగారు ఇంగ్లీషు నేర్చినవారువలె కనపడుతున్నారు. వారు సంస్కృత, ద్రావిడభాషల వ్యాకరణములేగాక, ఇంగ్లీషున వ్రాయబడియున్న భాషాశాస్త్ర, భాషాచరిత్రములనుకూడా చదివియున్న యెడల, వారిని అందలి సంగతులు జ్ఞాపకము తెచ్చుకొండని ప్రార్థించుటతప్ప, నేను చేయవలసినపని వుండబోదు.

ముత్యాలసరములుగురించిమాత్రం యిక్కడ వ్రాసెదను. ముత్యాలసరములలో కొన్ని అచ్చుతప్పులున్నవి.

పద్య సంఖ్య	తప్పు	ఒప్పు
10	చెప్పరంబు	చప్పరంబు
17	నెల్లకల్లె	లెల్లకల్లె
18	ఒక్కటి	ఒక్కటె
29	పలుకకయుండు	పలుకకయుండి

శతావధానులుగారు నా పద్యములందు మూడు పెద్ద తప్పులు పట్టినట్లు కనబడుచున్నది. ఒకటి, నేను గ్రాంధిక

భాషావ్యాకరణమును పాటించలేదని; రెండు, ఛందశ్శాస్త్రము ను పాటించలేదని; మూడు, పద్యములలో కావ్యగుణములు లేవని.

కావ్యగుణములు ఒకరు నేర్పినవి కావు. లక్షణ గ్రంథము లెంత చదివినను, అందలి అలంకారాదుల తీరు కవిత్వమునం దెంత యిముడ్చవలెనని ప్రయత్నించినను, అనేకమంది పండితులు మనసును రంజించు కావ్యములు వ్రాయలేరు. అది వారి పాండిత్యమున నొక లోపముగా తలచరాదు. కావ్య గుణములు ముఖ్యముగా ప్రతిభవల్లనూ, కొంతవరకు కావ్య పఠనా కళాజ్ఞానమువల్లనూ, కొంతవరకు పూర్వకవుల కావ్య రసము మనసునుపట్టి, ప్రవర్తింపజేయుటవల్లనూ కలుగును. అది అలాగుండగా, గుణగ్రహణమునకు గూడా కొంతవరకు అలవాటును పట్టియుండును. ఇంగ్లీషుసంగీతము సహించని యూరోపియను వారెందరో గలరు. ఒకవేళ మన లక్షణగ్రంథములనే తీసి, యీ యీ గుణములు యీ యీ [illegible] పెట్టినవని, యుక్తి చూపినను, శతావధానులుగారు అంగీకరింపరని నే తలచెదను. ఇక మన లక్షణగ్రంథములలో కానరాని కావ్యగుణముల మాటగాని, లక్షణగ్రంథములలో చెప్పడమునకు శక్యముకాని కావ్యగుణముల మాటలో, చెప్పనేల ? గ్రాంథికభాషా వ్యాకరణమును అనుసరించని తెనుగువ్రాతలు శతావధాని గారికి అసహ్యములై యుండును. ఇందునుగురించి అట్టి చర్చించిన వినియోగము వుండదు.

ముత్యాలసరములమాట అటుండనియ్యండి. ఆంధ్ర భారతియందు ప్రచురించిన వ్యాసములలో రెండుమూడు దక్క—

తక్కినవన్నియును తమ స్మృతి ననుసరించవలెనట. బుద్ధిశాలులును, గద్యప్రబంధ రచనాచతురులును అగు 'ఆంధ్రభారతీ' విలేఖకులప్రముఖులు శతావధానిగారికి మనస్కరించకపోవుటకు కారణము యూహింపజాలను.

శతావధానులుగారు ఛందశ్శాస్త్రసంస్కారము నర్తిరి. అట్టి సంస్కారమునకు నే నుపిపచవారి కాదనిరి. “ఛందశ్శాస్త్ర సంస్కారము” శతావధానులుగారికి అభిమతమైనట్లు కానవచ్చుచున్నది. ఛందశ్శాస్త్రమనగా తెలుగున లాక్షణికులు చేసిన నియమములని వారియభిప్రాయము కావచ్చును. లేకున్న శాస్త్రమునకు సంస్కారమన్న మాటీవరకు వినియుండలేదు.

శతావధానులుగారిని నేనొక ప్రశ్న అడిగెద. పూర్వులు చేసిన ఛందోనియమములు మార్చతగియున్నప్పుడు ఆంధ్ర వైయాకరణుల శాసనము లేల మార్చరాదు?

“తెనుగుభాషకు అనుగుణమైన వృత్తముల నన్నింటినీ, ప్రాచీనకవు లెరిగి నిరూపించిరి. ఇక మన స్వేచ్ఛాప్రచారము నకు అవకాశము లేదు” అనేయెడల కథ ముగిసినది. యూరోపియను భాషలలో కవులు క్రొత్తవృత్తములను కల్పించి భాషాభివృద్ధిచేయలేదో? క్రొత్తవృత్తములను కల్పించవచ్చునన్నచో, నా నేర్పుకొలది నేనొక క్రొత్తత్రోవ త్రొక్కితిని. తప్పేమి? నలుగురూ ఆమోదించిరా, నేను కల్పించిన వృత్తమును అవలంబింతురు. ఆమోదించరా, పరిత్యజింతురు. గాని దానిని గర్హించుటలో అక్షరవిన్యాస మెచటెచట పెటుకగానున్నదో, విరామము లెచటెచట శ్రావ్యతను చెరచెనో శతావధానిగారు శెలవియ్యరైరి.

ముఖ్యాంశములలో నా పద్యపు [illegible]:
మొదటి మూడు పరిచ్ఛేదములలోను సామాన్యముగా పద్యాలు గేయమాత్ర లుండును. నాలుగో పరిచ్ఛేదమున యతిప్రాసలు పద్యాలుగుండదగు ప్రుండును. [illegible] అగ్గిపుల్లలతో చేసి నిలిపినట్లు మార్చ యత్నించితిని. ఎంతవరకు నా ప్రయత్నము కొనసాగెనో, [illegible] తెలిసి [illegible] వారు చెప్పవలె.

ఇక యతిప్రాసలమాట నేను అక్కడనే కాదన్నాను. కాని తెలుగు లాక్షణికులు యతిప్రాసములని చేసియున్న సంప్రదాయములు బడికిపోవువాళ్ళకును తెలిసియుండునుగదా. నాకు తెలియకనే అవి నాపద్యములందు అమరినవని శతావధానులు గొప్ప దలచిరి! తెనుగు నాకు మాతృభాష అగుటను యతిప్రాసములు దొరలినవట. తెనుగుభాషకును, యతిప్రాసములకును నైసర్గిక సంబంధ మున్నదో శతావధానులు తెలుపవలసియుండెనుగాక!

పాత యింగ్లీషులో మన యతి నియమము వంటి నియమ ముండెను. తరువాత అంత్యనియమము ప్రబలెను. షేక్స్పియర్ మొదలైన మహాకవులు అంత్యనియమమును విడనాడి ఉత్కృష్టకావ్యములు వ్రాసిరి. అప్పుడు మార్పులు సహించజాలని విమర్శకులు గోల్లుపెట్టిరి. ఇంగ్లీషుభాషకు యతి నైసర్గికమైనట్టా? అంత్యనియమ మయినట్టా? రెండూ కానట్టా?

తెనుగును కన్నడమును అక్కచెల్లెళ్ళు. కన్నడభాషలో యతి నియమము లేదే? యేమి సాధనము? తెనుగులో కొన్ని జాతులకు వృత్తములకును ప్రాస నియమము లేదే; దీని కేమి సాధనము?

ప్రాకృతాదిభాషలలో అంత్యనియమము ప్రబలినది. సంస్కృతమునకు స్వాభావికముకాని యీ అంత్యనియమము వీరి కేలాగు స్వాభావిక మాయెను? తెనుగున మనము యతి ప్రాసము లనునాటిని, సంస్కృత కవు లచ్చటచ్చట నలంకార ములుగా తగిలించుచు వచ్చిరి. చేతగాకనా, లేక సంస్కృత భాష యీ యతిప్రాసములకు వొదగకనా, వారు నియమము లుగా నుంచుకొనరైరి?

బంగాళీలలో మొన్నటివరకూ అంత్యనియమ ముండెను. మైఖేల్ మధుసూదనదత్తు అనుసతడు అంత్యనియమమును విడిచి, ఒక మహాకావ్యమును వ్రాసి, బంగాళీకవులలో అగ్ర గణ్యుడాయెను.

నేను యెన్నియొ యతిప్రాసములను, అలంకారములను ముత్యాలసరములలో ప్రయోగించితిని. నియమముగా నుంచిన యెడల, యతిప్రాసములకుగాను తెచ్చిపెట్టుకున్న శబ్దములు అర్థపటుత్వమును చెరచి, సందర్భమును తప్పించి, యీాడ్చుకు పోవును. అందుకు శతావధానిగారు ఎత్తిన ముతకసామెతయే ప్రమాణము.

ఒకజాతి పార్శీగజలుయొక్క నడక ముత్యాలసరము లలో తెచ్చుటకు నే యత్నించియుంటిని. కలమునకు వచ్చినట్లు వ్రాసితినని శతావధానిగారు అభిప్రాయపడిరి. అదినిజముకాదు. కలమునకు వచ్చినట్లు రాయుట శతావధానిగారికే అలవాటయి యుండును. లేనియెడల శతావధాన మెట్లుచేయగలుగుదురు? ఏకైకదినప్రబంధఘుటికాసద్యశ్శతగ్రంథకల్పన కొందరి మతమున కవితకు మేర. ఇతరులు అర్థపటుత్వ శబ్దౌచిత్యములను

3

సాధించుటకు ఎక్కువ శ్రమ చేయరు. చిత్రములు వ్రాయు నప్పుడూ, శిలలు చెక్కునప్పుడు శిల్పి యెంత శ్రమ చేయునో, అట్టి పరిశ్రమము చేసినగాని కావ్యగుణము లబ్బ నేరవని మా మతము.

గ్రాంథిక భాషాసంస్కరణమునుగురించి నా అభి ప్రాయముల నిక్కడ వ్రాయజాలనుగాని. ఇతర రెండుమాటలు మాత్రము వ్రాయక వుండబట్టక వ్రాస్తున్నాను. శతావధానులు గారు ఒక్క తప్పైనా లేకుండా సంస్కృతము వ్రాయగలిగి యుందురు. తెలుగుమాత్రము విస్పష్టముగా వ్రాయజాలరు. లక్షణగ్రంథములనూ, ప్రాచీన కావ్యములనూ అనుసరించి గ్రాంథికభాషనే వ్రాద్దామని వారు యెంత యత్నించినను, మాతృభాషా ప్రభావమువల్ల, వాడుకభాషలోని ప్రయోగ ములు తెలిసో, తెలియకనో వ్రాతలలో వచ్చి పడుచుంటవి.

లేఖకులు; ఎక్కడ యున్నదో; రెండుమాటలు దక్క తెనుగున; వరకు చదివిన; ఉండవలయునుగాని; సరా యును కాగితము; ఇట్టివి; ఇందు పెక్కులు గానబడుచున్నవి. అవి శతావధానులుగారు వ్రాసిరి. "సీసపద్య అర్థము యను శీర్షికతో"నసిరట. అకారమునకు యకారము అచ్చుతప్పు యెట్లగును? ఇక శతావధానిగారి వ్రాతలలోనూ, వారి మిత్రులు యం. వి. కృష్ణారావుగారి వ్రాతలలోనూ విసంధులు కానవచ్చుచున్నవి. ఏ ఆంధ్రశబ్దానుశాసనమో అందులకు ప్రమాణము? బహుశః కౌస్తుభకారుడు ప్రాచీనులమతమని ఉదహరించిన "సంహితైకపదే నిత్యా" ఇత్యాది కారికలను వారు చూపగలరు. అది కుదరదు.

నా రాతలవలన ఆంధ్రభాషకు ముప్పువచ్చెను ? ప్రాచీన గ్రాంథికభాష, గ్రంథములలో నున్నది. ఎక్కడి మారుమూలల గ్రంథములూ చావృదస్సు అచ్చుపడ్డవి. ప్రాచీన గ్రాంథికభాష నిరర్గళముగా తూగినవారు, ఆ భాషనే వ్రాసి ఆనందింతురుగాక ! ఎవరు వొద్దనిరి ? పండితులు వ్రాయనూ వచ్చెను. నేతకి తప్పులబట్టి ఒకరినొకరు దూషించుకొను వ్యాపారమును కల్పించుకోనూ వచ్చెను. యెవరు వొద్దనగలరు? చిత్రము ! నా రాతలవల్ల "త్రిలింగ" భాషకు ముప్పువచ్చెనని శతావధానిగారు విలపించుచుండగా ఆ పేజీలోనే వెంకటరాయ శాస్త్రిగారు, శతావధానులుగారి రాతలవల్ల "ఆంధ్రభాషా యోషామణి కెన్ని పాట్లు వచ్చుచున్నవి" అని వ్రాసిరి. భాషకు ముప్పువచ్చెనో లేదో కాని, యీ దొమ్మిలాటవల్ల పత్రికలు చదువువారికి తప్పక ముప్పువచ్చుచున్నది.

కవిత్రయమువారి గద్యములను, అవధానిగారు వ్రాసిన విమర్శన గద్యమును పాక్షికదృష్టి విడిచి, శతావధానులుగారు త్రాసువేసి చూచినచో శబ్దములయందును, రూపములయందును, అన్వయశక్తియందును వారితోవనుతప్పి వీరెంత దవ్వున నడచిరో, శతావధానులే తెలియగలరు. ఇంతమార్పును తెచ్చిన శతావధానులే భాషాసంస్కరణధురీణులుగాక ఒరులెట్లు కాగలరు ? వారితోవ నేకదా మాబోట్లము పోవుట. "మహాజనో యేన గతస్సపంథాః"

ఆంధ్ర గీర్వాణ సాహిత్యములు కలిగి తెనుగు వ్రాయువారు మిక్కిలి యరుదు. దేశములో నూరుమంది వుండరని నిశ్చయముగా చెప్పగలను. మాటవరసకు నూరంటిని. అంతకును

చాలతక్కువే. సంస్కృత సాహిత్యమునందేని వారు కోటానుకోట్లు. పత్రికలలోనూ, నవీననాటకాది గ్రంథములలోనూ వారి లక్షల స్ఖాలిత్యములు యెన్ని పెశమా? అట్టి తప్పులతోనే వ్రాసి, ఆ రాతను గ్రాంధిక భాష అనుకొనుచున్న, ఇప్పటి నాగరికు లును, శిష్టులును వ్యవహారింపు భాషనే రాసుకొంటారా? ప్రౌఢగద్యకావ్యములనూ, పద్యకావ్యములనూ వ్రాయువారిని గ్రాంధికభాషలోని లుంపనపదములను తీసికొందురుగాక. సులభసాధ్యమగు నవీన వ్యావహారికభాషకెట్లు ప్రవేశించు యెడల, బుద్ధిబలము కలిగియు, మాగుర్తెరుగుచున్న మనవా రెందరు గ్రంథములను వ్రాసి భాషను వృద్ధిచేయుదురు? వృద్ధులు కవులయి, కఠినమగు గ్రాంధిక భాష నేర్చినవారి కది మహోపకారముకదా?

వ్యావహారిక భాష కావ్యరచనకు తగదని శతావధానుల అభి ప్రాయము. తగునని నా అభిప్రాయము. వ్యావహారిక భాషలోకూడా కవులు రాయదగిన గ్రాంధిక భాషవలెనే సవి. ఈ భారతఖండము లోనూ, యితర దేశములలోనూ, వ్యావహారిక భాషలలో రసవంత మైన కావ్యములు పుట్టియుండలేదా? [illegible] అను మహాకవి మాట, శతావధానులుగారు వినలేదో!

విద్యా పునరుజ్జీవనము

విద్యలలోనూ, కళలలోనూ మునుపటి గ్రీకులు సాటిలేని వారై యుండేవారు. గ్రీకుల స్వాతంత్ర్యము సన్నగిలిన తరువాత రోమనులు తలయెత్తి ఆనాటి లోకమును ఏకచ్ఛత్రంగా యేలిరి గాని, విద్యలలో గ్రీకుల ఛాయనుబట్టి పోయిరి.

కొంతకాలానకు ఇటలీదేశము కిరస్తానులు జయింపడమూ, రోమనులు కిరస్తానులు కావడమూ జరిగింది. కిరస్తానులకు గ్రీకుల విద్యలయందు ఆదరంలేక కొన్ని సంవత్సరములు అజ్ఞానాంధకారం కమ్మివుండినది.

అంతట కొన్ని కారణములచేత ఇటలీలో జాత్యభిమానమూ, దేశాభిమానమూ మొలకెత్తి బలిసినది. పాత విద్యలు నేర్చను అభిలాష కలిగినది. ఆ సమయంలో యిస్తంబూల్ తురకల పాలుకాగా, అక్కడి గ్రీకుపండితులు కొందరు యిటలీకి వచ్చి అక్కడి ప్రభువులవల్ల మన్ననలంది, గ్రీకు విద్యలను తిరిగి లేవనెత్తిరి. దీనినే "రివైవల్ ఆఫ్ లెటర్స్" అని అంటారు.

యూరోపుఖండం అజ్ఞానంలోనుండి మేలుకోవడం అప్పుడే; అదివరకు యూరోపీజాతులవారు కిరస్తానీమతమే నిజమైన

మతమనీ, విగ్రహారాధన చేసే గ్రీకు, రోమనుల విద్యలలో విలువవుండనేరదనీ, వారివిద్యలు మనస్సుకు హానికరమనీ నమ్మివుండేవారు. ప్రజలకు విద్యనేర్పితే దేశం బాగుపడుతున్నదన్న సంగతి మరచిపోయెను. బైబిలు నిర్దిష్టమైన లాటినుభాషలో నడిచేవి. ప్రార్థనలుకూడా ప్రజలకు అర్థంకాని లాటినుభాషలోనే వుండేవి. గ్రంథాలు దాటి సత్యమూ, జ్ఞానమూ లేదనిన్నీ, విగ్రహారాధకులైవుండే గ్రీకు, రోమనుల శాస్త్రాలనిన్నీ కిరస్తానులు నమ్మరు.

ఇటలీలో గ్రీకు, లాటిను సరస్వతి ఉదయించడంతోనే జనులకు కళ్ళుమసక మాసినది. బుద్ధిమంతులు కిరస్తానుల మూఢతనమూ, మూర్ఖత్వమూ, విగ్రహారాధకులై వుండిన గ్రీకు లాటినుల జ్ఞానమూ, కళాకౌశల్యమూ చూడగలిగిరి. యూరోపులో బుద్ధికి సంకెలలు విడినవి.

గ్రీకు, లాటిను విద్యలను చేపట్టుట పరువుప్రతిష్ఠలకు తెరువైంది. నాటి రసజ్ఞులైన విద్వాంసులు దేశభాషను నిరసించేవారు. గాని దేశాభిమానమూ, జాత్యభిమానమూ ప్రబలుటచేత దేశభాషలో చెయిపట్టి రాయించింది. ఆ కథ ముందు చెబుతాను.

లాటినుకూ, ఇటాలియనుకూ ఆనాడు వుండేభేదం, సంస్కృతముకూ, ప్రాకృతములకూ వుండినట్టిది. కొంతవరకు గ్రాంథిక తెనుగుకూ, వాడుక తెనుగుకూ వున్న భేదంవంటిది. ఉత్తరదేశాలలో సంస్కృత ప్రాకృతములనేగాని, దేశభాషలలో రాయడం పరువుతక్కువని పండితులు చాలాకాలం తలచేవారు. ఇప్పుడు ఆ భ్రమ తగ్గిపోయింది. బంగాళీలలో

లేనేలేదు. రవీంద్రనాథుని ఆదరించడముకు సాహిత్యపరిషత్తు భవనంలో సభ అయినప్పుడు ఒక సందర్భంలో అన్నాడు: “ఇప్పటి బంగాళీకవులు సంస్కృతకవులుగా మారినారు”అని.

తెలుగు దేశంలోనూ యిట్టిచిక్కు మునుపు కలిగింది. ఇప్పుడు కలుగుతూంది. సంస్కృతాన్నిపట్టి అప్పుడు కలిగింది. గ్రాంథికభాషనుపట్టి యిప్పుడు కలుగుతూంది.

ఆంధ్రశబ్ద చింతామణి కర్తన్నాడు:
“స్వస్థాన వేష భాషాభిమతాః ..”

పోలికాలపునాటి తెలుగుకవులు తాము ఉభయభాషా కవులమని చెప్పుకోకపోతే గౌడుమూకలో కలుపుతారేమో అని “ఉభయభాషా కావ్యరచనాశోభితు” “ఉభయకవిమిత్రు” లమని తమ సంస్కృతపాండిత్యము వెల్లడించుతూ వుండేవారు. తెనుగులోకూడా కావ్యములు రాస్తే ప్రత్యవాయంలేదని అథర్వణుడు చాటుభారతం రాశాడు.

*వంగీయసాహిత్య పరిషత్తు

నాగాయిరామమూర్తిపంతులుగారూ, నేనూ జస్టిస్ అశుతోష ముఖర్జీగారిని చూడవెళ్ళాం. కొంత ప్రసంగమైనతరువాత "మీలో గొప్పవిద్వాంసులను చూడవలెనని నాకు అభిలాష కలదని" నే నన్నాను. సాహిత్యపరిషత్తులో కొందరు ప్రముఖుల్ని మమ్మల్ని కలుసుకోవడమునకు సమావేశం చెయ్యమన్ని, వారు దాస్‌గుప్తగారితో శెలవిచ్చారు. దాస్‌గుప్తగారు వకీలు. బంకించంద్రుని "ఆనందమఠ్" ఇంగ్లీషు చేశారు.

అయిదుగంటలకు సాహిత్యపరిషత్తుకు రమ్మని మాకు ఆహ్వానపత్రిక వచ్చింది. మేం వెళ్ళాం.

సాహిత్యపరిషత్తు మందిరం అప్పర్ సర్క్యులర్ స్ట్రీట్లో జైనమందిరానికి సమీపంగావున్నది. అది ఒక పెద్దమేడ. కట్టడానికి నలభైయాభై వేలు అయివుండును. అప్పట్లో మేడ రెండో అంతస్థులో పరిషత్తుతో సంబంధించిన యుద్ధ్రిబిషను అనగా వింతలయినట్టి. గొప్పవైనట్టి, వస్తువులను చూపుట జరుగుతుండెను. మేడకు దక్షిణంవైపు అరలా వొకటివున్నది. ఆ అరసభ లైనప్పుడు నాటకములు ఆడటానకూ, ఉపన్యాసము

---

* ఇది అప్పారావుగారి అసంపూర్తి వ్యాసం.

లిపిబద్ధమైనా, ఉపకరించును. ఆ గదిలో యెదురుగుండా బంకిం సంపూర్ణ ప్రమాణ చిత్రము కద్దు. బంకించంద్రుడు వంగభాషా కావ్యప్రపంచమునకు బ్రహ్మ అనిన్నీ, సాటిలేని కవి అనిన్నీ ఆ దేశంలో పండిత పామరులు సమ్మతం. ఈయన ముఖాన శాంతమూ స్థైర్యమూ కనబడతవి.

బంగాళీలలో అసలా నాగరికులలో రెండురకముల మనుష్యులను కని పెట్టాను. గుండ్రనిముఖం, స్థూలకాయం వకటి. బంగారుపీక కోలముఖం మరివకటి. చిన్నతనంలో బంగాళీపిల్లలు చాలా సుందరులుగా వుంటారు; గోటితో చిక్కితే పాలుకారు చెక్కిళ్ళు; విశాలనేత్రములూ తప్పదు.

బంకిం కొంచము పొలంగా వుంటాడు. ఆయన పటానకు యెడంవేపు భారతమును బంగాళీ గద్యంగా రాసిన ఒక కవిపటం వున్నది. దానికి యెడంవేపు మైకేల్ మధుసూదన్ దత్తు, అలలు తీరిన కత్తిరిగడ్డం పాపటదువ్వి తా రచించిన "మేఘనాథబన్ధ" అను మహాకావ్యమును చేతబూని తన విశాలనేత్రములతో సారించి వారివేపు చూస్తూ పటంలో కూచున్నాడు. బంగాళా కవుల పటములు బౌబజారు యిండియన్ ఆర్టు స్టూడియోలో అణాపరక కొకొక్కటి అమ్ముతవి. మధుసూదనుకి పెదవులలో చిన్న నవ్వొక్కటి దాగివుంది. ఈయన నాతో మాట్లాడుతున్నట్లే కనిపిస్తాడు. ఆనాటి యింగిలీషు బారిస్టరులు వీరి విద్యకు జంకే వారని "రీస్ అండ్ రయ్యత్" పత్రిక సంపాదకులు బాబూ జోగీశచంద్రదత్తుగారు నాతో చెప్పినారు; గ్రీకు, లాటిన్లు సంస్కృతభాషను, ఫ్రెంచి, జర్మను, ఇవియేకాక తెలుగు, అరవములను మైకేలు నేర్చియుండిరట.

ఇంతలోనే ఇంగ్లీషులోనే వివాహము చేయునని తండ్రి సంకల్పించగా అందుకు అంగీకరించక క్రైస్తవమత మవలంబించి 1848 వ సంవత్సరములో కొందరు చెన్నపట్నపు విద్యార్థులతో కూడి చెన్నపట్నం వచ్చాడు. అక్కడ జీవనం జరగడం కష్టమై పత్రికలను రాసి కాలం వెళ్ళబుచ్చవలసివచ్చింది. ఆ రోజుల్లోనే బైరన్ రీతిని "కాప్టివ్ లేడీ" అనేది ఇంగ్లీషు కావ్యం రాయడం. ఇంగ్లీషు గ్రంథములు రాసి కీర్తి ప్రతిష్టలు సంపాదించగలమనే ఆనాటి బంగాళీ విద్యాంసులు ఆశించిరిగాని, దేశభాషను లెక్కపెట్టరైరి.

మధుసూదనుడి మొదటి భార్య ఒక ఇంగ్లోస్కాటిషు మహాస్త్రీ. భార్యాభర్తలకు సమరసచెడి ఆమెను విడాకులు పుచ్చుకున్నారు. తిరిగీ మధుసూదనుడు వరించిన ఫ్రెంచి దొరసాని కష్టసుఖములలోను ప్రతిష్ఠ అప్రతిష్ఠలలోను ప్రేమతో కనిపెట్టి తిరిగినది. ఆమెకు సంతానం కలిగెను.

ఎనిమిది సంవత్సరాలు చెన్నపట్నంలో వుండి కలకత్తా తిరిగివచ్చేసరికి పెళ్ళినాటి పెద్దపెళ్ళాం అంటుకాగింది.

*రవీంద్రకవి

కవిరాజైన రవీంద్రునికి బంగాళా చూపిన మిక్కుటపు పేరూ, పొరలేని భక్తీ యేనాడే రాజేసగును! ఆ మహాకవి భాషను యెత్తాడు. తలపుల నెత్తాడు. చెయ్యాల నెత్తాడు. కీర్తి వెన్నెలల దిక్కులు నింపాడు. అది తన కీర్తి అని వంగ దేశము గుర్తెరిగినది. అతడు తన సిరియని గర్వించినది. దేవుడని పూజించినది.

చిత్పూర్ రోడ్డులో చిన్న సందొకటి మళ్ళితే యెదుట పాయిప్రాక్కిళ్ళవలె మూడుమేడలు కనపడతవి. అందులో మధ్యది, కలకాలమూ దేశచరిత్రములో పన్నెకెక్కి వుండ గలదు. అది రవీంద్రునిది.

బ్రహ్మసమాజమహోత్సవంనాడు చీకట్లు కమ్మేవేళప్పుడు నేను వెళ్ళాను. గుమ్మం దాటితే బ్రహ్మాండమైన అంగణం. ఆ అంగణం చుట్టూ ఉన్నతమైన యెత్తైకల మేడ. మేడల

---

* అప్పారాయకవి, కలకత్తాలో రవీంద్రుని సందర్శించినతరవాత కొంత తెలుగున మరికొంత ఆంగ్లమున తమ అభిప్రాయాలను వ్రాసివుంచారు. అనేక విషయాలపై వారిరువురిమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూవుండే వని పెద్దలు చెబుతూవుంటారు. కాని అవి అన్నీ మనకు లభించలేదు. లభించిన వొక ఉత్తరాన్ని వున్నదున్నట్లు యిందులో ప్రకటిస్తున్నాము.

చూర్ణంలో మెరుపుదీపాలు వెలుగుతుండినవి. అంగణంలోనూ సామాజికులతో నిండిపోయుండెను. చూచినంతయు వసంతశ్రీ ప్రసన్నమైనా. టాగూరుకుటుంబంవారినడుమనున్నారుగా, దక్షిణపుప్రక్క మెట్లమీద నిలువ బడింది. వూరా కెదుటగా సౌధసమూహాల పూజాభవనం వుండినది. లోపల గోడలకు రంగులు లేవు, వెలుగుచీకట్లు పరచు కొంటున్న ఈ పూజామందిరంలో బ్రాహ్మసమాజపు ఆరాధనలో పంచ్చపదానూ, సదాశివ నిరర్థమయిపోయిన పరిసరాలనూ, కనీ కానరాక వుండెను.

అంగణంలో దక్షిణం వేపు సామాజికులకు ఎదురుగా ఒక మంటపం నిర్మించారు. ఆ మంటపంమీద వారిముందు రెండు మొగ్గరాలదీపాలు చెక్కి నడుమను రవీంద్రుడూ, ఆ ప్రక్క పండితులూ, ధోవతి, అంగవస్త్రములతో కూర్చున్నారు. వారి యిరుప్రక్కలనూ, వెనకనూ సామాజికులతో పరివేష్టితులై, గాయకులూ కూర్చున్నారు. వారిలో పండిత విధుశేఖరశాస్త్రి గారినీ, హేరంబచంద్రమిత్రగారినీ పోల్చగలిగితిని.

నేను వెళ్ళేసరికి రవీంద్రులు మేఘగర్జనమునుపోలిన కంఠంతో భగవంతుణ్ణి కొనియాడుతుండెను. సామాజికులకు జ్ఞానోపదేశము చేస్తుండెను. మధ్యమధ్యను రవీంద్రుడూ, గాయకులూ భక్తిపారవశ్యంపుట్టేటట్టు కీర్తనలను పాడుతూ వచ్చిరి.

అప్పుడప్పుడు మెరుపుదీపాలు గప్పుగప్పున ఆరి వెలుగుతూ వచ్చినవి. అలా ఆరినప్పుడు భవనంమీద రాలిన చీకటి యొక్క రెక్కలమీద భగవంతుడు సన్నిహితుడయినట్టు మనస్సుకు తోచేది. కాదా? చీకటే వెలుతురు. మరుపే జ్ఞానము.

చిన్ననాటినుంచీ యేమో, యిప్పుడు రవీంద్రుడు ఉత్కృష్ట స్థానం ఆక్రమించి బతుకుతున్నాడు. శాంతుడు; భక్తుడు; దయామయుడు; పరోపకారమే బతుకునకు వినియోగమని నమ్మినవాడు; మంచివాడు. ఇట్టి మహాత్ములు వుండబట్టే బంగాళా బాగై వన్నె కెక్కింది.

బ్రహ్మమతం బంగాళీకు చాలా మేలుచేసింది. కొందరికైనా స్త్రీలకు చెరవదలిపించింది. బంగాళీకూ, సీమకూ బాట వేసింది. ఆ సుందరులు దీపమువలె దేశమునకు వెలుతురు నిస్తున్నారు. ఆ బాటను సీమనుండి నాగరికత ఆ దేశానకు దిగబడ్డది.

రవీంద్రుని వాఙ్మాధుర్యాన్ను క్రోలిక్రోలి ఉత్సవం ముగిసేవరకు వుంటే, తొందరెక్కువై లావగునని యెంచి, నామిత్రులను వీడ్కొని చిత్పూరుస్టేషనుకు వచ్చితిని. అక్కడ అంతకంటె తొందరెక్కువై కానవచ్చింది. ఆ రోజు మాఘ పంచమి. బంగాళీలు సరస్వతీపూజ చేస్తారు. రాత్రి ఉత్సవంలో సరస్వతీప్రతిమల్ని ఊరేగిస్తారు. ఆ పట్నంలో సామంతులు యెక్కువ. ప్రతిసామంతుడు తనయింట సరస్వతిని నిలిపి పూజిస్తాడు. ముచ్చిపనితో ధగధగలాడే వాహనాలతోటి, రథాలతోటి జనప్రవాహం ఆ వీధిలో అడ్డు కలిగిన నీటి ప్రవాహంవలె పొంగి వెనకాడుతూ, కొంత సాగుతూ, యెడతెగక కనబడినది.

ఉపాధికల ప్రతి బంగాళీయింట్లోనూ, మొదటి అంగణంలో రమ్యమైన పూజామందిరం ఉంటుంది. కాళీ, సరస్వతీ మొదలైన దేవతల వుత్సవములు ఆ మందిరంలో విశేషమైన

[illegible] వస్తారు. ఆ పూలు [illegible] స్త్రీ పురుషులు [illegible] అలంకరించుకుని, పూజాప్రదేశానికి [illegible] స్త్రీ బాలల [illegible]. [illegible] కలిసి [illegible] పూజలు [illegible] సంగీతం వినబడే [illegible] లో [illegible]. అయినా దేవుని [illegible]. [illegible] అయింది. [illegible] లో ఆ గంట [illegible] మీద [illegible].

* * *

1912 వ సంవత్సరం, డిసెంబరు నెల, రెండవ తేదీని కలకత్తాలో రవీంద్రుణ్ణి చూశాను. ఆయన ఒక పెద్ద టేబిల్ ముందు కూర్చునివున్నారు. గది అలంకరణలో వస్తువుల అమరికలో ఏమంత తీర్చిదిద్దినట్టులేదు. భవంతి మొదటి అంతస్తులో పశ్చిమ దిశగా వుంది ఆయన గది. రవీంద్రుడి కుడిభాగాన యువకు డొకడు ఆసీనుడయివున్నాడు.

ఠాగూరు సౌమ్యస్వభావి. మాటపొందిక మహా[illegible]. నాజూకైన ముఖలక్షణాలు. తేటగా, సున్నితంగా నవ్వుతారు. మాటలాడేటప్పుడు పురుషత్వం తొణికిసలాడుతుంది. ఒక విధమైన ప్రశాంతత, మనోనిశ్చయం ప్రస్ఫుటమౌతాయి. మన వీరేశలింగంపంతులుగారి మనఃప్రవృత్తి కిది పూర్తిగా విరుద్ధం. ఆయనవలె, రవీంద్రుడు గడబిడగా మాట్లాడడు. సంభాషిస్తున్నప్పుడు జీవం తొణికిసలాడుతూవుంటుంది. ఆయన ప్రార్థన చేస్తున్నప్పుడు, ప్రవచిస్తున్నప్పుడు కంఠం సంగీతశ్రావ్యంగా వుంటుంది. రవీంద్రునిది వినసొంపైన గొంతుక !

బెంగాల్‌లో నాటకరచన హీనావస్థలో వుందని ఆయన అభిప్రాయం. షేక్స్పియర్‌నో, లేదా మరొక ప్రఖ్యాత ఆంగ్ల నాటకరచయితనో, వంగదేశకవులు అనుసరిస్తున్నారని చెప్పలేం; కొంతమంది రచయితలుమాత్రం పాశ్చాత్యసాహితీపరులతో సంపర్కం పెట్టుకుంటున్నారు. కాని వారి రచనాప్రభావం, వీరి నాటకాలను సోకడంలేదు. రంగభూమి శిథిలావస్థలో వుంది. ప్రేక్షకులను ఆకర్షించడానికై యథేచ్ఛగా పాటలను, పద్యాలను నాటకాలలో తెచ్చిపెడుతున్నారు. మొదట ఈ నాటకాలు చారిత్రక యితివృత్తజనితాలు. ఇవి చాలామటుకు రాజపుత్ర కథలతో నిండినవే. ఇప్పుడిప్పుడు పౌరాణికగాథలలోనికి దిగజారిపోయాయి.

గేయకవిత్వంలో బెంగాల్ ముందంజవేసింది. రవీంద్రుడు వాడే భాష వ్యావహారికమే. అంటే అందరూ మాట్లాడు కొనే భాష. ప్రామాణికగ్రంథప్రయోగాలకు విరుద్ధమైన భాష. వ్యాకరణసూత్రాలను తోసిపుచ్చుతూ యీరకమైన బెంగాలీ భాషను ప్రయోగిస్తాడని ఆయనను పండితులు నిందిస్తారు.

ఇప్పుడు మద్రాసుయూనివర్సిటీ గ్రాంథికభాషను సంరక్షించాలని చేస్తున్న ప్రయత్నమే, నాడు కలకత్తా విశ్వవిద్యాలయమూ చేసింది.

కలకత్తాలో జనులు మాట్లాడుకునేభాషలో తప్పిస్తే, ఇంకొకభాషలో మనకు వ్యాకరణగ్రంథం ఎక్కడ లభిస్తుంది?

“ తైడకొంత తెచ్చె ” అనే పదప్రయోగముమీద రవీంద్రునికీ, నాకూసంభాషణ జరిగింది. ఆయన కొద్దిసేపాలోచించి,

పూర్వకవుల ప్రయోగాలలో వున్నదని చెప్పాను. "[illegible]" అనేది జానపదుల భాషలో కనిపిస్తున్నదని నేను సూచించాను.

ఆంగ్ల సాహిత్యంలో సాంఘిక[illegible] చాలా లోపభూయిష్టంగా వున్నాయని వారి అభిప్రాయం. ఆంగ్ల సాహిత్యంపై హెన్రీ మోర్లీ యిచ్చిన ఉపన్యాసాలను, రవీంద్రులు ఎంతో ఆసక్తిగా విన్నారు. విద్యార్థులకు పరీక్షలు చాలా ఆవశ్యకాలని వారి మతం.

సిస్టర్ నివేదిత ఆయన కథలను కొన్నింటిని అనువదించింది. కాని ఆమె చనిపోయిన తరువాత, ఆ వ్రాతప్రతులు కనిపించలేదు.

'మైకేల్‌ను' రవీంద్రుడు అనుసరించాడు. ఆయన గీతంలోని పాదాలు ఏ పాదానికాపాదం అంతం కావు. ప్రయోగాలనూ, వ్యాకరణ నియమాలనూ కాలదన్ని సరికొత్త శబ్దరూపాలను కల్పించినా, ఆయన సృష్టించిన 'శబ్దాలు' చలామణిలోకి రాలేదు. అందుచేత మన పాఠకుల ఒక నిఘంటువు వుంటేకాని కావ్యం అర్థంకాదు. భాష బలిపశువైపోతున్నా సరే, "మైకేల్" అనే కావ్యం రచించేటప్పుడు ఆయన శబ్దాలంకారాలనే దృష్టిలో పెట్టుకున్నారు. ఈ విషయాన్ని నేను రవీంద్రునికి సూచించాను.

రవీంద్రుని కొక పాఠశాల వుంది. ఆ స్కూలులో తనకు తానై సహాయం చేసుకోవడమెలాగో చెబుతూ, ఆయన ఉపజ్ఞావంతమైనవిద్యను ప్రసాదిస్తూవుంటారు. మెట్రిక్యులేషను, విశ్వవిద్యాలయపరీక్షలకుకూర్చునే విద్యార్థులు ఎన్నెన్నో విషయాలను అధ్యయనంచేయవలసివుంటుంది.

తనప్రక్కనే కూర్చున్న యువకుణ్ణి "కావ్యభాష"పై ఒక వ్యాసం వ్రాయమని రవీంద్రుడు ఆదేశించాడు.

  

అరుణాస్పద మనే నగరాన్ని వర్ణిస్తూ పెద్దనగారు "అచటఁ బుట్టిన చిగురుగొమ్మైనఁ జేవ" అన్నారు. అదేవిధంగా కలకత్తా పట్టణంలో చిట్టచివరకి దోమలుసైతం పాలిటీషియన్సే !

Ramgarh
Kumaon Hills
May 24. 1914

Dear Friend

Thank you for your kind letter. I had been forced to go through a very great dissipation of mind for a long time – so I have taken shelter here in the solitude of the Himalayas

to gather my scattered forces
and regain my spiritual
equilibrium. You can easily
understand that this is most
important for me and I cannot
set my mind to anything
else for some time to come.
I am sure you will understand
and excuse me if I fail to
meet your demand, at least
for the present.
With kind regards

Yours sincerely
Rabindranath Tagore

బంకించంద్రుని నవలారచన

నూరు సంవత్సరములక్రిందట బంగాళీవిద్వాంసులు బంగాళీ భాషలో వ్యాకరణముగాని, నిఘంటువుగాని లేకుండుట గని, గద్య యాత్రై, అర్థమైనవాళ్ళలో బంగాళీ వాడుక భాషనుండి ఒక సులభమైన గ్రాంథికభాషను సృష్టించినారు, లోకమునకు యున్నకతలైన గ్రంథప్రసంగములను కల్పించిరి. ప్రకృతమున్న సాహిత్య మంచి నేర్చుకొను నేర్పయినను మనకు లేదాయెను. ఇకనైనను మనలో పండితులు బంగాళీభాష నేర్చి, వారిలోని మంచిని తెనుగునను సంగ్రహింతురుగాక.

"ప్రఫుల్ల" నవలను (శ్రీ) సుబ్బారావుగారు బంగాళీ నుండియూ, కన్నడమునుండియూ అనువదించిరని నా విశ్వాసము. మన తెనుగుదేశమున కెంతో గౌరవము! బంగాళీగ్రంథముల చదువనేర్చిన కవి మనలో నొక్కడును లేడుగదా!

"ప్రఫుల్ల" నవలయందలి కథాసూక్ష్మ గుణదోషములు బంకించంద్రునివి. కీర్తిశేషులైన వారి తప్పులెన్నినను దిద్దు కలుగబోదు. బతికియున్నకవులకు శ్రాద్ధము పెట్టడము, చచ్చిన వారికి వర్థంతులు చేయడము యీనాడు మనవారి కలవాటైన పద్ధతి. ఈ పద్ధతి తలకిందులు చెయ్యడమువల్ల, భాషకు కొంత మేలుకూడునని నా అభిప్రాయము.

బంకిమునిల కథలు తెనుగైనవి నాయెదుట మూడున్నవి. శ్రీ సుబ్బారావుగారి ప్రఫుల్ల యొకటి; శ్రీ ఓ. వై. దొరస్వామయ్యగారు కన్నడమునుంచి తెనిగించిన ఆనందమఠ మొకటి; నాగే ఆంగ్లీకరించిన కపాలకుండలయు నొకటి. ఇంతకు మున్నింగ్లీషున బంకిమునికథలనే రెండు మూడు చదివియుంటిని.

“ప్రఫుల్ల”ను ఒకరి కొనుక్కొని ఆడపిల్ల లీ గ్రంథమును చదువుచున్నారు. ఈమాట నొక్కటియే దీని విలువను తెల్పజాలును. బంకిము వ్రాసినట్లే తాము తెనిగించితిమని శ్రీ సుబ్బారావుగారు వ్రాసిరిగాని, కొన్నిచోట్ల ఆంధ్రలోకోక్తులును, లోకోక్తులవంటి ఆంధ్రపద్యములును వీరి తెలుగులో కానవచ్చుచున్నవి. ఇదిగాక బంకిముల రచనామార్గమునకు పొందిన సన్నాంశములను పెంచుటకూడ కొన్నిచోట్ల కలదు.

సుబ్బారావుగారి శైలి చిన్నయ్యసూరిగా రేర్పరిచిన త్రోవనున్నది. ఆ శైలిని వీరి రచన మిక్కిలి నసనంతముగా నున్నది. అసమానమే అనవచ్చును. 45 వ పుటలో “ప్రఫుల్ల ముఖ దిగ్భ్రమము జెందె” అని ఆరంభమైన వాక్యకదంబమును చదివిన, శ్రీ సుబ్బారావుగారి రచనాసామర్థ్యము తెలియును. వీరి శైలిలో రెండుదోషములు నాకు కనపడ్డవి. అనవసరమైన సంస్కృతశబ్దములును, వాడుకలోలేని తెనుగు మాటలును గ్రంథమందు నిండియున్నవి. సంస్కృతవ్యాకరణమును నేర్చకుండా పాత గ్రాంథిక శైలిలో వ్రాయుచున్నవారికి కలుగు స్ఖాలిత్యములు శ్రీ సుబ్బారావుగారికికూడ కలిగినవి. మొదట అధ్యాయములసంఖ్య వీరు సంస్కృతపదముల నిచ్చిరి. అందు షష్ఠమాధ్యాయము, చతుర్దశమాధ్యాయము,

పదాదివ్యాఖ్యాతలు మన ప్రయోగములను [illegible]నని. [illegible] తెలిసి కొనవలెను. రెండవభాగములో అధ్యాయముల సంఖ్య తెనుగుపదముల నిచ్చిరి, ఇంగ్లీషులో [illegible]వ్యాఖ్యానములను మాత్రము తెల్పకయే వుంచిరి. నేను కొన్ని [illegible] వానిలో నున్న తప్పులు చేసినవానిని విడిచి, అనవసరమగు తప్పులను వ్రాసియున్నాను.

రెండవదోషము : ఉత్ప్రేక్షలు అనుప్రాసములను ఎక్కువగా తలపెట్టుట (అ) "ఇంక నేనెవరింట్లోను, ఎక్కడా, భాషించనో, సంచరించనో" (ఆ) కెంపు [illegible], [illegible] [illegible] వర్ణించు, [illegible] ద్విజాతియు (ఇ) [illegible] [illegible] పలుపులు పొలుపులు [illegible] (ఈ) [illegible] విచ్చలవిడి పచ్చివిల్తు [illegible] లేక.

ఇప్పటి మన పత్రికలలో రెండు విమర్శనమార్గములు కనబడుచున్నవి. ఇష్టులైన కవులను పొగడి వారి గ్రంథములందు తప్పులెన్నకపోవడము, అయిష్టులగు కవుల గ్రంథములయందు వున్నవి, లేనివి తప్పులేయెన్ని, గుణములను మరుగుపరచడము. ఇంతకన్న భాషకు కీడున్నదేమి; తప్పులని నాకు తోచినవి కనపరచినందుకు శ్రీ సుబ్బారావుగారు నన్ను క్షమింతురుగాక.

తెలుగునవున్న బంకిముల మూలగ్రంథములు ఇంగ్లీషులో "రొమాన్సు" అను జాతిలో చేరును. దేశకాలములను బట్టి జరగరాని సంగతులు, జరగతగినసంగతులు వుంటవి. జరగదగినసంగతులను వర్ణించునది ఉత్కృష్టకథ. జరగనేరని సంగతులతో నిండివున్నది రొమాన్సు. అందులోను అంతరులు

కలవు. బంకిముల రొమాన్సులు యింగ్లీషు 'నవలి' యగు 'స్కాట్' కోవను కొంతవరకు అనుసరించిపోవును. దేశకాల భేదములను మన్నించక స్కాటునవలలోని కొన్ని అంశములను బంకిములు తమ నవలలో చేర్చారి. సీమలో మొదటి రిచర్డు అను రాజుకాలమున రాబిన్‌హుడ్ అను బందిపోట్లు మొనగా డొక డుండెను. వానికి స్కాటు గుణసంపత్తిని కల్పించెను. ఇది స్కాటునందే కావ్యదోషమై వుండెను. రాబిన్ హుడ్‌కు ప్రతిగా, బంకిములు ప్రఫుల్లలో భవానీఠాకూరను వాని నమర్చియున్నారు. ఈ భవానీఠాకూరు దొంగల మోసగాడైనను శౌర్యౌదార్యదేశాభిమానాది గుణసముద్రుడు; "సంపూర్ణధిమహాధురంధరుడు". ఆనందమఠములో కూడా గుణసంపత్తికల బందిపోట్లుకలరు. సన్యాసుల దేశాభిమానము యింతంతకాదు. అట్టి బందిపోట్లును, యిట్టి సన్యాసులును, మనసు కల్పించిన మాయాప్రపంచములోనే వుందురు గాని, లోకములోవుండి వుండలేదు. దేశోద్ధరణమునకు భవాని ఠాకూరునకు దొరికిన సాధనము ప్రఫుల్లముఖియను మగడు విడనాడిన ఒక పేదబ్రాహ్మణ స్త్రీ. రూపసి; బుద్ధిమంతురాలు. అడవిపట్టి పోవుచుండగా ఆమెకు నట్టడివిని నొక గాజుయిల్లు గానవచ్చెను. ఆ యిల్లు అంతటను అద్దములు కూర్చికట్టిరిగాని, అడవి ఆ అద్దములయందు ప్రతిఫలించి అంతా యేక అడవిగా కనపడునట! ప్రఫుల్లముఖి ముఖము అద్దములో ప్రతిఫలించగా అది అద్దమని యామె పోల్చుకొనెనట. ఆ అద్దపుటింటికింద నొక నేలమాళిగములో లెక్కలేని ధనరాసులు పడియుండెను. ఆ ధనముతో సైన్యమును కూర్చుకొని భవానిఠాకూరు,

బ్రహ్మసమాజమునకు [illegible] హెచ్చు [illegible]చేసెను. [illegible] సిద్ధాంతము అవలీలగా నెగ్గెను. బ్రహ్మసమాజ [illegible]శాస్త్రములు కళలన్నీ 69–70 పుటలలో నిరూపితమైనవి. బ్రహ్మసమాజము గారడీలను అరిగడియలో [illegible]ంచి, ఖండించి, [illegible]ంచిన మానిసిని [illegible]. [illegible] [illegible] [illegible] నా [illegible]ంత [illegible].

బ్రహ్మసమాజికుల అట్టివారి వినా[illegible] [illegible] పొందకుండ [illegible]; “బ్రహ్మసమాజికులతో [illegible] సనుగొప్పవారికి సంబంధము కలిగెనని [illegible] ప్రయత్నించుచు తన సర్వస్వమును సమర్పించెను. ఒక నా[illegible] బంధి పెట్టినప్పుడు తమకు మానసికముగ భవిష్య, [illegible], లేఖ్య, [illegible]సీయము [illegible] నాయుడుగారిలో వంటకు గొడుగాని మస్తానులు కొందరు [illegible]మాహాత్మ్యమును లేక పోయిరి. ఆ యవమానమునకు [illegible] బ్రహ్మసమాజీయుల నిందించెను. అంతట [illegible]గ్రహముగ [illegible] నా[illegible] బగబూని యా [illegible] గలసియాలోచించుకొని హారవల్లభుడు తన [illegible]డం [illegible], నాయుడుగారిలోని నా [illegible] లేపుండజూచుకొని, వా[illegible] సభలోన గూర్చుండిరి. అందొకడు హారవల్లభుడు వినుచుండ “ ఆహా ! గొప్ప సంబంధము! ” అనుచు పసలో దాను గొణిగెను. ఆ మాటకు దత్తరపడి “ఏమేమ”నుచు హారవల్లభుడు ఆతురత పడుగ “మా కెందుకండీ ! ఎవరెట్లు పోయిన నేమ”నియెను. అందులకు మరింత మసంతసపడ దొందరుగ హారవల్లభుడు వేసుకోలుగ నడుగ “ఏమోనండి, కులభ్రష్టు

లట !" అనుచు నవాలుస లేచిపోయెను. అంత విషాదకలిత చేతస్కుండై హరవల్లభుడప్పుడే సభలో ప్రవేశించిన మరియొకని నా యూరినాని సత్యాతురతతో "నే జేసిన సంబంధము మంచిది కాదా ?" అని అడిగెను. "క్షత్రులలో జేరిన వా వగుటం జేసి యా పస్ట్నోగ పెదవి విఱచుచు నూరకుండెను." ఇది 7వ పుటలోనిది.

ఇట్టులనే మరికొందరు గ్రామస్థులు అనుమానమును బలపరచిరి. అంతట హరవల్లభుడు తనకుకూడ లోకము కులభ్రష్టత్వ మాపాదించునేమోయని భీతిల్లి తననారినెల్ల బిలిచి స్థితిగతులను వివరించి చెప్పి "ఈ యూరికి మనము వచ్చిన సంగతిని కుఱించిగాని, మనము చేసిన సంబంధవిష యమైగాని యెవరితోడను మాటలాడకుండ భద్రముగా నుండుడు. మన గ్రామమున నెవ్వరికైన నీ మానహీనమగు వృత్తాంతము తెలియవచ్చునేని మనకు జేటుమూడును. కావున నత్యంత జాగ్రత్తతోడ రహస్యమును గాపాడు" డనుచు నొక్కిచెప్పి యానేయి యెవరికిని తెలియకుండ మూటలనుగట్టు కొని సందడిగాకుండ పయనమై తెల్లవారకమునుపే యిల్లు చేరెను. ఈ చరిత్రము, చిన్నపిల్లలు చెప్పుకొను కాళ్లూ చేతులూ లేని కథలను పోలియున్నది. మామగారు ధనవంతు డట. పరమవాత్సల్యుడు. మొదట కులగోత్రములు తెలుసు కొనకనే వివాహము నిశ్చయించెనో ? కులగోత్రము తెలుగ కనే, తన ఆప్తబంధువులు సమ్మతించిరో ? అప్పుడు సభలో నుండిన బంధువులలో మొదట సంబంధము కుదిర్చిన రాయ బారు లేమయిరి ? గ్రామమునందలి పెద్ద లిట్టి దుర్నయము

లను చిత్రించునుగదా! మామగారు [illegible] [illegible] [illegible] నొప్పింపకనే, కోడ[illegible] [illegible] ! [illegible] ? [illegible] బ్రాహ్మణులు భ్రష్టులయినారు [illegible] [illegible] ను ఏంత దోషము లేదా? [illegible] [illegible] [illegible] మాట దాచుటెట్లు? [illegible] [illegible] [illegible] యుండుట లేదా? అందుచే [illegible] [illegible] మామగా [illegible] [illegible]! ప్ర[illegible] [illegible] [illegible] భ్రష్టాయనే! అని [illegible] ప్ర[illegible] భ్రష్టత యోగులవల్లనో [illegible] చేస్తే [illegible] [illegible] [illegible] [illegible] పైయుప్పు చేరినంత [illegible] [illegible]! ప్రఫుల్లముఖశశివర్తనగాని, [illegible] [illegible] పూర్వవృత్తాంతముగాని [illegible] [illegible]. నాయిక యొవరినసుమ యోగుల పరిచయమో తెలియదు. [illegible] [illegible] నేరము. చిత్రరచనాశిల్పులో సెటింగ్ అను ఇంగ్లీషువారనుపది ప్రఫుల్లముఖిక లేదు. సెటింగ్ అనగా ఒక ప్రతిమను [illegible] జాలమునడుమ నిలిచియుండునట్లు అట్టి సన్నివేశము. సెటింగ్ అనుమాటకు తెలుగుభాషయందు పర్యాయపదమును వాడుదుము. ఈ జాతినవలలు ఉత్కృష్టమైనవి కావు. లోకములో నున్నట్లు వ్రాయవలెనని నా అభిప్రాయము కాదు. ఏది యిలా వుంటే బాగుండునో అలా భావించుట అను లోకోత్తరశిల్పవేత్తల రచన లుండక, లోకోత్తరమైన రచన లుండనేరవు. దీనినే ఇంగ్లీషు వారు ఐడియల్ అని అందురు. గాని మనుష్యజాతియొక్క మన ధర్మములను, వస్తుతత్వమును ననుసరించి కథ నడుపవలెను. కల్పితమువదలి, చిత్తమును పనిగిడనిచ్చిన నవలలు జ్ఞానదాయక ములు కానేరవు.

వాడుకభాషలు : గ్రామ్యము

అత్తగారూ, కోడలూ విషయమై ఒక సామెత కద్దు. రసావేశం మిక్కుటమైతే గద్యాలతూగు ఆగక, మాటలు పాటలుగా పరిణమిస్తాయి. గ్రామ్యానికి అలిగి, కసితీరక కొందరు మహాకవులు ఛందోబద్ధంగా తొమ్మిదోఅష్టం పారాయణ చేస్తారు. వారికి పై సామెత వర్తిస్తుందేమో అనుకుంటాను.

శ్రీరాముల సచ్చిదానందశాస్త్రిగారు ఆకుపద్యములనే మహాస్త్రములను గ్రామ్యావలంబకులైన "కూళలపై" కృష్ణాపత్రికముఖమున ప్రయోగించినారు. ఆనాడు శ్రీరాములవారి బాణములు శత్రువులనుకొట్టి తిరిగి శ్రీరాములవారి చేతికి వచ్చేవట! ఈనాడు శ్రీరాములవారైన సచ్చిదానందశాస్త్రిలుగారి బాణములకుకూడా ఆ ధర్మం పట్టింది. ఒక విశేషంతో, అనగా వెయ్యగానే వెనక్కి తిరుగుతాయి. శత్రువును ముట్టవు.

ఈ లెంపకొడితే ఆ లెంప చూపమన్నాడు మహానుభావుడైన యేసు. తనలెంప తానే వాయించుకోవడం అంతకంటె గొప్పప్రజ్ఞ కాదూ? అంతశ్శత్రువులను అణగ్గొట్టడం అన్నమాట. ఆపనే సచ్చిదానందశాస్త్రిలుగారు చేసినట్టు కానవస్తుంది. వెనుకటికి కొక మహానుభావుడు "దూర్వాలంగే

వేయించుకో అనుకొని [illegible] తెచ్చాను, సరిపోద్దా?" అన్నాడట!
గ్రామ్యమంటే మొక్క[illegible] కోస్తేను పుంజాలు [illegible], [illegible] సుందరశాస్త్రిలుగారు కవిత్వా[illegible], కటూక్తు[illegible]. ఆ [illegible] లున్నవి, వారి పద్యాల్లోనే [illegible] చూచినా [illegible] నవ్వుతూ వుంటాను. [illegible]

నన్నయభట్టు ఆంధ్రీకరించినాడు [illegible], అ[illegible] బలీయము, అప్పకవీయము మొదలైన గ్రంథములు [illegible], తెలుగుకావ్యములు గాయనకు [illegible] శాస్త్రులు[illegible] అభిప్రాయం.

ఉ॥ నన్నయభట్టుసూత్రముల నాలుకచే బలుకంగ[illegible]
యెన్న సహోబలీయమును నించుక[illegible] [illegible]
కన్నులచేతనైన నిక గాంచక నప్పకవీయ[illegible] "
నన్నెలుగల్గు గ్రంథముల వ్రాయగ[illegible] గ్రామ్యజాల[illegible].

లక్షణగ్రంథములు [illegible] పద్యంలో[illegible], శాస్త్రులు గారు లక్షణం ఇంతగా పాటించినారు[illegible]. [illegible] పద్యాలు దీని మీదనున్నవి. ఒకజాతి గ్రామ్యమైనా తప్పిపోకుండా [illegible] చేతికి పట్టి తెచ్చి, వాటిని ఛందోబద్ధంగా బంధించి శాస్త్రులుగారు తమ పద్యాలను గొప్ప "గ్రామ్యప్రదర్శనాగారముగా" చేసినారు. అందుచేతనే గారు "గ్రామ్యపదప్రయోగమా" నే శీర్షిక నెత్తిరి.

పద్యాలంతటనూ చీకటిరాత్రిలో చుక్కలవలె గ్రామ్యములు మెరుగుతుండగా, కృష్ణాపత్రిక కానకపోవడం ఆశ్చర్యం. ఆ పద్యాలను మెచ్చి, యెత్తి అచ్చొత్తిన శశిలేఖ కానకపోయిన కానకపోవునుగాక !

ఆశ్చర్యమేమిటంటే! ప్రాచీనుల తెనుగులక్షణం కోరి చదివే మనుష్యులు కొంచెం. చదివి తెలుసుకున్నవారు మరీకొంచెం. వొంటబట్టినవాళ్లు మరీ కొంచెం. వొంటబట్టిన పండితులకూడా కలంచేతపడితే పొరపాట్లు దొర్లుతాయి. బ్రహ్మశ్రీ వేదం వేంకటరాయశాస్త్రిగారు, మహామహోపాధ్యాయ బిరుదాంకితులైన శ్రీ కొక్కొండ వెంకటరత్నంపంతులుగారి ప్రసన్నరాఘవమును విమర్శించి, విమర్శించి మహామహోపాధ్యాయుల వారికి లక్షణజ్ఞానం యించుమించు శూన్యమని సిద్ధాంతీకరించారు. ప్రమాణంచూపనిదే శాస్త్రులుగారు మాటాడరు. అవతారికను యీ మాటలతో ఉపక్రమించారు:

" ఈకాలములో ఆంధ్రభాషలో ప్రబంధములు మెచ్చు పెరుగుచున్నవి కదా. వానిలో అనేకములవలన భాష కడుంజెట్టు కలుగుచుంటం గాంచి, ఏదేని నొక గ్రంథ మాధారముగా నీ చెప్పుచున్న విద్యార్థిజనోపయోగముకై భాషారక్షకై వెల్లడి సేయ దలంచుచున్నవాడనై . . ."

" మహాగజాః పలాయంతే మశకానాం తు కా కథా? "

అన్న లక్షణగ్రంథాలు చదివి రెండు వార్తాపత్రికలవల్ల మెప్పుగొన్న సచ్చిదానందశాస్త్రులుగారికే నాలుగుపద్యాల్లో నల్భై తప్పులు కాలుజారినప్పుడు, యిక పసిపిల్లలగతి యేమిటి? ఈ లక్షణమును పసిపిల్లలు నేర్చగలరనుట వెఱ్ఱిభ్రమ కాదా? నేర్చమనడం ఉట్టికట్టుకుని స్వర్గానికి యెగరమనడం కాదా?

ఓంప్రథమం అని పల్లెకూటముల అయ్యవార్లకి లక్షణం పేరంతే తెలియదు. ఇస్కూళ్ళలో తెలుగుమేష్టర్లకు వచ్చీరావడం. ఇంగ్లీషుమేష్టర్లకు రానేరాదు. కాలేజీపండితుల

మాట మనం ఏమీ చెప్పడానికి లేదు. కాని ఏమీ ప్రమా లేకుండా వారిలో నాగ "వీరికి లక్షణం తెలియదని" నాగూ, "వారికి లక్షణం తెలియదని" వీరూ, తీర్పులు రాసి ఇచ్చుకొనే వుంటారు.

మా చిన్నతనంలో శ్రీ కొక్కొండ వెంకటరత్నం పంతులుగారు ప్రెసిడెన్సీ కాలేజీలో పండితులుగా వుండి ఆంధ్ర భాషాసంజీవని అనే పత్రికను ప్రచురించేవారు. రాజమహేంద్రవరంలో వుండి శ్రీ వీరేశలింగంపంతులుగారు వివేకవర్ధనిని ప్రచురించేవారు. కొంతకాలానికి ఇద్దరూ కాలేజీపండితులైనారు. ఇద్దరూ ఆరితేరిన గ్రంథకర్తలు. యూనివర్సిటీ పరీక్షకులు. వారిని మెచ్చి గవర్నమెంటువారు మహామహోపాధ్యాయులను చేసిరి. వీరిని మెచ్చి రాయబహద్దరులను చేసిరి. ఆనాడు తెనుగు భాషలకు వీ రుభయులును ప్రత్యర్థ ప్రముఖులై యుండినారు. కాని వీరికి లక్షణం రాదని వారూ, వారికి లక్షణం రాదని వీరూ గజకచ్ఛపములవలె పోరాడేవారు. ఇదే తెలుగుసాహిత్యం అనుకునే వాళ్ళం.

వారు విరమించి చాలాకాలమైంది. కాని ఆ మహానుభా ర్తాన పోరు తెలుస్తున్నా గాని, ఆ యుద్ధరంగం మట్టుకు యిన్నమా చల్లారలేదు. కవులు లావైనారు. కావ్యాలు లావైనాయి. చరిత్ర పునరావృతమవుతున్నది. సాలుగొమ్ములా జయభేరీలు మోగుతున్నాయి. ఏమని! బిరుదులు గట్టిన పండితకవులకు తెలుగులక్షణం రాదు, రాదు, రాదని.

పదాతుల మాటా, మాటలు నేర్చేవాళ్ళమాటా చెప్పేదేమిటి!

సంస్కర్తల ఉద్యమములమూలంగా తెలుగులక్షణం మట్టిగలిసిపోతున్నదని యెలుగెత్తే మహానుభావులలో లక్షణం బాగా తెలియునివాళ్ళూ, లక్షణానుసారంగా రాయలేనివాళ్ళే మెండు. ఒక తోవా, తెన్నూ లేకుండా, యెవడికి తోచినరీతిని వాడుక తెనుగులక్షణం అడుగడుగునా పడగొడుతూ, గొప్ప కోసం సంస్కృతంమాటలు ప్రయోగించి, కృత్తద్ధితల రూపు మాపి, లింగవ్యత్యయము చేసి, శబ్దౌచిత్యమును చెడగొట్టి, లోకంలో యెన్నడూ, యేదేశం యెరగని దౌర్భాగ్యపు భాషను రాస్తూ అది తెలుగని ఆనందిస్తున్నారు. మనుష్యులకు బుద్ధులు లేవా? కళ్ళు లేవా? ఇన్నివిధాల గ్రాంథికభాష తగలబడుతూవుంటే, యీ ఉపద్రవమును తొలగించ ప్రయత్నించక, వాడుకభాష రాసినందువల్ల యేమో తెనుగునకు చేటు వచ్చునని వగలబోగులుతారేమి? మనలో నాగరికులు వాడుకునే భాషా, ఉత్తరాల్లో రాసుకొనే భాషా చెడ్డవా? ఈ మహాశయులు రాసేభాష మంచిదా? అయితే లక్షణము పట్టుబడనివారు గ్రాంథికభాషను యేల రాయబూనుతారు? మీదిమిక్కిలి పద్యరచన యేల తలపెడతారు? అని అడగవలెను.

సచ్చిదానందశాస్త్రిగారి పద్యములు కొంచెం పరీక్షిస్తే యీ శంకలకు సమాధానం తేలవచ్చును.

ప్రతిభ భగవంతుడు యివ్వాలి. కావ్యగుణాలు పూని నేర్చి, విసుగక రాసి, మంచికావ్యములు యెడతెగక చదివి సాధించవలె. అట్టి శ్రమకోరని సులభసాధ్యములు రెండు మూడున్నాయి. ఛందస్సు వొకటి. గణాలు సరిపెడితే ఒక మోస్తరు లయ కుదురుతుంది. కడంవి నిఘంటువుల్లో మాటలూ,

వ్యాకరణాన్నో ప్రత్యయాలగాను. ఇవి వాడుకభాషలో లేకి పోవడంచేత ఒక విలక్షణత్వాన్ని కొలుపుతాయి. [illegible] ఆనందించేవారు అనేకులు. [illegible] యిపి లోపలసను కవిమ్మ్రుతని.

రసం ఆప్పేతేసి తెలుపులపై [illegible]. రసం చాలని చోట పద్యరచన విరసం. అందుకే [illegible] తెలుగులు తక్కువైతే వృత్తాలు నింపడంకోసం [illegible] పడవలె. ఆ గుప్పిల్లనైనా అందంగా అమర్చడం చేతకాకుంటే మాటలు మాసి, అన్వయం చెడి, పద్యాలు [illegible] సడిచి కవిత్వం కసిత్వం అవుతుంది.

పెద్దకవులకే పొల్లుమాటలు లేకుండా పరిగెత్తి చంపక మాలలనూ, ఉత్పలమాలలనూ తలపెడితే అంత్యప్రాసను లభించకుండగాను, ఏకాక్షరశబ్దాలు అనేకవలసవస్తుంది. [illegible] ప్రాసల కోసం నిరర్థకపదములను [illegible] [illegible]. "కాపీసనసంరక్షణార్థ మయుంపటా[illegible]!"

రెండో పద్యంలో నియమిత్తం ప్రాసకోసం [illegible] వలసింది. మూడో పద్యంలో ప్రాసస్థానమంతా "ధావిని; కఫ్రులు; ఆవనిని; కపివరులు" అయ్యాయి.

వృత్తం తల పట్టేటప్పటికల్లా భూదేవత శ్రీరాములవారికి [illegible] సాగిస్తుంది. యుక్తమేకదా!

మొదటిపద్యంలో "ఇల"

రెండవపద్యంలో "ఉర్విలోన"

మూడో పద్యంలో "భువిని" "అవనిని", ఆరో పద్యంలో "ఉర్విలో" అని జమిలినవి.

"సుందు" "సుపుణా"కూడా ద్విర్ద సీసచరణాల్లో తగిలాయి. మొదటిపద్యంలో గ్రామ్యావలంబకులు "కొందరు" అయి, మూడో పద్యంలో "అందరు" అయినారు. అందులో శాస్త్రిలుగారు కలిసినో లేదో ?

"కాలముచేయు చిత్రమొకో" అని మొదటిపద్యం ఎత్తుబడి చేసిన్నీ, మళ్ళీ "యేమి చిత్రమో" అంటేనేగాని పద్యం ముగిసిందికాదు. "నింద్యమంచు" అనేదానిని కమ్మెచ్చు సాగదీసి "నింద్య మటంచని" యీాడిస్తేనేగాని, గణాలు సరిపోయినవికావు. మచ్చులు చూపాను. ఆరుమాటల్లో చెప్పవలసిన భావం, ఆరుపద్యాల్లో చెబితే వొచ్చే అనర్థకాలన్నీ యెవడి తరం చెప్పడానికి ! "అమలినతారకాసముదయంబుల నెన్నను ...విధాతృనకైనను నేరఁగాలునే!"

ఇక ఆంధ్రశబ్దచింతామణి, అహోబలీయము, అప్పకవీయము మొదలైన లక్షణగ్రంథములలోని నియమములను, పెటుక్కుమని త్రెంచినట్లు కొన్ని చూపుతాను.

అరసున్న వుండవలసినచోట లేకపోవడం : (అ) ఎక్కుడు బొందగోరి (ఆ) తెల్లుజేర్పగా (ఇ) ఇలగోరుచు (ఈ) అబ్బురపాగడా.

అరసున్న వుండగూడనిచోటవుండడం: (అ) జీవమునఁ జయముగ (ఆ) తిప్పలుఁ దెచ్చిపెట్టి (ఇ) వ్రాయగఁవచ్చు (ఈ) ఓఁకవివరులార.

సరళాదేశం చెయ్యవలసిన చోట మానడం: (అ) చాల ప్రయాస (ఆ) అయినను చేత.

సరళాదేశం చెయ్యరాని చోట చెయ్యడం: (అ) మన తెల్గు (ఆ) ఆంధ్రము బాడుసేయు.

ద్రుతముపై గసడదవాదేశము: (అ) నలుగురుంసినను (ఆ) వలెసుమీ.

కళలందు ద్రుతాంతములుగా వాడడం: (అ) కొంచక నప్పకవీయ మాదియా (ఆ) ఇంచుకనైనను.

కర్మకర్తృ ప్రయోగాలు, అపశబ్దాలు: (అ) మున్ (ఆ) వద్దు (ఇ) తిప్పలు (ఈ) విదుస్రగోవలెను (ఉ) కష్టము గూడను (ఊ) మొండివివాదము లేల యని మూర్ఖులతో సంత నంచు (ఋ) ప్రయాస.

కొసకు శ్రీరాముల సచ్చిదానందశాస్త్రిలుగారు నిజం చెప్పేశారు: "దండిగ గ్రామ్యశబ్దములు దొప్పించు నీకుం జయ్యన తెల్గును భాష యుర్విలో."

"ఆంధ్రము పాడుసేయగా" శాస్త్రిలుగారు చండత పూనారు. కడంవారిని పూనమన్నారు. కాని ఆ హెచ్చరిక అనవసరం.

* గ్రామ్య శబ్ద విచారణము

నవంబరు 5 వ తేదీ శశిలేఖలో మ. చినపురుషోత్తం పంతులుగారు మొదలైనవారున్ను, 7వ తేదీని మా మిత్రులగు మ. లక్ష్మణరావుపంతులుగారున్ను వ్రాసిన లేఖలు చూస్తిని.

శశిలేఖా సంపాదకులు నాకు చాలాకాలమునాటి మిత్రులు. చెరుగు చేతాము నేన్రాహాశో నన్నుగూర్చి యేమిన్ని వ్రాయరు. అచ్చొత్తరు. కాక, యేమి ప్రచురించినా, మా స్నేహమునకు భంగము రాకోదు.

విద్వాంసులకారికలు వేరువేరురీతుల నుంటవి. హాస్యరసముమీద కొందరి కలము పరుగులిడుతుంటని. కొందరిబుద్ధులు నోపాన్వేషణములో వాడితేరుతవి. మరికొందరి బుద్ధులు తిట్లకు తీరుబ్బుంటవి. ఈ మూడురీతులూ చాలినంత లేకపోవడము వల్లనే, మన భాష యిప్పటి యీ దురవస్థలో వున్నదని నా అభిప్రాయము.

కాని, కన్ను కొంచెము తెరచి, యితర దేశములలో భాషలు యెలా పెరుగుతున్నవో, అదిన్ని, శ్రద్ధతో భాషా శాస్త్రమును తరచి, గ్రాంధిక వ్యావహారిక భాషలను పరిశీలించి,

---

* రచనాకాలం : 1910 సంవత్సరం, నవంబరు 24 వ తేదీ.

మరి తప్పులున్నట్టు తెలపడితే, ఉపయుక్తంగా గ్రహిస్తాను. తీర్పులుచెప్పడం సులభం; విద్యాసంగ్రహము కష్టం.

అంతవరకు యెవరిస్వభావానుసారముగా వారిని గ్రంథము నిస్తేనేతప్ప, పుస్తకము యథాపాఠ గ్రాంథికమూ పుంటది. అచ్చుఆఫీసులు మూసి, పత్రికాసంపాదకులు ఉత్తప్పని కుంటినో వలసి వస్తుంది.

ఇక మా మిత్రులు శ్రీ. లక్ష్మీరంగారావుగారిమాట. మ. రాయప్రోలు సుబ్బారావుపంతులుగారి యెమిత్రం శాపాలు నేను చూచియుండ లేదు. లక్ష్మణరావుగారి వ్రాతినుష్టి చూడగా వారికి, నాటుకభాషయందు నిరసనభావసంప్రస్తృతి కనబడు తుంది. ఏలనో ? వారు దయచేసి కారణము చెప్పాదురుగాక.

గతకాలములో సవమార్గం పారాయణం చెయ్యడంలో నిపుణులైన బ్రాహ్మణవుద్యోగస్థులు సంయోగము రత్రను, సరి పాటిగా ఒక స్వారస్యమైనట్టు తిట్టుతూ వచ్చేవారు. ఇప్పు డైనా కనబడలను ఆ శబ్దం వినవస్తుంటది. ఈ నాడు కొందరు పండితులూ, కవులూ అట్టిదియే, గ్రామ్యోక్తి నాకటి గ్రామ్యభాషనుగురించి వినియోగించుదురు.

వారిలో తెగబడి దీవించినవారు శ్రీ బాలకవి భోగరాజు నారాయణమూర్తిగారు. వారు వ్రాసిరి:

గీ. "అజుని సృష్టివిచిత్రమేమందునౌర
ఘనుల నిరుపమ పాండిత్యగరిమమేమొ
అంబురాశిలో గాలకూటంబువోలె
గ్రామ్యభాషయె క్రొత్తగా ప్రబలె నిపుడు.

గీ. నిరత మాన లక్షణంబుల నెగడుచుండి
ఆంధ్రభాషతో పోరాట మాడదొడగె
భంజనంతని సాహస్రైక లావునింపి
కుమారసునితోడ పోరాట మాడునన్ను.

సీ. నవనవాలంకార నవ్యనైభవమన్న
గలనొప్పియట దీని సరణియేమొ
మహిని వ్యాకరణోక్తి మాటలాడుటయన్న
వాంతి యూసట దీని వరసయేమొ
సాహిత్యవిద్యుక్త సల్లక్షణములన్న
మరిపోసికొను దీని సరణియేమొ
వివిధ భవ్యాకారనృత్తగీతములన్న
మూల డాగును దీని లీలయేమొ
గీ. తనువుమనని తానుగూడను తగవు లిపుడు
సేయగాబూనె వెల్లుతో వేయియేల
ఆంధ్రభాషావధూటీగృహాంగణమున
దాసియై మెలగుటకునైన దగునె చెపుడ.

'Appearances are deceptive' అని యొక ఆంగ్లేయోక్తి కలదు. తిట్టగానే అసూయ కాబోదు. భూషించగానే అనురాగం కాబోదు. ముద్దుతిట్లూ, భక్తితిట్లూ రస భరితములు. నారాయణమూర్తిగారి తిట్లుకూడా అట్టివేమో యని సందేహం పొడముతున్నది. లేనియెడల అవలక్షణములు వారి కవిత్వమందు వారేల వాడుదురు?

వీరు ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచికకు వ్రాసిన పద్యములుకాక, శ్రీ రాయబహద్దర్ వీరేశలింగంపంతులుగారి

లైబ్రరీనిగురించి ఆంధ్రప్రకాశికకు వ్రాసిన వ్యాసములనుగూడా నేను చదివితిని. అందు కొన్ని స్వారస్యములు కానవచ్చినవి.

(అ) స్వభాషను దేశమునందునను నిలువనీక ప్రచారమును బొందనీయక.

(ఆ) పూజితస్వాంతరంగ ప్రభావసంభృత్పుష్కలప్రాజ్ఞరాజ ప్రజాతుష్టా.

చెలంగు నీ రాజమహేంద్రవరస్థిత శ్రీ...కాలయోగ్యుతమౌ,

(ఇ) కల్పితాగోపమాలనన్లె

(ఈ) నవనవగ్రంథసంధానుష్ఠాన రోహకవి

(ఉ) అతులతేజసంయుతంబయి;

ఈ సంస్కృతప్రయోగములు మిక్కిలి సరళములు కావనుకుంటాను. ఇక తెనుగున కళలు ద్రుతప్రకృతికముల తో సంబంధించిన నియమములను మీరు సంస్కరించినట్లు కనబడుతుంది.

(అ) చాల యుపద్రవమయ్యె.

(ఆ) దేశభాషలంబెల్ల యనుచు.

(ఇ) కథలనవ్వల కల్లమి కలలబడుట.

(ఈ) భాషను చక్కగా.

(ఉ) అటుచేతురుగాక.

ఇది గ్రామ్యమునకు వృత్తి కల్పించుటకాదా! బలియులు బలియురు కావలయును.

పై వ్రాసిన మాటలు, రాయవలసివచ్చినందుకు చాలా చింతిస్తున్నాను. బాలకవ్రులు ప్రతిభావంతులని వింటిని. మన ప్రాచీనకవుల గ్రాంథికభాషలో రాయడమన్నది గరిడీవిద్య. భగవంతుడు కాళ్ళిచ్చినందుకు సుఖంగా నడవక గెడలెక్కడమెందుకు; యేమిచెయ్యను ?

రామాయణమును తెలుగుచేసిన శ్రీ వావిలికొలను సుబ్బారావుపంతులుగారుకూడా ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో గ్రామ్యమునుగురించి సగసముగా కొంత ముచ్చటించిరి. "కులటయగు మాతకన్న బతివ్రతయగు మాత యెక్కువ పూజ్యురాలైనట్లు, గ్రామ్యభాషకన్న లాక్షణిక భాషయే ప్రశస్తమని బుద్ధిమంతులెల్ల నంగీకరింతురు. అట్టి సలక్షణభాష నుపేక్షించినచో గలుగు ననర్థములు పెక్కులు గలవు. గ్రంథవిస్తరభీతి సంక్షేపించెద. గాని తుద కాంధ్ర పదము నామావశిష్టమగు."

పరభాషలనేర్చుట కడుపుకూటివిద్యగా నెంచి ఇంకొక చోట రాయడంలో సుబ్బారావుపంతులుగారు పరభాషల నేర్చుట కేవల గర్హ్యము కా దనుటకు ప్రమాణముగా యీ క్రిందిపద్యమును వుదహరించిరి :

"క్షితి మ్లేచ్ఛభాష శృతి గ
ర్హితమగునట్లు ననియె ధరిత్రిని దానిన్
మతిరోసి వినవగూడదు
సతతము వ్యవహారహాని సంధిలుకతనన్"

పై పద్యమున మ్లేచ్ఛభాషయని రాయడములో అప్పకవి తురకలభాషను మనస్సులో వుంచుకున్నాడు. ఆ కింది ఉదా

హూరణములను నిరూపించెను. సంస్కారాన్వితులైనారు యింగ్లీషు భాషను మనస్సులో పెంచుకొన్నారు. దానిని స్మృతి నిషిద్ధమయిన మ్లేచ్ఛితము, యింకాని, అదిగాక కాదనుకుంటాను.

పతంజలి వ్యాకరణాధ్యయనప్రయోజనములను చెప్పు డములో శతపథబ్రాహ్మణంలోని వాక్యాన్ని యెత్తి వ్రాసినారు.

తేఽసురా హేలయో హేలయ ఇతి కుర్వన్తః పరాబభూవుః
తస్మాద్ బ్రాహ్మణేన న మ్లేచ్ఛితవై నాపభాషితవై
మ్లేచ్ఛో హ వా ఏష యదపశబ్దః"

మరియొకచోట మహాభాష్యంలో "గరీయానపశబ్దోప దేశః। ఏకైకస్య శబ్దస్య బహవో ఽపభ్రంశాః। తద్యథా గౌరి తస్య శబ్దస్య గావీ, గోణీ, గోతా, గోపోతలికేత్యేవమాదయోఽప భ్రంశాః"

శ్రుతిదృష్ట్యా, సంస్కృతపుమాట, లోకుల నోటమాగి సంస్కృతలక్షణమునకు పొంగకపోగా, అట్టిమాట మ్లేచ్ఛితము లేక అపశబ్దమగును. అంతేగాని పారసీకమూ, యింగ్లీషూ మ్లేచ్ఛితములు కావనుకుంటాను. ఉద్యోతంలో నాగోజీభట్టు "న మ్లేచ్ఛితవై ఇత్యేతత్ మ్లేచ్ఛభాషావిషయ మితి భ్రమ నివృత్త్యర్థం తద్వివరణం నాపభాషితవై ఇతి ... అపశబ్దత్వం వ్యాకరణానుగత శబ్దస్యాపభ్రంశస్య ఏవ ప్రసిద్ధ మితి భావః॥ నను మ్లేచ్ఛో నామ పురుషవిశేషో దేశవిశేషోవాసకథ మపశబ్దః? అత ఆహ ఘటత ఇతి। నిన్దావచనా మ్లేచ్ఛతే రితి భావః। నిన్దా చ శాస్త్రబోధిత విపరీతోచ్చారణేన పాపసాధనత్వాత్। ఏవం చ మ్లేచ్ఛ వా... శబ్దస్య నిన్ద్య ఇత్యర్థ ఇతి దిక్॥

'నేపదృష్ట్యా అన్యదేశభాషలకు మ్లేచ్ఛితదోషము వర్తించనేరదు. "గ్రామ్యమునందుగల యనేకదోషంబుల గ్రహించియే పూర్వులు 'అపశబ్దం ప్రయుంజానో రౌరవం నరకం వ్రజేత్' అని శాసించిరని" సుబ్బారావుగారు ఒక బాంబును నాగోష్ఠిమీద విసరజూడగా అది పంతులుగారిచేతిలోనే పేలినది. యుక్తమేకదా ?

సుబ్బారావుపంతులుగారు రామాయణమును తెనిగించినారు. వారి తెనుగు సంస్కృతపదములతో నిండియున్నది. వీని సంస్కృతప్రయోగములలో మ్లేచ్ఛితములు అక్కడక్కడ కలవు. "గాపీ, గోణీ, ఆణవయతి" ఇత్యాది అపభ్రంశములను పఠించిన శిష్టేతరులకు, లోకసిద్ధి అయినా శరణమై యుండెను. స్వసిద్ధాంతప్రకారము, పంతులుగారికి యే శరణమూ కారరాదు.

గాని, ఉద్యోతంలో "ప్రకరణాచ్ఛక్రత్వం గోఽయం నిషేధః" అని. అహోబలపండితీయములో "అతఏవ వ్యాకరణ మహాభాష్యే సగోప్యపశబ్ద నిషేధః. క్రతువిషయ ఏవ ఇతి ప్రతిపాదితం" ఇటువలెనే శబ్దకౌస్తుభంలోకూడా మహాభాష్యమందు "యాజ్ఞే కర్మణి సనియమో అన్యత్రాఽనియమః" ఉద్యోతంలో "యజ్ఞే సుశబ్దప్రయోగా ద్ధర్మోపశబ్దప్రయోగా దధర్మ ఇతి తత్రైవతయోః ప్రయోగనియమః। తదతిరిక్తస్థలేతు సుశబ్దాపశబ్దయోః ప్రయోగే అనియమః॥"

ఇలా రాయడంచేత సుబ్బారావుపంతులుగారి రామాయణమందు నాకు అనాదరణ కలదని భావించకండి. వీరి కవిత్వం సాఫైనది. వీరి దైవభక్తి అందరూ మెన్నతగి

యున్నది. తెనుగులో పరిపాండిత్యము అసమానముగాను తెనుగులు నేర్చి, వీరి ఆంగ్లీకరణమును సాగుచున్నను, సంస్కృతంలో మిసిమిసిజ్ఞానం సంపాదించుకొని వాఙ్మయానాయాసం చదువుకొనవచ్చునే శ్రేయమని నా అభిప్రాయము.

ఆంధ్రపత్రికలో "గ్రామ్యమును గురించి" అని వ్రాసిన వ్యాసమును బ్రహ్మశ్రీ కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు తమ పత్రికలో ప్రచురించిరి. బ్రహ్మయ్యశాస్త్రిగారు వ్యావహారికభాష "అందరి నోటను బడి మొటమొదట శ్రవణకటువై యుండును" అని వ్రాసిరి. బ్రహ్మయ్యశాస్త్రిగారి దర్శనము నేను చేసియుండకపోయినా చాలాకాలమునుండి వారి నెరుగుదును. వారి భాష నిష్కృష్టము. విద్యయు, శాస్త్రాన్వేషణమును వారికి వ్యసనములైనట్లు చేసెను, మాలో అభిప్రాయభేదములున్నా వారియెడల నాకు విశేషగౌరవము కలదు.

వాడుకభాషను గురించిన నా అభిప్రాయములను ప్రమాణములతో విమర్శించినవారు వీరొక్కరే. సమాధానములు, మరియొకచోట చెప్పదలచితినిగాని, వారు ఉదహరించిన యింగ్లీషుపుస్తకములు ప్రస్తుతవాదమునకు ప్రసక్తములు కావు. ఇక వారివాదమునకు సంస్కృతవ్యాకరణము యెట్లు సహకారియో తెలియవలసియున్నది. కన్నడ గ్రాంథికభాష మారుచు వచ్చెనుగదా? ఆ మారుదలకు ఆదేశపు శిష్టులు యెట్లు వొప్పిరి? తెనుగుగ్రాంథికభాషమాత్రము మారలేదా?

ఈమధ్య 'యిలస్ట్రేటెడ్ లండన్ న్యూస్' అను పత్రికలో చెస్టర్టన్ అను బుద్ధిశాలి, నైరర్థ్యంలేని వినోదమునుగురించి

చమత్కారముగా ముచ్చటించిరి. సీమలో Unionist versus Freetrader అనునది అట్టువంటిదే. పాత గ్రాంథిక భాషను, సలక్షణముగా వ్రాయవలసినదన్న శాస్త్రులుగారిమతమున కున్నూ, శిష్టులు యీనాడు వాడుకుంటూవున్న భాషలోనుంచి కొత్త గ్రాంథికభాషొకటి కల్పించుకోవలసినదన్న నా మతమున కున్నూ వైరుధ్యం యెక్కడ? మా జాగాలే వేరు.

పరిశీలించి చూడగా, శాస్త్రిల్లుగారికిని, నాకును అభిప్రాయభేదము చాలాతక్కువ. గ్రాంథికభాష వాడుకచేసేవారు, దాని నియమములను పూర్తిగా మన్నించవలసినదనే నా అభిప్రాయము. ఆ భాషను సాధించలేనివారు, అనగా లోకాని కల్లా బ్రహ్మయ్యశాస్త్రిలుగారివంటి పదిమందితప్ప కడమందరూ వాడుకభాషలోనుంచి సులభసాధ్యమైన వొక కొత్తగ్రాంథిక భాషను కల్పించుకుంటే శాస్త్రిలుగారికి యేమి కొరత?

వాడుకభాషను కులట అని మర్యాదచేసే పండితులు దానిని దూరముగా విసర్జించక యేల వాడుకచేతురో? వారు "యాంటీనాచ్" కాను గాబోలును!

ఇక కళింగదేశచరిత్రమాట: దానిని గురించి మా మిత్రులు నాతో ముచ్చటించినప్పుడు, వారు కోరకముందే వారి నిర్ణయములను యెరిగినవాడ నౌటచేత యిదివరకు నలుగురూ వ్రాస్తూయున్న భాషనే వ్రాతు నంటిని. అట్టి వొప్పుదలకు కారణము దేశమున చరిత్రజ్ఞానము విరివికావలెనని మా మిత్రులు చేస్తూవున్న మహోద్యమమునకు తోడ్పడను అభిలాషే.

ఇప్పుడు లక్ష్మణరావుపంతులుగారు నాకు సాక్ష్యం తెచ్చిపెట్టినారు. వారు రాసిన లేఖలో లక్షణ ప్రయుక్తమనే మాటొకటి ప్రయోగించారు. ఈ లక్షణం స్వభావం ఎక్కడో వారు కొంచెము శ్రమచేసి సమగ్రముగా లోకానికి [illegible]స్తే ఉపయోగంగా వుంటుంది.

ప్రాతనుపట్టి పోల్చుకుందామని, విజ్ఞానచంద్రికా గ్రంథమాలలో చేయబడిన ప్రకటించబడిన ఆంధ్రభాషాచరిత్రను తీసి చూస్తిని. దానిలో భాషను గూర్చి ప్రయోగములు రాసినదే. మొదటి వాక్యకసంబంధమును పరిశీలించి చూడగా భాష లక్షణానుసారంగా ప్రసక్తిన్ని నాకు కానరాలేదు. "అనియతమాత్రాత్వం హి యత్వపభ్రంశః" అనే లక్షణము ప్రమాణం అయినట్టయితే ఆ భాష గ్రామ్యత గట్టిగా పట్టుకున్నది. గ్రామ్యంలో దీని వెనుక ఆగడం యొక్కటే!

అది అట్లుండగా గ్రామ్యశబ్దార్థం యేమిటి? "శాస్త్రాంధాః కూపం ప్రవిశంతి". ఒకరన్నాడని ఒకడనడమేనా, తత్వవిచారం కద్దా? సంస్కృతభాషాకావ్యశాస్త్రములో మోటుపదాలకు, మోటు అర్థమునకూ, గ్రామ్యత అని పేరు పెట్టిరి. ఇది ఒక కావ్యదోషము. అహోబలపండితులు దీనినిగురించి కొంత రాసినారు.

గ్రామ్యశబ్దానకు సాధారణమైన అర్థము మోటు. ఈ శబ్దమునకు విరోధి "నాగరము, నాగరకము, నాగరికము." ఇంగిలీషులో నాగరికము Polite, refined అందురు; గ్రామ్యం Low, vulgar అందురు.

"శబ్దస్య గ్రామ్యతా స్యాత్ సా సభ్యేతరకీర్తనాత్" శిష్టులు శాస్త్రీపగలు నెందుకచేసేభాషను గ్రామ్య మనడము, అనాలోచిత మనుకుంటాను. అదే గ్రామ్యమాట నిజమైతే, ఇప్పటి మనగ్రంథకర్తలంతా గ్రామ్యజనమే, ఒక్క మహా మహోపాధ్యాయులు తప్ప! "పామరాదిప్రయుక్తం యత్తద్గ్రామ్య మభిధీయతే."

గనుక యిటువంటి బ్రాహ్మణాదులు వాడుకొనే నాగరికమైనభాషను పండితులు గ్రామ్యమనకపోవడము ఉచితమని భావిస్తాను. నాగరక మని దానికి పేరుపెట్టి గ్రామ్యమును వొక చీకి దించితే, శబ్దౌచిత్యము సాధిత మవుతుంది.

"అనియమా ద్గ్రామ్యం హి యత్స్వపభ్రంశకః" అని కొందరనగలరు. ఆమాటకువస్తే నియమంలేని భాషే వుండదు. ఒకవేళ వుంటేననుకున్నా గ్రామ్యభాషకు వొక నియమం చేసుకుంటే గ్రామ్యత పోవలెను. ఈ కారికరాసిన వైయాకరణుడు అయితేనేమి, అహోబలపండితుడైతేనేమి, సంస్కృత లక్షణానుసారంగా, తెనుగుకు లక్షణం కల్పించకోరి అసందర్భములు కల్పించుతున్నారు.

కాదంటిరా, నియమమంటే యేమిటో, సంస్కారం అంటే యేమిటో, వాటి స్వభావమెట్టిదో వాటి చరిత్ర మెట్టిదో స్పష్టముగానూ, విపులముగానూ యెవ్వరేని ఉపన్యసించి మమ్ముల తరింపజేతురుగాక! సాంకేతిక సుప్రసిద్ధపదములు కూడా యెట్టివో తెలియగోరితిని.

గ్రామ్యభాషనుగురించి యిది [illegible] ప్రాస [illegible] చేసి ఆ పత్రికల నాతో అంగీకరించిన గ్రామ్య[illegible] గోరిన పత్రికాసంపాదకులు గ్రామ్యమునకు సంబంధించి నా వ్యాసములు వారిపత్రికలలో [illegible] ప్రచురింపబడినాక !

ఇంతవరకు వ్రాసిన [illegible] శ్రీ [illegible] కవిగారి విమలాదేవి అను నవలను [illegible] పరిశీలించిన ఈ ప్రయోగములు [illegible]. (అ) అనవసరమైన-చోట్లను అనగా [illegible] అన్యదేశములు. సూచీపత్రములో [illegible]; [illegible]; హుషారీ, [illegible] - ఇట్టివి చాలా[illegible]. (ఆ) సంధి విసంధులు [illegible] కానరావు: [illegible] పదవి; గ్రంథకర్తను [illegible]; [illegible]; అప్పుడు; ఇందిర; [illegible]; ఉదయమునను; [illegible]; [illegible] చేత; రాజసింహుడు; [illegible]; ఇంతలో నా రాజభటులు ఆ [illegible] సమీపించిరి.

(ఇ) తనకుగల - నుత్సాహము; [illegible]; [illegible] మే ప్రథమప్రయత్నమని - దెలుపుచుండె; రాజ్యమునకు వారస ననియు, చంద్రావతి మహారాణిని [illegible] తెచ్చిన యోధుడను సంతోషాతిశయమున;

(ఈ) న్యాయమైన ఆమతి; సాటిపంశజుడే; అన్యథా తలంచి; సంరక్షణస్మరణ; ఈ ప్రయోగనకూడ; కుంభకర్ణుని పాత్ర; నిర్ఘాతపడి; అర్థపూర్ణదృష్టి; సృష్టింపబడె; అంతా రామమయం; నీవు చింతాక్రాంతమై; దండన; ఘటనము;

సాహాయము; జాగ్రత్తగా; అసహ్యపరుడు (అసహ్యపాత్రుడనుటకు) ఇతరత్ర; తన తదంతరము; కుమారిత; భగవాన్ వశిష్ఠులవారు; ఆపద నివారణోపాయము; ఆడుబడుచు.

ఇవన్నీ తప్పులని నా అభిప్రాయమని కాదు. "అప శబ్ద భయంనాస్తి అప్పలాచార్యసన్నిధౌ" అని చెప్పివుంచాడు. బాలకవులప్రయోగసరణి కవిత్రయమువారి సరణికి చాలా దూరమనుకుంటాను !

*ఆకాశరామన్న ఉత్తరాలు

O, would some power the giftie genius
To see ousrelves as others see us

Burns

ఆకాశరామన్న బహు పెద్దమనిషి. బహుప్రాచీనుడు. గాని రాతలు లేని అదృష్టపుకాలములలో, ఆయన లేఖను ఆనాడు ఎలా జరిగెనో నిశ్చయింపలేము. చెట్టుచాటునుంచీ, పుట్ట చాటునుంచీ ముఖంపెట్టి కుమిలి చెప్పగలవాడ్డు కేకవేసి వెళ్ళేవాడు ఆకాశబోలు. ఇప్పుడు యింగ్లీషువాళ్ళు, పోష్టు, టెలిగ్రాఫు, ఖజానాయింటి, వార్తాపత్రికలు ప్రచురింపజేసి అన్ని ఆఫీసులవలెనే, ఆకాశ-ఆఫీసు సనిమాను పెట్టినారు. పేరు చెప్పనివారు ఖచ్చితంగా మనసులో దాచుకోవలసి విచారిస్తున్న విషయమును వెలిబుచ్చవచ్చును.

వెనకటి కొక యుద్ధమంత్రుడు తాను చచ్చిపోయినట్లు తనవారికి తంతివార్త పంపెను. టెలిగ్రాఫుయొక్క ఉపయోగము మును పూర్తిగా గుర్తెరిగిన వాడితడొక్కడే. చెట్టుచాటు నుంచి బాణం విసరవలె నంటె వార్తాపత్రిక చాలా సుగమం. కొంతమంది సైంధవుణ్ణొకణ్ణి ముందు పెంచుకుని యుద్ధము

* రచనాకాలం : 1910 డిసెంబరు 29 వ తేదీ

చేస్తాయి. యెగిరిపోతే, వాడిబుర్ర యెగిరిపోతుంది. గెలిస్తే యెవడిచబ్బో అవతలావు గుర్తెరిగే వుంటాడు. అభిమానం లావుగా వున్న చోటమాత్రం ఆకాశరామన్న ఆటోగ్రాఫ్ లెటర్ అంపిస్తాడు. అనగా స్వహస్తలిఖితం.

ఈమధ్య నన్నుకూడా ఆకాశరామన్నగారు అనుగ్రహించారు. అంతవరకూ, వారు ఖాతరీచెయ్యవలసినపాటి అధికుడను కానని అనుకుంటూవుంటిని. యిప్పుడా కొరత తీరినది.

“నేను మిమ్ములనెరుగుదును. మీరు నన్నెరుగుదురో లేదో ?” అను ప్రశ్నతో శ్రీముఖమును ఆరంభించిరి. “తమరి నరుగనివా రెవరని” ఆయుత్తరము. కవరు పెద్దాపురము పోష్టున వెడలినది. తమరు ఆ ప్రాంతమున వెలసియుందురు.

“కాని, నేను మిత్రుడననియే మిమ్ముల భావించుచుండబట్టి మిమ్ములను మిత్రమా ! యని పిలుచుచున్న లోపమునకు మన్నించండి” ఇది యొక లోపముగా నేను తలంచ లేదు.

“అయం నిజః పరోవేతిగణనా లఘుచేతసాం

వుంసా ముదారచిత్తానాం జగదైవకుటుంబకమ్.” ఇదియును గాక “దేశమాత పుత్రులమగు మన మందరము సోదర సమానులుగాన మిత్రు లనుచున్నాను.” ఇది పై శ్లోకార్థ దృష్ట్యా అల్పదృష్టేమో ? మనము జగన్మాత పుత్రులము.

దేశమాత అంటే వొక చిక్కుకూడా వున్నది. ఏ దేశం ? తెలుగులకు అరవలకు వుండే భ్రాతృభావం చాల కనిపెట్టెను. బంగాళీలకు హిందూస్థానీలకూగల ఐకమత్యముకూడా కొంతవరకు చూశాను. మన తెనుగులలోనైనా దేశ మాతృ పుత్రత్వాద్భ్రాతృత్వం లెక్చర్లలోనూ, వ్రాతలలోనేకాని,

పద్యాలలోనూ, ఆలోచనలలోనూ, సహజమైన స్వాతంత్ర్యమూ, స్వప్రయోగానుకూలసాహిత్యము నందునమో! మాటలాడుటలో నేను...నే భ్రాతృత్వం వాలాపూరం వెలాయిస్తుంది. మాటలన్నీ చూపగానే అమాంతంగా కాగితం ... వాటిక దేవతాగారి పేరు ముద్రితముకు అక్కడ ... నా ... స్మృతి. దేవతాగారి కథ అలా వృద్ధయంచి. ఉన్నపాలంకో ... ... యగు వాడుక తెలుగుభాషకే కొందరు ... ... ముద్దులుమింగే భాషగారిక తెలుస్తున్నడాలా!

"సంబంధ మాభాషేశపూర్వసూ..." అన్నారు మహాకవి. ప్రస్తుతద్వారా మార్గ... ... స్వాతంత్ర్యం సిద్ధంకానే వుంది. దానికే యింత ... అడేలా! ఆకాశరామన్నను యింగ్లీషువారి కొంచెము ద... మహామహోపాధ్యాయగారిని, స్నేహాలకు దగ్గర అంత అ...రానేరదని నా... నేను ఆకాశరామన్నగారితో నే...ను నా... ...

ఇష్టాపత్తి అంటిరా? ప్రసిద్ధ ... ..., ఏలనంటిరా, నావలనే ఆకాశరామన్నగారుకూడా గ్రామ్య భాషాభిమానులు. రత్నములుగా, ముత్యములుగా కలిపించిచ్చినట్టు వారు గ్రామ్యగ్రాంథిక పదములతో సొంపైన వాక్యములు రచించిరి :

"మహారాజశ్రీ ...విలకొలను సుబ్బారావుపంతులు గారు చేసిన రామాయణమును గురించి ...ము వ్రాసిన మాటలేమి, శ్రీ విజ్ఞానచంద్రికాగ్రంథమాల సంపాదకులును, సంస్కృతాంధ్రమహారాష్ట్రహూణ, హిందీత్యాది భాషా కోవిదులును నగు శ్రీ లక్ష్మణరావుపంతులుగారిని గురించి

తాము నెలకొల్పిన యుద్దేశమేమి, శ్రీ బాలకవి భోగరాజు నారాయణమూర్తిగారు మున్నగువారిని గురించి తాము ప్రసంగించిన సంగతులేమి మాకు చాలా ఆశ్చర్యము కలుగ జేయుచున్నవి. పులినిచూచి నక్క వాతపెట్టుకున్నదనినటుల మీ చర్య తోచుచున్నది. బహుశః" ఈపైముక్కలు అచ్చు వేయ్యడమునకు విలువుండదు. అవి కాన్ఫిడెన్షల్. "మీరు విద్యార్థులయ్యును ప్రస్తుతము దేశము శాంతికొరకు పాటు పడుచున్నదని తరుచు పత్రికలను చదువుచున్న తమకు తెలిసి యున్నను, మీ న్యాసము ఆ కల్లుత్రాగెడువారి వ్యాసమువలె తోచుచున్నది. నిజముగా ఆలోచించి చూడగా మీకు అనుభవమే యెక్కువగాని విద్యానైపుణ్యత తక్కువ. మీ గుట్టు మట్టు నాకు తెలుసును. సంగతులన్నియు పత్రికా ముఖమున ప్రకటనపరచమనిన ప్రచురపరచుతాను. గాని తమ యిట్టి గొప్పకీర్తి ఆంధ్రమహాజనులకు తెలియచేయ నా కిష్టము లేదు. అయినా మీ కలవేమిటి? పంతులుగారూ... దిక్కుమాలిన హాస్యాస్త్రములతో ఎదుటవారి మనస్సు నొప్పి కలుగ చేయకండి. ఏమంటారు? నామాట నమ్ముతారా నమ్మరా? ప్రస్తుతము ఇంతటితో చాలించినాను. మీకు నా యుత్తరము వల్ల బుద్ధివచ్చినటుల పత్రికాముఖమున ప్రచురించండి. నేనెవరినో మీ కెరుగుదురా? కొద్దిరోజులలో మిమ్ములను కలుసుకొని అప్పుడు చెప్పుతాను."

లేఖారంభమందు ఆ ప్రశ్న చూడగానే, మీ రెవరో యెరుగుదుమనుకున్నానుగాని, లేఖాంతరమందు ఆ ప్రశ్న తిరిగి వేయడమువల్ల సందేహమునకు కారణమైంది. "పంతులు

గారూ" అని సన్న నొక్కి పిలవడం సాధారణంగా, ఆకాశ రామన్న గారు పంతులుగారని కొనసాగుంటారు. "మామ" అని బహువచనం ప్రయోగించడంచేత, ఏమనుకోవాలనుకున్నా పాలు పోకుండావుంది. మీరేమనుకుంటారు ? సహస్ర చాంద్రాయణ కాళ్లగోలు.

ఆకాశ ఆస్థానమునుండి ఏలాగైనా బయల్దేరినది మనకు కారణము తప్పకుండా నాకు తెలియవలసినది. అది వచ్చినదన్నమాట తాము నిఖరంగా తెలియకపోయినా సత్యాన్ని ముఖమున ప్రకటించమని వ్రాసిరి. గాని నేను యెట్లు ప్రచురించగలుగుదును ? చిన్ననాటి బట్టతప్పలున్నా, బుద్ధి రాలేదు. పెద్దలమాట వినక దాన్ని వేసినప్పుడు కాలువిరిగినా బుద్ధి రాలేదు. నాటికి, నేటికి యెప్పటికప్పుడు బుద్ధి యెంతో ఆసక్తితో బతిమాలి పిలిచినా రాలేదు. అసలు నిష్కర్ష అర్థ గండం అన్నట్లు, యిప్పుడు మీరు మిత్రులు నొక్కి నొక్కి వ్రాసినారని బుద్ధిని విరిచికట్టి తెచ్చిపెట్టుకున్నా భరించడం కష్టం. ఆ శ్రమ నేను పూనుకోజాలను. మిగిలివున్న నాలుగు రోజులూ కొంచెం స్వేచ్ఛగా బతకవలెనని వున్నది. ఎవరి కుండదు ? అంతేగాక నావంటి వాళ్ళకు బుద్ధి కలిగితే బుద్ధి చవకై పోతుంది. కనక ఆ బుద్ధి నన్నే దిగో ఆకాశ రామన్న గారు భద్రంగానూ, రహస్యముగానూ దాచుకొంటేనే మేలు.

ఆకాశ రామన్న గారి మాటయందు నాకు గట్టి నమ్మకముతో గాని బుద్ధిరావడమన్న మాటమట్టుకు అబద్ధం. బైబిలులో "ది పేరబిల్ ఆఫ్ టేలెంట్సు" అని నీతిబోధకమైన కథ వొకటి వున్నది. భగవంతుడు ప్రతిమనిషికీ లానో,

కొంచెమైనా ప్రతిభను యిస్తాడు. ఎక్కువ యివ్వలేదని తక్కువ యిచ్చినవాడు సోమరిగా వుండకూడదు. తన స్వల్పప్రతిభను పూర్తిగా వినియోగించవలసివుంటుంది. గాన నాకు చేతనైన సినిని గురించి నిరూడా రాయడమునకే తలచి యున్నాను; గాని ఆగతలుపుకో లేదు. దేశము శాంతికొరకు పాటుపడుచున్న సమయంలో నా రాతలవల్ల సితూరీలు కలుగునని ఆకాశరామన్న గారు భయపడుచున్నట్టు కానవచ్చుసది. ఏల నీ భయము ? నేమంతా పిట్లాటలకు సీసులముగాని, తుపాకీ పేల్చడం నేర్చివుండ లేగు. నేర్చినవారికైనా తుపాకులు తుప్పట్టివున్నవను కుంటాను.

ఏతావాతా నేను హాస్యోక్తులురాయడము మానుకుంటే ఆకాశరామన్నగారు నా గుట్టుమట్టు ప్రచురించి నా గొప్పకీర్తి ఆంధ్రమహాజనులకు వెల్లడిచేస్తారట. ఇంతకన్న లోకోపకారమూ, నాకు ఉపకారమూ కద్దా ? "కోహం" అన్నేప్రశ్నతో ఆరంభమైంది వేదాంతచర్చ అంతాను. నా గుట్టుమట్లేనో నాకే తెలియవుగదా, నాకు శ్రమచేసి కనిపెట్టి చెప్పడంకన్న మిత్రత్వ ముండునా ! లేక యే కారణముచేతనయినా వారికి నా యెడల ఆగ్రహాము పొడమి, ప్రతికాముఖమున నాలుగు రాస్తామని బెదరించ తలచియుందురా ? వృథాశ్రమ. ఒక రాతి స్తంభమును భూషిస్తే యెంత చరితార్థమో నన్ను మన్నించినా అంతే.

అయినా నేను ఆకాశరామన్నగారికి యే విధమైన అపరాధమైనా చేసివుందునా అని తలపోసి చూస్తిని. కాన రాలేదు. శ్రీ సుబ్బారావుపంతులుగారూ, లక్ష్మణరావుపంతులు

గాసిగా, [illegible] నా [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] అగ్రహారము [illegible]
[illegible].

[illegible]
అడిగెనట: "[illegible] మీ [illegible]
మేనా?" అని. అప్పుడు [illegible] విస్మయము [illegible]
భావము [illegible] [illegible] "[illegible]
రాజా! నేను [illegible] [illegible] [illegible]
మట్టుకు [illegible] కలుగలేదు!"

లోకంలో [illegible] వింతలన్నిటిలో, ఆకాశవాణిగారి
మట్టుకు నిజంగా నా పైని కోపం లేదు. ఈ [illegible] [illegible]
సరికొత్త వృత్తమున నా రూపు రేఖావిలాసములను [illegible].
ఈ లేఖలో ఆకాశవాణిగారు నా గుణసంపత్తి వర్ణించెను.
మొత్తముమీద తమ హస్తము [illegible] గ్రంథములో
నిరర్థక మయినదిగా [illegible] అని వ్రాసి, [illegible]
లయ్యెను అని వ్రాసి, తిరిగీ "నిజముగా ఆలోచించినచో
మీకు అనుభవమే యెక్కువగాని విద్యాసంపత్తి తక్కువ"
అని వ్రాసిరేలని శంకించగలరు. నాకు తెలివిచ్చిన [illegible]
మాటలూ యథార్థమే. శిష్టజనగతములైనట్టిన్ని, స్త్రీపద్ధ
ప్రయుక్తములైనట్టిన్ని "ఏక, నేను" ఇత్యాది ప్రాతిక శబ్దముల
అర్థము శాస్త్రమువల్ల కల్పించుకోవలసినదా లేక, స్త్రీపద్ధ
పరయోగమును అంగీకరించవలసినదా అని ప్రశ్న వేసుకుని

[illegible] చెప్పితేను. * "యస్తు అభిముక్త్వా శబ్దార్థేషు శిష్టాః శిష్యాః, సర్వేభ్యోపి అభియుక్తతరాః పక్షిణాం పోషణే బంధనే చ కుశలాః" అని. నాకు శాస్త్రములు రావుగాని చిన్ననాడు [illegible] నేర్చుకున్నాను.

ఆకాశరామన్న గారి మాటలకు గూఢార్థంకూడా వొకటి వున్నది. స్టెడ్ అను మహాప్రాజ్ఞుడు యీనెల "రివ్యూ ఆఫ్ రివ్యూస్" అను పత్రికారత్నములో యిప్పటి పార్లమెంటు యెలెక్షనులను గురించి ప్రజలతరఫున వ్రాస్తూ హ్విట్టియరుకవి రాసిన రెండు చరణములు ఉదహరించిరి:

† "I set the plain man's common sense against the Pedant's pride."

విద్యలవిషయమై ఆకాశరామన్న గారి అభిప్రాయము లను ముందు విపులముగా వ్యాఖ్యానముచేసి చెప్పుదును. రాస్తే వారే రాయాలి. వ్యాఖ్యానం చేస్తే నేనే చేయాలి.

మనుష్యుల విద్యలను పోల్చడమే కాకుండా, ఆకాశ రామన్న గారు వైద్యశాస్త్రంలోకూడా ఉద్దండులు. నా అదృష్టం యెట్టిదోగాని నాకు పరిచయం కలిగే మనిషల్లా వేలలో యెన్న తగినవాడై వుంటాడు. కోట్లలో యెన్నతగినవాడై వుంటాడు. ఆకాశరామన్న గారుకూడా యెక్కడో వొకచోట ఆ గణనలో

---

* మాటలను, మాటల అర్థములను శిష్టులు బాగా నెరుగుదురంటివా చెప్పుతాను విను: పిట్టలను పట్టుకోవడము పెంచడము, మ్లేచ్ఛులు మరీ బాగా నెరుగుదురు.

† చదువుకున్న మానవుడి గర్వముకన్న చదువుకోనివారి లోక జ్ఞానము మేలని తాత్పర్యం.

గారూ, బాలకవిగారూ నా మాటలను అపార్థము చేసికొని కొంత నలిగినవారుకారు. వారు ఆరితేరిన గ్రంథకర్తలు. అయితే వారికి లేని ఆగ్రహము ఆకాశరామన్నగారికి కలిగినది! ఒక కథ వుంది.

ఒకపతివ్రత కొక నిన్న ప్రశ్నవు ఒక మహారాజుగారు అడిగినట: "నీమూలంగా మీకు భంగము కలుగుతుందట; నిజ మేనా!" అని. అప్పుడు ఆ పతివ్రత విన్నవించుకున్న మాటను భావము కుమారునే స్పందనట. అంతా కాదు అంటూ సను: "మహా రాజా! నేను భంగము చేస్తానన్నమాట సత్యమేగాని, మహాత్మ మట్టుకు యీయనకు కలుగుతుంది!"

లోకంలో యిట్టి వింతలువున్నా, ఆకాశరామన్నగారికి మట్టుకు నిజంగా నాపైని కోపంలేదు. ఈ మధ్య ఒక కవి సరికొత్త వృత్తమున నా రూపరేఖావిలాసములను వర్ణించిరి. ఈ లేఖలో ఆకాశరామన్నగారు నా గుణసంపత్తి వర్ణించిరి. మొత్తముమీద తమ హాస్తము హాస్యరసము ప్రాయుటలో నిరర్గళ మయినదిగా శోచుచున్నది అని వ్రాసి, మీరు విద్యాధికు లయ్యును అని వ్రాసి, తిరిగీ "నిజముగా ఆలోచించినయెడల మీకు అనుభవమే యెక్కువగాని విద్యానైపుణ్యత తక్కువ" అని వ్రాసిరేఅని శంకించగలరు. వారు శెలవిచ్చిన రెండు మాటలూ యథార్థమే. శిష్టా నవగతములైనట్టిన్నీ, మ్లేచ్ఛ ప్రయుక్తములైనట్టిన్నీ "పిక, నేమ" ఇత్యాది వైదిక శబ్దముల అర్థము శాస్త్రమువల్ల కల్పించుకోవలసినదా లేక, మ్లేచ్ఛ పరయోగమును అంగీకరించవలసినదా అని ప్రశ్న వేసుకుని

పక్షుల పెంపకము నేర్చినాను. * " యస్తు అభియుక్తాః శబ్దార్థేషు శిష్టాః ఇతి, మ్లేచ్ఛాస్తే అభియుక్తతరాః పక్షిణాం పోషణే బంధనే చ నిష్ణాతాశ్చ " అని. నాకు శాస్త్రములు రావుగాని చిన్ననాడు బొమ్మలాట నేర్చుకున్నాను.

ఆకాశరామన్న గారి మాటలకు గూఢార్థంకూడా వొకటి వున్నది. స్టెడ్ అను మహాప్రాజ్ఞుడు యీనెల " రివ్యూ ఆఫ్ రివ్యూస్ " అను పత్రికారత్నములో యిప్పటి పార్లమెంటు యెలెక్షనులను గురించి ప్రజలతరపున వ్రాస్తూ హ్విట్టియరుకవి రాసిన రెండు చరణములు ఉదహరించిరి :

† "I set the plain man's common sense against the Pedant's pride."

విద్యలవిషయమై ఆకాశరామన్న గారి అభిప్రాయము లను ముందు విపులముగా వ్యాఖ్యానముచేసి చెప్పెదను. రాస్తే వాగే రాయాలి. వ్యాఖ్యానం చేస్తే నేనే చేయాలి.

మనుష్యుల విద్యలను పోల్చడమేకాకుండా, ఆకాశ రామన్నగారు వైద్యశాస్త్రంలోకూడా ఉద్దండులు. నా అదృష్టం యెట్టిదోగాని నాకు పరిచయం కలిగే మనిషల్లా వేలలో యెన్న తగినవాడై వుంటాడు. కోట్లలో యెన్నతగినవాడై వుంటాడు. ఆకాశరామన్న గారుకూడా యెక్కడో వొకచోట ఆ గణనలో

---

* మాటలను, మాటల అర్థములను శిష్టులు బాగా యెరుగుదురంటివా చెప్పుతాను విను; పిట్టలను పట్టుకోవడము పెంచడము, మ్లేచ్ఛులు మరీబాగా యెరుగుదురు.

† పసువుకున్న మూఢుడిగర్వముకన్న చదువుకోనివారి లోక జ్ఞానము మేలని తాత్పర్యం.

రామలింగనాథుని హాస్యము గుణములు కనిపెట్టుటలో నేను ప్రవీణుడనని నా గర్వం.

చిన్నతనంలో బొమ్మలాట, పెద్దైనందుకు నేత లోకవ్యవహార రంగంలో చిత్రకారిణిలను ఆటాడే మనుష్యులను, పాత్రలను సొగసునే కనిపెట్టడం నాకు అలవాటైనది. సొగసులేని మనిషి వుండడు. స్నేహము, ప్రేమా అనేవి అనాదియైన్ని, యౌవనానికీ నడిగొత్తగా వుంటే రెండు సొగసులను మనసునిండా చిప్పి కాంచితే వింత వింత సొగసులు బయలుదేరుతవి. అసూయ అనే అంధకారంలో అంతా ఏకసలుపే !

అందులో జ్ఞాపకము వుంచుకోతగిన మాట పరీక్షకులు యెన్నికైనమనసే అని నా అభిప్రాయము. అట్టిమాట వ్రాసేను తెలుపును దేనినైనా చూపేమాట్లాడితే అది పరీక్షకుడు మహానుభావుడు కాడా? ఆకాశరామన్నగారు అట్టివారే. వారిమాటలు వినండి:

" నిజముగా మీరు వ్రాసినవారియందు తప్పులేయున్న వచ్చుకుందాము. అట్టి తప్పులను పత్రికాముఖమున ఆంధ్ర మహాజనులయెదుట రసవంతముగా చెప్పవలె. గాని దిక్కుమాలిన హాస్యోక్తులతో ఎదటివారి మనసు నొప్పి గలుగచేయకండి."

ఇప్పటి దేవాసురయుద్ధకాలంలో యీ అమృతమయమైన వాక్కులు సాక్షాత్తూ ఆకాశవాణి వాక్కులు కావా? విని మనమందరమూ బుద్ధి తెచ్చుకోవద్దా? ఆ రసవంతముగా తప్పులు చెప్పుట ఆకాశరామన్నగారియొద్ద నేర్చుకోనవద్దా? మనమంతా అనగా మీరంతా అని అర్థము.

దేవాసురయుద్ధమని యేల అంటిరా ! భారతయుద్ధము పద్ధెనిమిది రోజులలోనూ, రామరావణాయుద్ధము ఇరవై యేడు గాజులలోను చెల్లారెనట. నన్నయ్యను గురించిన యుద్ధమూ, కవుల యుద్ధమూ, యింతటంతట చల్లారేటట్టు కానరాలేదు. ఈ పెబ్బులాడేవారంతా బుద్ధిమంతులూ, ప్రజ్ఞావంతులూ, విద్వాంసులూ అన్నందుకు సందేహము కద్దా ! వీరిలో ప్రసిద్ధి లేని వారెవరు ! మనసు రంజించునట్లు రాయనేరని వారెవరు ! విద్యాబలంలోనూ, బుద్ధిబలంలోనూ ఈషత్తారతమ్యము ఉండును గాక ! అది యెవడు తూచగలడు ! ఒకరికొక విషయము యెక్కువ తెలిసియుండవచ్చును. మరొకరికి మరొక విషయము యెక్కువ తెలిసియుండవచ్చును. విద్య వొకరిసొమ్ము కాదు. అడుగుపెట్టిన చోటల్లా జ్ఞానపు గను లున్నవి. కన్ను తెరిచి చూసేసరికి గనులలో లక్ష్మి పెట్లో వచ్చినిలుస్తుంది. ఇక కవితా శక్తిమాట. మన దిక్కుమాలిన గ్రాంథిక భాషలో పద్యా లల్లడానికి కొండను త్రవ్వి ఆంధ్రగీర్వాణములు అభ్యసించ వలెనుగాని యింగ్లీషు, యింకా మరికొన్ని భాషలలో యీ రట్టులేదే! చచ్చిచెడి ఆంధ్రగీర్వాణములు నేర్చినా, నాలుగడుగుల కొకమాటు కాలు మెల్లపడుతూ వుంటుంది. మరిన్ని యెవరు వ్రాసిన పద్యాలు వాడికే అర్థం కావాలి. కావ్యాలు రాసినవారు పుస్తకములు అచ్చువేసి కట్టలుకట్టి అటకమీద భద్రముచేసి యెలకలపాలు చెయ్యవలె. బంగాళీ లను చూసి మనము నేర్చుకోరాదా !

విద్యావివాదాలలో పెద్దలయెడల కనపరచవలసిన విలువలు, వినయాది గుణములు సిన్నలు మరువరాదు. పెద్దలు

పిన్నలయెడల వాత్సల్యాతి మాపవలెను. ఐకాని కొన్నిపనులు కొంచెం రహస్యంగా పెద్దలనుగూర్చి పిన్నలు, పిన్నలనుగూర్చి పెద్దలు నిరసనగా మాట్లాడటం మానుష్యస్వభావం. అందుచే తే ల్లిమోస కారణాలు భగవంతుడు పెద్దలనూ, పిన్నలను కూడా లోపములు లేకుండా సృజింపకపోయినాడు. అందుచే తోపు భగవంతుడు మంచిచెడ్డలను మున్నే పరిశీలించాలి శక్తి ఆసక్తి ఒకటి పెద్దకీ పిన్నకీకూడా కల్పించాడు. పెద్దలు లోకాలు తినివుండుటను కొంత సహనమును నేర్చుకుంటారు. పిన్నలకు ఆ సహనం వుండదు.

కనుక రహస్యముగా ఆ తప్పులు పలికిన నిరసనవాక్కు— ఒకప్పుడు చెవి సోకెనేని మనసున పెట్టుకపోవడము న్యాయము కాదా? తండ్రి కొడుకును అంటాడు. కొడుకు తండ్రిని అంటాడు. అన్న మంచిమాటలను జ్ఞాపకం వుంచుకొని, నిందలు మరచిపోవలెను. లేకున్న మనిషికి సుఖమేదీ?

ఇన్ని శ్రీరంగనీతులు పలుకుతున్నారుగదా మీ "మాటా మంతీ"మాటేమని అడగగలరు. నా అంత మృదువుగా తప్పులు విజ్ఞాపనచేసేవాడు లేడని నా అభిప్రాయము. కోర్టు వెళ్ళి నేను తప్పులుపట్టలేదు. గ్రామ్యభాష దిక్కుమాలిన స్త్రీ. ఆమెను పండితులు నిష్కారణముగా దూషించి అవ మానించగా కనికరించి ఫీజులేకుండా వకాల్తా పట్టితిని. సమయా సమయములలో ఆమెను అవలంబించినవారే శిష్టజనము కావ్యముకాదంటిని. వకీలుకు యేమన్నా చెల్లుతుందిగాని, అంత అధికారముండే నే నేమంటిని? ఒక్కదూషణవాక్కు పలుకలేదే! నన్ను మృదువుతప్పితినని నిందించుట మొగనికొట్టి మొగసా

తెలిసికొనగోరు చున్నది. ఆకాశరామన్నగారు పేర్కొనినవారలలో శ్రీ బ్రహ్మన్నయ్య, సుబ్బారాయపంతులుగారి యెడల నాకు భక్తి కలదు. శ్రీ లక్ష్మణరావుగారు నాకు ముఖ్యమిత్రులు. వారి విద్యను, దేశాభిమానమును నే నెరిగినట్లు ఆకాశరాములు యెరుగ రేమో! శ్రీ బాలకవిగారు యింకా ముందుకు రావలెనని నిర్వ్యాజమైన ఆసక్తి నాకు కలదుగాని, గ్రంథకర్తలు విమర్శ సమునకు వెరచితే, భాష అభివృద్ధి అగుట యెట్లు?

తలవరివలె ముఖము మాడ్చుకొని పీక ఉత్తరించడము నాకు చేతకాదు!

పిన్నలయెడల వాత్సల్యత మరవరాదు. ఒకానొకప్పుడు కొంచెం రహస్యంగా పెద్దలనుగూర్చి పిన్నలు, పిన్నలనుగూర్చి పెద్దలు నిరసనగా మాట్లాడటం మనుష్యస్వభావం. అందుకు తేటతెల్లమైన కారణము భగవంతుడు పెద్దలనూ, పిన్నలనూ గూడా లోపములు లేకుండా సృష్టించకపోవడమే. అందుకు తోడు భగవంతుడు మంచిచెడ్డలను యెన్నే పనికిమాలిన శక్తి ఆసక్తి ఒకటి పెద్దకీ పిన్నకీగూడా కల్పించాడు. పెద్దలు ఢోకాలు తినివుండుటను కొంత సహనమును నేర్చియుంటారు. పిన్నలకు ఆ సహనం వుండదు.

కనుక రహస్యముగా ఆ తప్పులు పలికిన నిరసనవాక్కు ఒకప్పుడు చెవి సోకెనేని మనసున పెట్టకపోవడము న్యాయము కాదా ? తండ్రి కొడుకును అంటాడు. కొడుకు తండ్రిని అంటాడు. అన్న మంచిమాటలను జ్ఞాపకం వుంచుకొని, నిందలు మరచిపోవలెను. లేకున్న మనిషికి సుఖమేదీ ?

ఇన్ని శ్రీరంగనీతులు పలుకుతున్నారుగదా మీ "మాటా మంతీ"మాటేమని అడగగలరు. నా అంత మృదువుగా తప్పులు విజ్ఞాపనచేసేవాడు లేడని నా అభిప్రాయము. కోరి [illegible] నేను తప్పులుపట్టలేదు. గ్రామ్యభాష దిక్కుమాలిన స్త్రీ. ఆమెను పండితులు నిష్కారణముగా దూషించి అవ[illegible]నించగా కనికరించి ఫీజులేకుండా వకాల్తా పట్టితిని. సమయాసమయములలో ఆమెను అవలంబించినవారే తిట్టడము [illegible]కాదంటిని. వకీలుకు యేమన్నా చెల్లుతుందిగాని, అంత అధికా[illegible] నే నేమంటిని? ఒక్కదూషణవాక్కు పలకలేదే! తన్ను [illegible]తప్పితినని నిందించుట మొగనికొట్టి మొగసా

లెక్కనరీతి నున్నది. ఆకాశరామన్నగారు పేర్కొనినవారలలో శ్రీ బ్రహ్మయ్య, సుబ్బారావుపంతులుగారి యెడల నాకు భక్తి కలదు. శ్రీ లక్ష్మణరావుగారు నాకు ముఖ్యమిత్రులు. వారి విద్యను, దేశాభిమానమును నే నెరిగినట్టు ఆకాశరాములు యెరగరేమో ! శ్రీ బాలకవిగారు యింకా ముందుకు రావలెనని నిర్వ్యాజమైన ఆసక్తి నాకు కలదుగాని, గ్రంథకర్తలు విమర్శనమునకు వెరచితే, భాష అభివృద్ధి అగుట యెట్లు ?

తలవరివలె ముఖము మాడ్చుకొని పీక ఉత్తరించడము నాకు చేతకాదు !

చుట్టుచూపు లేని విద్య

ఈ నెల 2, 5 తేదీలను శ్రీ కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రిలు వారును, శ్రీ [illegible]మళ్ళ రాజగోపాలరావుపంతులు గారును, శ్రీ కోటీశ్వరశర్మగారును శశిలేఖలో ప్రచురించిన జాబులను చదివితిని. శ్రీ బ్రహ్మయ్యశాస్త్రిలు వారి లేఖ ప్రచురితమైనతరువాతనే కోటీశ్వరశర్మగారి లేఖ ప్రచురితమాయెను.

"ప్రమాదో ధీమతామపి" అని శర్మగారు వ్రాసిరి. "ప్రమాదో ధీమతామేవ" అని నేనంటాను. నేలను నడిచేవానికి మీదినుంచి పడడమనేది వుండదు. విపులమైన విచారణచేసి వ్యాసములు రాసేవారి అభిప్రాయములు ఒకప్పుడు తేలిపోవడం సహజము. అట్లు తేలిపోవడంవల్ల ఆ గ్రంథకర్తల ప్రతిష్ఠకు ఒకలోపం లేదు. లోపము లున్నవి యెవరుపడితే వారు పట్టగలరు. అది యొక ప్రజ్ఞ కాదు.

బ్రహ్మయ్యశాస్త్రిలుగారికి 'ఇదమిత్థం' అని శాసించి రాయడం కొంత అలవాటనుకుంటాను. అది వక తప్పుగా నేను యెంచను. "సంశయాత్మా వినశ్యతి" అన్నాడు. తన శక్తియందు తనకు నమ్మకంలేనివాడు గట్టిపని యేదీ చెయ్యలేడు. యేదో వొక త్రోవత్రొక్కినవాడల్లా లోకోపకారి. నిజము తేలుటకు అది వొక సాధనము.

విక్రమార్క "సంవత్" వ్యుత్పత్తినిగురించి యెడతెగని వివాదం ప్రబలియున్న రోజులలో శిల్పకళాకుశలులయిన ఫెర్గ్యుసన్ యేమినిర్ణయముచేసెనంటే, "విక్రమార్క శకారంభ కాలమందు విక్రమార్కుడనే రాజు వుండివుండలేదు. మరి ఆరువందల సంవత్సరముల వెనుకనుండెను. జ్యోతిషముతో సంబంధించిన గణనలకొరకు శకారంభకాలము ఆరువందల యేండ్లు ననుకవి జరిపెను" అని. ఇట్టిసిద్ధాంతము తత్వనిర్ణయము నకు సహకారి అని కీర్తిశేషులైన మాక్సుముల్లరు దొరగారు 'వాటిండియా టీచస్ అజ్' " అను గ్రంథమున మెచ్చి వ్రాసి ఆ సిద్ధాంతము ననుసరించి కొందరు సంస్కృతకవుల కాలమును యేర్పరచిరి. ఇది కాదనువారు క్రీస్తుశకము 544 కు ముందు "సంవత్ " వాడుకొనునటుల రుజువు చూపుదురుకాక ! అనిరి.

అంతట కీల్హారన్, బూలర అను జర్మను పండితులబట్టి నిదర్శనములను చూపిరి. 'వాటిండియా టీచస్' అను గ్రంథము రెండవకూర్పులో మాక్సుముల్లరు దొరగారు తమ వ్యాసమును విసర్జించిరి. అటులనే బ్రహ్మయ్యశాస్త్రిలుగారుకూడా బెజవాడ శాసనము విషయమై తమకు నిజము తెలిసిన వెంటనే సవరణను ప్రచురించిరి. బెజవాడశాసనము ఛందోబద్ధమైతే యేమొచ్చె ? కాకపోతేయేమొచ్చె ? అది యెవరూచెప్పరు. అసలు శాసనమును " అందున్నవి సౌష్ఠవములేని వచనములు " అని బ్రహ్మయ్యశాస్త్రిలుగారున్నా 'యిందలిది భాషకాదు' అని రాజగోపాలరావుగారుచు దించివేసిరి. గ్రాంథికభాష మారుననుమాట నమ్మనివారేమందురో !

ఈనాడు చుట్టుచూపూ వెనకచూపూ లేనివిద్యను విద్యగా పరిగణించరు. చుట్టుచూపు అనగా సరిపోల్చి తారతమ్యము తెలిసి చదువుట. ఒక దేశపుచరిత్ర బాగా తెలియవలెనంటే యితర దేశముల చరిత్రను కూడా నేర్చి చరిత్ర స్వభావమును గుర్తెరగవలె. ఒకభాషను బాగా తెలియవలెనంటే యితరభాషల చరిత్రము కొంత నేర్చి భాషాశాస్త్రము నెరుగవలె. నన్నయనాడు ఆంధ్ర కర్ణాటక భాషలు రెండును నేర్చిన కవులుండిరి. నాడు కన్నడ భాషాజ్ఞానము నెలుతురును తెనుగుపై పరపి క్రొత్తసంగతులు తెలిపినవారు శ్రీ రాజగోపాలరావుగారొక్కరు కనబడుచున్నారు. కాని నేను కర్ణాటక ఛందస్సును చాల కాలముకిందనే యెరిగియుంటిని. కన్నడభాషను నేర్వనివారికూడా కన్నడ ఛందస్సుల సులభముగ గ్రహించుటకు సాధనమున్నది. మంగుళూరు బేసిల్ మిషను ప్రెస్సులో అచ్చుపడిన నాగవర్మ ఛందస్సులో కన్నడ ఛందస్సును గురించిన్నీ కన్నడ కావ్య ప్రపంచమును గురించిన్నీ విపులమైన వ్యాసములు యింగ్లీషున వ్రాయబడి యున్నవి. ప్రతి పద్యముయొక్క లక్షణముకూడా ఆ పుస్తకములో ఇంగ్లీషున తేటతెల్లముగ వ్రాయబడినది. అక్కరల లక్షణము 102; 108 పుటలోనూ, అక్కరికె లక్షణము 109 పుటలోనూ అక్కరలలో వాడబడే గణములలో వివరము అయిదవ అధ్యాయారంభములోనూ యీయబడినవి. నాగవర్మ ఛందస్సున్నూ కర్ణాటకసాహిత్యలక్షణ సంగ్రహమున్నూ కలిపి చెన్నపట్టణము గ్రంథరత్నాకరము ముద్రాక్షరశాలలో అచ్చుపడినవి. ఇందులో యింగ్లీషు లేదు. నెల

తెప్పించెను. గండసనాగవర్మ కృతమైన కర్ణాట భాషాభూషణ మనే వ్యాకరణమును రైస్‌దొరగారు బెంగుళూరు గవర్నమెంట్ ప్రెస్‌లో అచ్చువేసిరి. ఈ వ్యాకరణము సంస్కృత సూత్రములు వృత్తికలిగి యున్నది. గ్రంథము రోమను అక్షరములలోను కన్నడఅక్షరములతోనూ కూడా అచ్చు అయి వున్నది. సంస్కృత మెరిగినవారు యీ వ్యాకరణమును సులభముగా జదువుకోవచ్చును. ఈ పుస్తకములో నాగవర్మను గురించిన్ని కన్నడ కావ్య ప్రపంచమునుగూర్చిన్ని యింగ్లీషు వ్యాసములుకలవు. 6 వ పుటకు యెదురుగనున్న పటములో కన్నడ లిపికి కలిగిన మార్పులు చూపబడినవి. నాలుగు అయిదు కాలములలోని అక్షరములను తైపారువేసి చూసిన యెడల తెనుగునకూడ తలకట్లెట్లు మారినవో తెలియవచ్చును. మైసూరు గవర్నమెంటుప్రెస్‌లో శ్రీ ఆర్. నరసింహాచారిగారు నాగవర్మకృతకావ్యాలోకనమును కర్ణాటక భాషాభూషణమును కలిపి ముద్రించినారు. ఇంగ్లీషున విపులమైన ఉపోద్ఘాతము కలదు. అందులో ఛందోంబుధి వ్రాసిన నాగవర్మా, కావ్యాలోకనాదిగ్రంథములు వ్రాసిన నాగవర్మా భిన్నులని ఋజువు పరిచిరి.

కేశవరాజు రచించిన శబ్దమణి దర్పణమను వ్యాకరణమును మంగుళూరు బేసిల్ మిషన్ ప్రెస్‌లో కిట్టెలు దొరగారు ముద్రించిరి. ఇందు సూత్రములు కన్నడపద్యములుగానున్నవి. సూత్రార్థమింగ్లీషున మార్జినులో నీబడినది. భట్టకలంకదేవుని కర్ణాటకశబ్దానుశాసనము విపులమైన వ్యాకరణము. దీనిని రైస్‌దొరగారు మైసూరుగవర్నమెంటు సెంట్రల్

ప్రెస్‌లో అచ్చువేయించిరి. సంస్కృతమున సూత్రములు, వృత్తి వ్యాఖ్యకూడా కలవు. పుస్తకము రోమనులిపిని కన్నడలిపిని కూడా అచ్చుఅయినది. కర్ణాటకకవిచరిత మొకటి ఆర్. నరసింహాచారిగారు, ఎస్. నరసింహాచారిగారు మైసూర్ వెస్లియన్ మిషన్‌ప్రెస్‌లో అచ్చువేయించిరి. ఇంగ్లీషున ఉపోద్ఘాతము కలదు.

నృపతుంగుని కవిరాజమార్గము కె. పాఠక్‌గారు మైసూరు గవర్నమెంటుప్రెస్‌లో అచ్చువేసిరి. విపులమయిన ఇంగ్లీషు ఉపోద్ఘాతము కలదు. గ్రంథము రోమనులిపిలోకూడా అచ్చువేసి యున్నది. కెటిల్‌దొరగారు కన్నడ, యింగ్లీషు నిఘంటువును రచించిరి.

* కన్నడవ్యాకరణములు

భట్టాకలంకుడు జైనుడు. కర్ణాటక శబ్దానుశాసనమనే గొప్ప కన్నడవ్యాకరణం రాశాడు. 1604 సంవత్సరంలో గ్రంథం పూర్తిఅయినట్లు కనపడుతుంది.

ఈనాటికి నిలిచిన కన్నడవ్యాకరణములలో మొదటివి, రెండవనాగవర్మ రాసిన కర్ణాటకభాషాభూషణము, కావ్యావలోకములో మొదటి అధికరణమును. రెండవ నాగవర్మ పన్నెండవశతాబ్దమధ్యకాలంలో వుండెను. భాషాభూషణము ఆధారంగాచేసుకుని, పదమూడో శతాబ్దంలో కేశిరాజు శబ్దమణిదర్పణం అనే వ్యాకరణం రాశాడు.

డాక్టర్ బర్నెలుఅనే విద్వాంసులు శబ్దమణిదర్పణమును గురించి యిలారాసినారు: "The great and real merit of Sabdamanidarpana is that it bases the rules on independent research and the usage of writers of repute; in this way it is far ahead of the Tamil and Telugu treatise, which are much occupied with vain scholastic disputations".

---

* కన్నడ, తెలుగు వ్యాకరణాలు, భాషాసంబంధాలను గురించి అప్పారావుగారు వ్రాయ తలపెట్టి పూర్తిచేయని వ్యాసం.

శబ్దమణిదర్పణములోని సూత్రాలు ప్రత్యేక స్వతంత్ర పరిశోధనమీదనూ, గొప్ప ప్రాచీనకవుల ప్రయోగాల మీదనూ ఆధారపడి రచింపబడినవి. నిరర్థక పాండిత్య ప్రకర్షకమైన వివాదగ్రస్తవిషయాలతో నిండిన తెలుగు, తమిళ వ్యాకరణాలకంటెు శబ్దమణిదర్పణం ఎంతో ముఖ్యమైనది అని దీని భావం.

భట్టాకలంకుల శబ్దానుశాసనమనే గ్రంథాన్ని మైసూరు ప్రభుత్వమువారు 1890 వ సంవత్సరములో బెంగుళూరులో అచ్చువేయించినారు. ఇప్పుడు ప్రతులు దొరకవు. మైసూరు గవర్నమెంటు లైబ్రరీలోవున్న పుస్తకాన్ని నేను ఎరువు తెచ్చాను. అది తిరిగీ యిచ్చివేయవలసిన కాలం వచ్చినందున అందులోనుంచి తెనుగువారికి తెలియతగిన భాగాలు కొన్ని యెత్తి రాస్తున్నాను. ఈ గ్రంథాన్ని గురించి రైసుదొర యిట్లు రాసినారు:

"It is....not an antique treatise dealing with archaisms and obsolete terms, interesting as a literary monument though of little practical value now, but has the advantage of treating of the whole range of the language down to the modern period and its rules are such as apply to the present time".

ప్రాచీనమైనవీ, యిప్పుడు వాడుకలో లేకుండా నశించినవీ అయిన అనేక శబ్దప్రయోగాలసరళిని తెలిపే వ్యాకరణాలు వున్నాయి. ఇవి ప్రస్తుత కాలానకు ఉపయోగపడక పోయినప్పటికీ ప్రాచీనభాషాప్రయోగ సంప్రదాయాలను గ్రహించడానకు ఉపకరిస్తాయి. అయితే శబ్దానుశాసనమనే

వ్యాకరణం ప్రాచీనమైనది; కాని ప్రాచీనకాలంనుంచీ ఆధునిక కాలంవరకూగల భాషార్ణవాన్ని గురించి ప్రస్తావించే అవకావాన్ని యీశబ్దానుశాసనం కలిగిస్తున్నది. శబ్దానుశాసనం లోని సూత్రాలను ప్రస్తుతకాలానకుకూడా అనువర్తింప జేసుకో వచ్చును అని పై వాక్యాల తాత్పర్యం.

"Some what curious statements are made in works that have come to hand regarding the constituent parts that combine to form Kannada. Thus the unknown author of Subhashita or Neetikanda an old Jain work says :

ఒళుగన్నడ బెళుగన్నడ
తెళుగన్నడ అచ్చగన్నడం సక్కజముం
ఎళగన్నడ హాళగన్నడ
సలెదేశియ కెనెయదుట్టె కన్నడికిళె యోళ్.

"Local (or home) Kannada, white Kannada, clear Kannada, and derivaties from Sanskrit young (or new) Kannada, old Kannada, being combined in the language of the country, is there any equal to Kannada in the world ?"

ఏ అంతర్భాషలవలన కన్నడ మేర్పడినదో వాటిని గురించి తెలుసుకోదగ్గ కొన్ని వింతసంగతులు యిప్పుడు మనకు లభించిన గ్రంథాలలో కనిపిస్తున్నవి. సుభాషిత అనే ప్రాచీన జైన గ్రంథకర్త పేరెవరో తెలియదుకాని, ఆయన యిలా వ్రాస్తున్నారు:

"ఒళు, బెళు, తెళు, అచ్చ, ఎళ, హాళ మొదలైన కన్నడములు దేశభాషలో కలిసిపోయినవి. కన్నడభాషకు

సరితూగగల మరియొక భాష లోకమున కలదా ?" లేదని పై వాక్యముల సారాంశము.

హళగన్నడ మనగా పాత కన్నడమనీ తెళుగన్నడ మనగా తేట అయిన కన్నడమనీ అర్థము.

ఇదేవిధముగ యీ శతాబ్ది ఆరంభమున దేవచంద్రునిచే రాయబడిన "రాజావలి కథె" అను గ్రంథమున యిట్లుకలదు. దేవచంద్రుడు జైనుడు.

హళగన్నడ బెళుగన్నడ
వళగన్నడ పొసతెంబుదుం
తెళుగన్నడ మిశ్రదినిద
నిళెయొళు సత్పురుష రోది కేళ్వుదు సతతం.

This, in which old Kannada, white Kannada, local Kannada, pure Kannada, and that called new, are mingled into clear Kannada, may good men in the world ever read and listen to"

పాతకన్నడము ప్రాదేశిక, కొత్త, కన్నడాదులు తెళుగన్నడభాషలో కలసిపోయినవి. దీనిని లోకములోని మంచి మనుష్యులు సదా చదువుతూ వింటూ వుండెదురుగాక ! అని దీనిభావము.

హళగన్నడ or హళకన్నడ is the early form of the language, Belu Kannada or white Kannada, seems to refer to a belief of the Jains, who attribute substances to sound and say that it is white. Thus Kesiraju in his grammar Sabdamanidarpana has the following :

(1) శబ్దద్రవ్యం జనియిసుగుం శ్వేతం
(2) శబ్దం జనియిసుగుం ధవళవర్ణం అక్షరరూపం

బెళుకన్నడ లేక తెళుకన్నడ అనే దానికి ప్రాచీన రూపం హాళగన్నడము లేదా హాళకన్నడము. శబ్దాన్ని ద్రవ్య రూపముగా జైనులు భావిస్తూ వుండేవారు. మరి కొంతమంది దానిని అక్షరరూపంగా భావించారు. జైనసంబంధమైన శబ్ద ద్రవ్యం శ్వేతరూపంగా పరిగణింప బడినది. మరియొకచోట జైన సంబంధమైన శబ్దము అక్షరరూపముగనూ, ధవళరూపముగనూ తన శబ్దమణిదర్పణములో కేశిరాజు పేర్కొన్నాడు. ధవళ మంటే స్వచ్ఛమైనదని అర్థము.

వళగన్నడ లేదా ఓళదేశకన్నడ, refers to the word called దేశ్య, the native tongue including local peculiarities and dialects. అచ్చగన్నడ is the universal term of pure కన్నడ; తెళుగన్నడ means clear, transparent కన్నడ, and from the same root derived the name Telugu, the other language which has so close an affinity to Kannada and which is written in the same characters."

వళగన్నడము లేదా ఓళదేశ కన్నడ మనేది దేశ్య మనే శబ్దానికి చెందుతున్నది. దేశ్యమనగా మాతృభాష. ఇందులో మాండలిక భేదాలు, భాషలు చేరివున్నవి. శుద్ధకన్నడ మనేదానిని విశాలమైన అర్థంలో అచ్చగన్నడ మందురు. తెళుగన్నడమంటే తేటఅయిన కన్నడమని, పలుచనిదని, సన్ననిదనిఅర్థము. స్ఫటికము వంటి స్పష్టమైన భాష తెళుగన్నడము. తెళుగన్నడమనే పదమునుంచే, మరియొక భాషావాచకమైన "తెలుగు" అనే మాట పుట్టినది. కన్నడమునకును, తెలుగునకును ఎంతో దగ్గర

సంబంధము కలదనీ, తెలుగుఅక్షరములవ్రాత కన్నడలిపిని పోలియుండునవీ రెయిసు దొరగారి వ్యాఖ్యానమునకు అర్థము.

పైది రెయిసు దొరగారి పీఠికలోనిది.

ఈ కిందిది గ్రంథారంభ మంగళ శ్లోకము :

" నమశ్శ్రీవర్ధమానాయ విశ్వవిద్యావభాసినే
సర్వభాషామయీభాషా ప్రవృత్తాయన్ముఖాంబుజాత్ ॥

ఏ వస్తువునుండి అన్ని భాషలకూ సంబంధించినట్టి వంటి భాష కలిగినదో సంపత్తును కలుగచేసే టట్టువంటిన్నీ, అన్ని విద్యల్నీ తెలియచేసేటటువంటిన్నీ ఆ వస్తువుకు ప్రణామములు.

ఈశ్లోకము పైవ్యాఖ్యానంలోని కొంతభాగమిది. శబ్దానుశాసనం హి ప్రస్తుతమ్ । తత్రచ అనుశాసనవిషయభూతాః శబ్దాః కర్ణాటకా ఏవ । తేచసంస్కృతశబ్ద వత్సకలదేశప్రసిద్ధాః సకలశాస్త్రోపయోగితయా సకల మహాజన పరిగ్రాహ్యాశ్చ నభవంతి। భాషావిషయత్వాత్ । భాషాయాం చ పామరాణామే వాధి కారోన పండితానామేతి నైతేనుశాస్యాః । ప్రయోగానర్హత్వాదితి। కేషాంచిత్సంస్కృతాగ్రహాగ్రహాగ్రస్తానాం పండితమ్మన్యానామ్ మనసిప్రఖ్యాతా మన్యథాఖ్యాతిం ప్రత్యాఖ్యాతుమేత దేవవిశేషణ ముపవర్ణి తవాన్ గ్రంథకారః ఇదమత్రాకూతమ్ । యథాసంస్కృతశబ్దాః సాధ్వసాధువివేచన విషయతయానుశాసనార్హాః తథాభాషాశబ్దాః అపి । యదిచామీనానుశాశ్యాః కథంతర్హి భగవద్భాభాషా తన్మయీస్యాత్ । నహ్యపశబ్దమయీసా "

శబ్దమేరీతిగా ఉపయోగింపబడుతున్నదో యిప్పుడు మనం చెప్పుకుందాం. అందులో ముఖ్యంగా యిప్పుడు మనం తెలుసుకోవలసినది కన్నడశబ్దాలు యేలాగున ప్రయోగింపబడు తున్నవనే విషయం. సంస్కృత శబ్దాలు అందరిచేతా పరిగ్రహింప బడుతున్నట్లు, అన్ని చోట్లా ప్రసిద్ధమైనట్లు, అన్ని శాస్త్రాలకు సమన్వయించినట్లు కన్నడశబ్దాలు పరిగణింపబడడంలేదు. ఇక భాషను గురించి ముచ్చటించుకుందాం; జనుల నాడుకలో వుంటున్నది కనక, పండితులకు గ్రంథాలలో వుపయోగార్హమైనది కాదుకనక పండితులకు భాష ఉపయోగపడక జనులకు మాత్రమే మిక్కిలి వుపయోగ పడుతున్నది. అందులోనూ సంస్కృతం తెలియని కొందరు తాము పండితులమనుకుంటూ కొన్ని అనుకూల శబ్దాలను అననుకూలమైనవిగానూ, మరికొన్ని అననుకూల శబ్దాలను అనుకూలమైనవిగానూ పొరపాటు పడుతున్నారు. అటువంటి పండితమ్మన్యులను గురించి మాత్రమే మేమిక్కడ ప్రస్తావిస్తున్నాము. సంస్కృతశబ్దాలను అవసరానవసరాలనుబట్టి యెలాగున ప్రయోగించుకుంటున్నామో అలాగునే యీ భాషాపదాలుకూడా వుపయోగించుకోవచ్చును. అన్నివిధాలా యీ భాషాశబ్దాలకు సంస్కృతంతో సంబంధ మున్నది కనక యివి సర్వదా ప్రయోగార్హములే. వీటిని అపశబ్దాలని యెంతమాత్రం పేర్కొనడానకు వీలులేదు. ఇది వ్యాఖ్యానం.

పై వ్యాఖ్యానమును మన తెనుగుభాషా పదాలకుకూడా అనువర్తింప చేసుకోనవచ్చును.

ఆంధ్రకవితా పిత

'ధరణి వసంకె, ధూళిదన్నిన భానుని గానరాదు.

'కాటమరాజుకు కష్టంబోడె'

"నన్నయభట్టు ప్రథమాంధ్రకవియేనా ?" అని ప్రశ్న వేసుకుని మా మిత్రులు శ్రీ లక్ష్మణరావుగారు రెండు వ్యాసములు వ్రాసిరి. చదివి సంతోషించినాను. ఇంకప్పుడు నేనుకూడా నన్నయ్యను గురించి విపులముగా వ్రాయదలచి యుంటిని. మా మిత్రులు శ్రీ జయంతి రామయ్యపంతులుగారు కూడా రాయదలచిరని విని, ఆగితిని. వారే రాసినచో, యితరులకు వ్రాయవలసినది ఆట్టే మిగిలియుండదని నా నమ్మకము.

కాని ఢంకాదెబ్బ విన్నతరవాత యుద్ధంలో జొరక నిల్వడం కష్టం! ఫలితము రెండుతెగలవారివల్లనూ దెబ్బలు తినడమే కావచ్చును. అదీ ఒక ముచ్చటే!

లోకం పుట్టినదగ్గరనుంచీ, లోకులు ప్రాణంపెట్టి దెబ్బలాడే అన్ని వివాదాంశములూ, కొంచెం నిదానించిచూస్తే 'అవునూ, కాదూ, కూడా' అని తేలుతవి. ఈ రహస్యమును మా మిత్రులు లక్ష్మణరావుగారు గ్రహించి నన్నయవాదానికి

తగిలించినారు. ఇట్టి తీర్పులలో తేటతెల్లమైన మెరుగొకటి కలదు. నిజం యెటుప్రక్కను వున్నా మన ప్రక్కనకూడా వుండకతీరదు. మా మిత్రుల అభిప్రాయముతో నేను పూర్ణముగా యేకీభవింతును. గాని వొకరుఅన్నమాటే మనంకూడా అనడం సొగసుకాదని తోచి, క్రొత్తమాట యేమైనా అందామని విశ్వప్రయత్నం చెయ్యగా, ఒకటి దైవవశాత్తు స్ఫురించింది.

అది యేమనగా, "నన్నయ ప్రథమాంధ్రకవి అవునన్న మాటా, కాదు. కాదన్నమాటా, కాదు." ఇదీకాక, అదీ కాకపోతే, అయినమాటేది ? ఏదో చెవియొగ్గి వినండి. "మనకు తెలియదన్నమాట!" దేనికైనా సందేహంవుండవచ్చుగాని, దీనికి సందేహం వుండబోదు. ఈమాత్రమైనా తెలియడమన్నది సామాన్యమైన మాటకాదు. వెనుకటికి గ్రీకులలో సోక్రెటీసనే పండితాగ్రేసరుడు వుండేవాడు. అతనికడకు పోయి మనబోట్లడిగిరట : "ఏమయ్యా! లోకానికల్లా నీవే మహాజ్ఞానివని ఒక దేవతచెప్పినది. మాకన్న తెలిసిన దేమిటి?" సోక్రటీసనెనట : "నాకు యేమీ తెలియదు. ఆ సంగతిమట్టుకు నాకు తెలుసును. మీకైతేనో, ఆ తెలియదన్నమాటా తెలియదు. అదే, నా ఆధిక్యత కావచ్చును." ప్రథమంలో తీర్పుచెప్పి వేశాం గనుక, యిక ఆ తీర్పు నిలబెట్టుకోవడమునకు తగిన యుక్తులు కల్పించుకుందాము.

ప్రపంచము యే రీతినివున్నా ఆరీతినే అది వుండడమునకు మనము వడబడ వలసివచ్చిందిగదా అని లోకంలో పుట్టిన పండిత పామరులు ప్రతివారికీ, ఒకప్పుడైనా విచారం పొడమక మానదు. "ఇది యిలావుంటే బాగుండును" అని

మనకు తోచినప్పుడల్లా, లోకంయొక్క స్థితిలో సంతుష్టి లేక దానిని మరమ్మతు చేయుడపు వూహ మనకు కలిగినదనే అర్థము. మాటలన్నవి ప్రపంచములోనివేగనుక, సృష్టి యావత్తువలెనే అవికూడా లోకములతో కూడియుంటవి.

ప్రాయేణ సామగ్ర్యవిధౌ గుణానాం
పరాఙ్ముఖీ విశ్వసృజః ప్రవృత్తిః ॥

విద్వాంసుల జుత్తులు తెగిపోవడము, యీ శబ్దమువల్లనే. రామన్నగారు ఒకమాటకు, ఒక అర్థంచేసి, ఉపన్యాసం ఆరంభిస్తారు. ఆ అర్థంలో నాలుగు వాక్యాలు నడచిన తరువాత, అయిదో వాక్యంలో మరో అర్థం అందుకుంటారు. మరి పది పంక్తులైన వెనుక మరియొక అర్థాన్ని దాటుతారు. అలా కోతి, చెట్టుమీదనుంచి చెట్టుమీదికి దాటునట్టు, అర్థంమీద నుంచి అర్థంమీదికి దాటి, తుదకు సిద్ధాంతం చేసేవేళకు "మొదటినుంచీ, యీ చెట్టుమీదే ఉన్నామయా!" అంటారు. కృష్ణయ్యగారు; ఆ అర్థాలలో వొక అర్థం తీసుకొని పచ్చడి చేసి విడిచిపెడతారు. తరువాత, ఆ వాదములో జొరబడే పెద్ద, పిన్నలు తలొక అర్థం లాగుతారు. తుదకు అర్థం అనర్థమవుతుంది. ఇది లోకపాటి.

నేను లోకంలోవాడనే అవుటను దాట్లు వెయ్యడంలో ప్రవీణుడనే. మీరంతా వున్నారు కనుక, అట్లా దాట్లు వేసేటప్పుడల్లా హుంకారం చెయ్యండి. ఈ కట్టుదిట్టంతో చర్చ వుపక్రమిస్తాం.

కవి అనగా యెవరు? ఒక అర్థము ఒప్పో, తప్పో నాలుగు పదాలు అల్లినవాడల్లా కవియే అని. "ఈ అర్థమున

నన్నయ్యే ప్రథమాంధ్రకవి కాదనుకుంటాను. కిందటి సంవత్సరము మా మిత్రులు కృష్ణశాస్త్రిగారు వ్రాసిన శాసన పరిశోధన రిపోర్టులో 3, 81, 82 వ పేజీలలో వుదాహరించబడిన యుద్ధమల్లుని శాసనము, మా మిత్రులు వ్రాసియున్నట్టు ఛందోబద్ధముగానే వున్నది.

స్వస్తినృపాంకుశాత్యస్తసత్సల సత్యత్రినేత్ర
విస్తర శ్రీయుద్ధమల్లుణ్డ నవద్యవిఖ్యాతకీర్తి
ప్రస్తుత రాజాశ్రయుణ్డు త్రిభువనాభరణుణ్డు సకల
వస్తుసమేతుణ్డు రాజసల్కిభూవల్లభుణ్డర్థిన్।

ఇది మొదటి పద్యము మధ్యాక్కర. నన్నయ అక్కరలందువలెనే, దీని యతి అయిదవగణమున నిలిచినది. ప్రతి అర్థము చరణమునను, మూడవగణమున బ్రహ్మగణము అనగా సూర్యగణముగాని, సగణ, గగములుగాని అయివుంటుంది.

బెజవాడలోని యుద్ధమల్లుని శాసనము రాజరాజ నరేంద్రునికన్న చాలా ప్రాచీనమనే నా అభిప్రాయము. లిపినిబట్టి అలా అనక తీరదేమో అనుకుంటాను. 1893 సంవత్సరములో గవర్నమెంటు యెపిగ్రాఫిక్ డిపార్టుమెంటువారు యీ రాతిపైని కాగితము వత్తి అచ్చుతీసిరి. దానిని ఆ దరిమిలాను మా మిత్రులు శ్రీ గిడుగు వెంకటరామమూర్తిగారితో కలిసి పరిశీలించియుంటిని. తరువాత అ శాసనపురాతిని కూడా చూచితిని.

యెపిగ్రాఫిస్టుగారి 1893 సంవత్సరపురిపోర్టులో 12 వ పుటలో యీ శాసనముగూర్చి యిట్లు వ్రాయబడియున్నది:

"తెనుగు చాలా ప్రాచీనమైన అక్షరములలో నున్నది. గాని తాతమల్లపరాజని వున్నది."

ఆసంవత్సర మెత్తిన శాసనపు అచ్చుకాగితము పైవిలియ కాగా యిప్పటి యెపిగ్రాఫిస్టులును నా మిత్రులును అగు శ్రీ కృష్ణశాస్త్రిగారు కిందటి సంవత్సరం తిరిగి ఒక అచ్చు యెత్తిరి. 2వ పేజీలో దానినిగూర్చి "ఆ ప్రాంతమునందువున్న మిగుల ప్రాచీనమైన తెలుగుభాషలో వ్రాయబడిన శిలా శాసనములలో వొకటి" 82వ పుటలో "శాసనము అందిందుగా క్రీస్తుశకము తొమ్మిదవ శతాబ్దమునాటి దని చెప్ప వచ్చును."

ఇలియటుదొర తెనుగుశాసనములలో యీశాసనమును గూర్చి యిట్లు వ్రాయబడినది. "గర్భాలయమునకు తూర్పున నందిమంటపమునకు వుత్తరముగా వున్న తూముమీద అడ్డుగా వేసియున్న రాయిమీద శాసనము. ఈ రాతి పలకను తెలియని అక్షరము లున్నవి."

ఇలియటు దొరగారు నియోగించిన పండితులు పదకొండవ, పన్నెండవ శతాబ్దముల శాసనము లెన్నో సులభముగా భేదించిరి. ఈ శాసనమును భేదించలేకపోయిరి.

కృష్ణశాస్త్రిగారి కోరికపైని యీ శాసనపురాయి బెజవాడ మ్యూజియములో భద్రపరచబడి అందరూ చూచుటకు అనువైయున్నది, అందలి అక్షరములను పదకొండు, పన్నెండవ శతాబ్దముల లిపులతో సరిచూసిన అవి పాతవని చూచినంతనే తెలియును. ఆ శాసనపు లిపిని పరీక్షించగోరిన వారికి బూలర్ దొరగారి ఇండియన్ పెలియాగ్రఫీయున్నూ,

బర్నెల్ దొరగారి సౌతిండియన్ పెలియోగ్రఫీయున్నూ సహాయ పడును. మొదటి పుస్తకములోని పటములు జర్మను ప్రతిలోనే గాని యింగ్లీషు ప్రతిలో లేవు. ఆ పటములలో 8 వ పటము నాలుగు, అయిదు, ఆరు కాలములలో తూర్పుచాళుక్య లిపు లీయబడినవి. అందులో అయిదవ కాలములోని లిపి రెండవ అమ్మరాజు (A. D. 947–970) శాసనమునుండి యెత్తబడినది.

ఈ రెండులిపులకును చాలభేదము వుండబట్టి బూలరు దొరగారు అమ్మరాజ శాసనలిపికి, మధ్యకాలపు లిపి అనిన్నీ, రాజరాజు కాలపు లిపికి పాతకన్నడలిపి అనిన్నీ పేరుపెట్టిరి. ఈ పాతకన్నడలిపి అన్నదానికీ, బర్నలుదొరగారు మారుదలపు లిపి (ట్రాన్సిషనల్) అని పేరిడిరి. ఈ పదకొండవ శతాబ్దపు వేంగీదేశపు శాసనములలో మొదట బయలువెడలినది.

అమ్మరాజునాటి లిపులకును, రాజరాజునాటి లిపులకును గొప్ప భేదమొకటి యేమనగా అమ్మరాజులనాటి లిపిలోని అక్షరములు తలకట్టు సూక్ష్మముగా కోణంవలె నుండును. రాజరాజునాడు కొమ్ములవలె తలకట్లులేచి కోణము తేరినవి. రెండవ అమ్మరాజు శాసనములపటము యిండియను యాంటిక్వేరీ 12, 13 సంపుటములలోనూ, బటర్వర్తు నెల్లూరు శాసనము మొదటసంపుటి 164 పుటలోనూ యీయబడినవి. వీటిలిపిని కోరుమల్లి శాసనపు లిపితో సరిజూసి, ఆపైని యుద్ధమల్లుని బెజవాడ శాసనపు లిపిని పరీక్షించినయెడల, అది రాజరాజు నాటికి ప్రాచీనమని స్పష్టపడగలదు. ఎపిగ్రాఫికా ఇండికా 5 వ సంపుటములో 118 పుట వెనుక ఆ తూర్పుచాళుక్య

శాసనముల పటము లీయబడినవి. వాటివలిపులు తోచుచున్నవి, పది శతాబ్దములనాటివి.

బూలర్ ఇండియన్ పెలియోగ్రఫిక యాంగ్లిషు తర్జుమా బొంబాయిలో యెడ్యుకేషనల్ సొసయిటీ ప్రెస్ లో దొరుకును.

"శాసనమునందున్న పురుషులనుబట్టి, కాలమునుబట్టి తెలిసికొందుమనిన నట్లగుచో నీ శాసనము రాజరాజనరేంద్రు నకు తరువాత వ్రాయబడినట్లు తోచుచున్నది. గాని పూర్వము నందు వ్రాయబడినట్లు తోచుటలేదు. శ్రీయుత అప్పారావు పంతులువారీ శాసనము రాజరాజ నరేంద్రునకు పూర్వము దని వ్రాయించిరి. కాని వారు వ్రాసినదానితో నే నేకీభవింప జాలను" అని బ్రహ్మయ్యశాస్త్రిలుగారు వ్రాసిరి.

ఇట్టి అభిప్రాయమునకు శ్రీ శాస్త్రిలువారు చెప్పిన యుక్తులు యివి అని అనుకుంటాను: (అ) బెజవాడ శాస నములో శాసనకర్తపేరు మల్లుడు, యుద్ధమల్లుడు అనికూడా వున్నది. తాతపేరు మల్లపుడు. ఇట్టి లక్షణములుగల (యుద్ధ) మల్లుడు రాజనరేంద్రునకు పూర్వమునందు లేడు. (ఆ) ఈ శాస నమున పేర్కొనబడిన యుద్ధమల్లుడు తూర్పుచాళుక్యుడని వ్రాయబడియుండలేదు. (ఇ) రాజరాజనరేంద్రున కిటీవల మల్లపుదేవుని మనుమడైన మల్లరెడ్డొకడు కాన్పించుచున్నాడు. ఇతడు క్రీస్తుశకము 1202 లో పరిపాలనము చేసినాడు.

బెజవాడశాసనపు యుద్ధమల్లుడు క్రీస్తుశకము 927 నుండి 934 వరకూ తూర్పుచాళుక్యులసింహాసనమెక్కి పాలించిన యుద్ధమల్లుడయై వుండునని నా అభిప్రాయము.

శాస్త్రులవారు పేర్కొనిన మల్లపుదేవుని శాసనము క్రీస్తుశకము 1202 నాటిది. ఆ సంవత్సరమున ఆరాజు పిఠాపురమున పట్టాభిషిక్తుడాయెను. ఈ శాసనము యెపిగ్రాఫికా ఇండికాలో 11 వ సంపుటములో 231 పుటను ప్రచురింపబడినది. పటము ఆరవ సంపుటము 270 పుటను కలదు. ఈ శాసనపు లిపి బెజవాడ శాసనపు లిపితో చేర్చిచూచిన వెంటనే దీని క్రొత్త బయలుపడును. గాన నీమల్లపను గూర్చి చర్చించుట అనవసరము. అయినను పిఠాపురపుశాసనపు తెలుగుభాగము మొదటను, మల్లప పేరిట్లే నీ బడినది. 80 పంక్తి "స్వస్తి శ్రీ సర్వలోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజులైన మల్లపదేవ చక్రవర్తి" బెజవాడ శాసనములో యీరీతిని లేదు.

బెజవాడ శాసనములో యుద్ధమల్లునిగూర్చి "రాజ్య పట్టంబుగట్టినపతి" అని వ్రాసియున్నది. "బాడబు మహారాజాధిరాజ"ని గుంటూరు శాసనమున నున్నది. యుద్ధమల్లుడును, అతనిసంతతి వారు తామే పూర్వచాళుక్యరాజ్యమునకు హక్కుదార్లమను వాదమున నిలిచియుందురు. "రాజసల్కిభూవల్లభుండ"ను చోట "సల్కి" అనుమాట "చాళుక్య" అనుమాటకు దేశ్యము. ప్రాచీనమగు శివానందయోగీశ్వరుని మరాఠీవంశావళియను గ్రంథములో "చాళ్కి" అనుపేరు "చలకియా" "సాళోంగే" రూపములుగాకూడ నీయబడినది. కవిరాజ మార్గము ఉపోద్ఘాతం 8 వ పుట చూడుడు. చాళుక్య అను మాటకుగల రూపములను గురించి ఫ్లీట్ "డైనాస్టీస్ ఆఫ్ ది కేనరీస్ డిస్ట్రిక్ట్సు యిన్ బొంబే" గజిట్ వాల్యూం 1 పార్టు 2 పేజీలు 336, 337 లను చూడుడు.

"చాళుక్యల్" అను రూపము కుబ్జవిష్ణువర్ధనుని సతారా శాసనములో నున్నది. ఇలియటు దొరగారు సంపాదించిన శాసనములవల్ల వేంగిగొంకరాజను నతడు యుద్ధమల్లునివంశము వాడయినట్లు కానవచ్చుచున్నది. నా ప్రతి శుద్ధమైనది కాదు. శాసనపు రాతిలో కొంతముక్క కూడా విరిగిపోయినట్లు తెలియు చున్నది. అసలుశాసనమును చూడడము ఆవశ్యకము. ఇలియటు దొరగారి ప్రతిలోని పంక్తులు కొన్ని యీ క్రింద ఉదహరించెదను:

"సదరుజిల్లా రావిమట్ల గ్రామంలో వూరికి పడమర వయిపున తాడిమళ్ళ ప్రకాశనాయుడుగారి లోగిలి ప్రహరీ గోడకు ఉత్తరభాగమున పడివున్న నల్లరాతిమీద లిపి."

పయి పలకవ్రాత యీ రాయివరస కొంత విరిగిపోయి నది. అందుచేత రాతకూడా కొంతపోయినది:

"...పుత్రస్తస్య త్రినేత్రప్రభు...
రాజేత్యన్వర్థ సంజ్ఞః కుముద
వనహిత(శ్రీ)...వతంసః...
...వేంగి గొంకేశనామా...
యుద్ధమల్ల నృప వంశాంభోధిసం
త్ర స్యతస్యాప్త...సహా
గతమహా మమాత్యాశ్చ సేనాపతిః
యశ్చాసౌ గుడియూరిపూ
ర్వకబహు గ్రామాధినాథః"..

"స్వస్తిశక వర్షంబులు 1100 అగు నేటి ఉత్తరాయణ నిమిత్తంబున గుడియూరి పెన్నపరెడ్డి కొడుకు దండనాయక

మల్లిరెడ్డి దన్నేలిన శ్రీ మన్మహామండలేశ్వర వేంగి గోంక రాజునకు ధర్మముగా మాద్యపల్లి శకటేశ్వర మహాదేవర గుడియును మంటపము గోపురప్రాకారపరివారసహితముగా దను యెత్తించి దేవరకు సాలునకు మానులకు నిబంధన నైవేద్యములకు..."

ఇలియటుదొరవారి శాసనములోనే మరివక శాసనము కలదు. అది యిట్లున్నది: "బందరు జిల్లాలోని గణపవరం గ్రామములో గ్రామానకుతూర్పున సువర్ణగుండం దక్షిణాపు వైపున వేంచేసియున్న శ్రీ సువర్ణేశ్వరస్వాములవారి దేవాలయం ముఖమంటపంలో వాయువ్యమూల స్తంభం పడమర నైపు పలకమీద శాసనము. "స్వస్తి సమధిగత పంచమహాశబ్ద మహామండలేశ్వర...పురనరాధీశ్వర, మానవ్యసగోత్ర హారీతిప్రవత సోమవంశార్ణవచంద్ర, సత్యహరిశ్చంద్ర, దళితరిపుదర రాజకందర్ప. యుద్ధమల్లవంశసముద్ధరణ, భయలోభ...హార్ణ పట్నహ్రసావనీనాయక, వయిరి భయదాయక శ్రీ మల్లేశ్వర మహాదేవదివ్య శ్రీపాదపద్మారాధక పరబలసాధక నామాది సమస్తప్రశస్తిసహితము శ్రీమాన్ మహామండలేశ్వర వేంగి మల్లి దేవరాజు కొడుకు గోకరాజులు శకవర్షంబులు 1066 అగు నేటి ఆషాఢకృష్ణ ఏకాదశియు బుధవారమునాడు దక్షిణాయిన ...తినిమిత్తంన శ్రీ మహాపదానీపురమున శ్రీ సర్వేశ్వర మహాదేవరకు నఖండవర్తిదీపమునకు నిచ్చిన సురభులు 30. దీనింజేకొని తోకలకొండబోయిండు పుత్రానుపౌత్రికముగా సాగనీయంబెట్టి నిత్యం మానెడు నెయ్యి: నడువంగలవాడు. శ్రీ వేంగి సాకాచారి లిఖిత."

పై శాసనములలో గణపవరం శాసనమున సూయల్ దొరగారి జాబితాలలో ఒకటవసంపుటి 39 వ పేజీలో ఉదహరింపబడియున్నది. శకము 1096 గా నీబడినది. ఇలియట్టు దొరగారివి సూయల్ దొరగారివి సరియైన ప్రతులు కాకపోవడం చేత లేఖకులు ఒక అంకెనే 6 గాను 9 గానూ చదివియుందురు. ఇట్టి శాసనములున్నవని తెలుపుటకంటె వీటి ప్రయోజనము వుండబోదు. చాళుక్యయుద్ధమల్లుని సంతతివారు కృష్ణాజిల్లాలో సామంతప్రభువులుగా వుండిరనుటకు యీ నిదర్శనములు చాలు ననుకుంటాను.

ఇతర స్థలములలో కూడా యీవంశమువారి శాసనములు కలవు. బెజవాడలోనే వేంగిగొంకరాజు కొమారుడున్ను మల్లపరాజు మనుమడున్ను అయిన మహాదేవరాజు శాసనములు రెండుకలవు. 1893 సం॥ యెపిగ్రాఫిస్టుగారి రిపోర్టును 11 వ పుట చూడుడు. ఒక శాసనపుకాలము 1062 శాలివాహనశకము.

బెజవాడ శాసనపు యుద్ధమల్లుడు చాళుక్య వంశములోని వాడన్నమాట బెజవాడ శాసనములోనే చెప్పబడియున్నది. ఆరవ పంక్తిలో "రాజసల్కి-భూవల్లభుండు" అని వున్నది. "సల్కి" అనగా చాళుక్య. రెండవ పులికేశియొక్క హైదరాబాదు శాసనములో "చిలిక్య" అనే రూప మున్నది. చాళుక్యుల యింటిపేరు అనేక రూపములుగా వుండెను. శ్రీ గౌరీశంకరు ఓఝాగారి సోలంకేయులచరిత్రకూడా చూడుడు.

యుద్ధమల్లునికథ యించుక ముచ్చటింతును. హియంత సాంగుడను చీనాదేశపు బౌద్ధపండితుడు యేడవ శతాబ్దారంభమందు మన దేశమునకు వచ్చెను. అప్పుడు దక్షను దేశమును

చాళుక్యరాజగు రెండవ పులికేసి సత్యాశ్రయుడు పాలించు చుండెను. అతను ఆంధ్ర దేశమును జయించినట్లు అయిహోళి శాసనమందు చెప్పబడినది. ఈ శాసనకర్త రవికీర్తి అనే జయనుడు. సంస్కృత కవిత్వమందు అభిరుచికలవారి శాసనమును చదవవలెను. సత్యాశ్రయుని తమ్ముడు కుబ్జవిష్ణువర్ధనుడు తూర్పుచాళుక్యశాఖకు మూలపురుషుడు. ఇతని సంతతిలో విష్ణువర్ధను డనెడిరాజు క్రీస్తుశకము 843-844లలో పద్దెనిమిది మాసములు రాజ్యము చేసెను. విష్ణువర్ధనునికి ముగ్గురు కొడుకులు. జ్యేష్ఠుడగు గుణక విజయాదిత్యుడు 844 నుండి 888 వరకు 44 సంవత్సరములు పాలించి సంతానములేకుండా గతించినట్లు కనబడును.

అతని తమ్ములు మొదటి విక్రమాదిత్యుడు, మొదటి యుద్ధమల్లుడు. ఉభయులకూ సంతతి కలిగియుండెను. ఇక జట్టీలకు కొదవేమిటి ?

గుణకుడు గతించగానే విక్రమాదిత్యుని మొదటి కొడుకగు చాళుక్యభీముడు రాజ్యమునకు వచ్చెను. ఇతనికి దాయాదులవల్ల చిక్కులు కలిగినట్లు శాసనములవల్ల కనబడును. ఇతని కాలానకు పశ్చిమ చాళుక్య రాజ్యము అంతరించి, మన్యఖేట రాష్ట్రకూటరాజులకు చేరినది. పశ్చిమ దేశం యేలే యీ రాష్ట్రకూటులకున్నూ, తూర్పు చాళుక్యులకున్నూ అనుశ్రుతమైన వైరమున్నట్లు కానవచ్చుచున్నది. పూర్వచాళుక్యరాజుల దాయాదులను కొందరిని వెనకవేసుకొని యీ రాష్ట్రకూటరాజులు వేగిదేశముపై దండెత్తి వచ్చుచుండిరి. మొదటిభీముడు రాష్ట్రకూటరాజగు రెండవ

కృష్ణునితోనో తన దాయాదులతోనో యుద్ధముచేసి జయించి నట్లు నాకు దొరకిన కళింకోట శాసనములో వ్రాయబడినది. ఈ దాయాదులలో భీమునికి పినతండ్రి అయిన యుద్ధమల్లుడు గాని అతని కుమారుడు తాడపుడుగాని వుండివుండవచ్చును. ఇది వూహ. భీముడు 888 నుంచి 919 వరకూ 30 సంవత్సరములు పాలించెను. ఇతని అనంతరము ఇతని పెద్దకొడుకు కొల్లభిగండ విజయాదిత్యుడు ఆరు మాసములేలెను. తదనంతర మతని పెద్దకుమారుడు మొదటిఅమ్మరాజు 925 వరకు ఏడేళ్లేలెను. ఇతని కుమారుడు బాలుడైన బేతవిజయాదిత్యుడు పదిహేను రోజులు ఏలెను. ఇతనిని కంఠికావిజయాదిత్యుడందురు.

ఈ ప్రకారము మొదటిభీముడి సంతతిలో అతని మునిమునిమనమడివరకూ రాజ్యము వచ్చెను. అంతట భీముడి పినతండ్రియు మొదటియుద్ధమల్లుని కొడుకును అగు తాళపరాజు బాలుడగు కంఠికావిజయాదిత్యుని తొలగించి రాజ్యమాక్రమించుకొని ఒక్క నెల రోజులు యేలెను. మొదటి భీముని పెద్దకొడుకగు కొల్లభిగండ విజయాదిత్యుని సంతతివారు రాజ్యభ్రష్టులై యేమీ చెయ్యజాలక ఊరకుండిరిగాని, భీముని రెండవకుమారుడైన రెండవ విక్రమాదిత్యుడు తాళపరాజును చంపి, రాజ్యమాక్రమించి, పదకొండు మాసములు రాజ్యము చేసెను. అంతట రాజ్యభ్రష్టుడైన బేతవిజయాదిత్యుని తమ్ముడొకడు, మూడవ భీముడనువాడు, తన పినతాత అగు రెండవ విక్రమాదిత్యుని జయించి ఎనిమిదిమాసములు రాజ్యము చేసెను. ఆ వెనుక యీ మూడవ భీముని కొట్టి తాళపరాజు

కుమారుడగు రెండవ యుద్ధమల్లుడు రాజ్యమును ఆక్రమించుకొని 927 నుండి 934 వరకు యేడేండ్లు యేలెను.

ఇది బీరకాయపీచు. ఈ యుద్ధమల్లుడే బెజవాడ శాసనపు యుద్ధమల్లుడు కావచ్చునని నా అభిప్రాయము. ఇతనికి దాయాదులు మనకు తెలిసినవారు ముగ్గురు: మొదటిభీముని మనుమడు రాజ్యభ్రష్టుడైన బేత లేక కంఠికావిజయాదిత్యుడు; పదకొండు మాసములు రాజ్యముచేసి తాళపరాజువలన తొలగింపబడిన విజయాదిత్యుని పినతాత రెండవవిక్రమాదిత్యుడు; కంఠికా బేతవిజయాదిత్యుని పినతండ్రియగు రెండవభీమరాజు.

క్రీస్తుశకము 934 లో యీ మూడవ దాయాదియగు రెండవభీముడు యుద్ధమల్లుని జయించి దేశమునుండి వెడలగొట్టినట్లు శాసనములవల్ల కనబడును. ఎపిగ్రాఫికా ఇండికా వాల్యూం 7 పేజీ 181; వాల్యూం 9 పేజీ 49; నెల్లూరు ఇన్స్క్రిప్షన్సువాల్యూం 1, పేజీలు 170, 171 ల వలన యీ విషయము తెలియుచున్నది.

రెండవ భీమునకు రాజ్యము సులభముగా సంప్రాప్తము కాలేదు. అతని శత్రువులకు రాష్ట్రకూటరాజగు నాలుగవ గోవిందుడు తోడ్పడెను. రాజ్యకాంక్షులై పోరిన దాయాదులలో యుద్ధమల్లుడు కంఠికావిజయాదిత్యుడును జేరి యుండిరి. ఇతరశత్రువులు యవరనిన, రాజమయ్య; ధళిగ తాతబిక్కి; బిజ్జి; అయ్యప; లోవబిక్కి. వీరిలో తాతబిక్కి బేతవిజయాదిత్యుని పినతాత అయిన విక్రమాదిత్యుడని నేను పోల్చినాను. ఒక శాసనములో ఇతనిపేరు తాత బిక్క్యన అని వున్నది.

పశ్చిమ చాళుక్యరాజగు ఆరవ విక్రమార్కుని శాసనములలో విక్కలన్ అనుటకలదు.

కంఠికావిజయాదిత్యుని, యుద్ధమల్లుని, రెండవభీముడు దేశమునుండి తొలగించెనంటిమి. ఈ కంఠికవిజయాదిత్యుని సంతతి తూర్పునచేరి, గాంగులతో సంబంధములుచేసి, తిరిగీ కొంతకాలమునకు తలయెత్తినట్లు కనపడును. అటువలెనే యుద్ధమల్లుని సంతతి కృష్ణాజిల్లాప్రాంతమందు రాష్ట్రకూటుల సహాయమువలన కొంతరాజ్యము కల్పించుకొని కొంత కాలము మన్నినట్లు కనపడును. ఇందుకు ఆధారము యెపిగ్రాఫిస్టుగారి 1909 సంవత్సరపు రిపోర్టులో చెప్పబడిన గుంటూరు శాసనము 109; 110 పేజీలు.

శాసనకర్త విష్ణువర్ధనతాళరాజు. ఇతనివంశము పూర్వ చాళుక్యవంశము. ఇతను పైనచెప్పిన పూర్వచాళుక్య రాజగు తాళపరాజు సంతతిలోనివాడు. ఈ శాసనములో మొదటి తాళపరాజు మొదటిభీముని తమ్ముడని వ్రాయబడియున్నది. పిన తండ్రి పెత్తండ్రి బిడ్డలను, అన్నదమ్ములను వాడుక మనదేశ మున నున్నది. మొదటితాళప కుమారుడు యుద్ధమల్లుడు. ఇతనికి యిద్దరు కుమాళ్ళు. మహారాజాధిరాజ పరమేశ్వర బాడబరాజు; విష్ణువర్ధనతాళరాజు.

గుంటూరు ప్రాంతమందు రెండవ యుద్ధమల్లుని సంతతి వారు రాజ్యముచేసి యున్నప్పుడు ఆకాలపు లిపినవున్న బెజ వాడ శాసనములోని యుద్ధమల్లుడు పూర్వచాళుక్యులలోని యుద్ధమల్లుడయి వుండడనుటకు కారణములు నాకు కాన రాలేదు.

ఇక పేసులకా? యుద్ధమల్లుడను పేరు "మల్ల, మల్లప" అనియు, తాళరాజను పేరు, "తాహ, తాళప, తాలప, తాల, తాడప" అనియు పై శాసనములలో కానవచ్చుచున్నది. నేను పైనుదహరించిన శాసనములే ప్రమాణము.

చాళుక్యరాజులందు గల యుద్ధ (ఆహవ) మల్లులలో రాజనరేంద్రునకుతరువాత వారుకూడగలరు అని శ్రీ బ్రహ్మయ్యశాస్త్రిలువారు వ్రాసిరి. పర్యాయపదములనుపెట్టి పేర్లు మార్చడము కారణాంతరములు లేనిదీ యుక్తము కాదనుకుంటాను. బెజవాడశాసనపు యుద్ధమల్లుడు కాక యితర చాళుక్య యుద్ధమల్లులు కావలసినచో కలరు. ♦

కన్నడభాషలోని పంపభారతము అరికేసరి అనెడి చాళుక్యరాజుకోరికను వ్రాయబడినది. ఈ రాజుయొక్క పూర్వులలో యుద్ధమల్లుడనే ఆయన వేంగిదేశమునుండి కన్నడ దేశమునకు వచ్చి ధార్వాడ జిల్లాప్రాంతమందు ఒక సంస్థానమును స్థాపించెను. ఆ యుద్ధమల్లుడి తరువాత అయిదో పురుషుడు మరియొక యుద్ధమల్లుడు. అరికేసరి యితని మనమడే. పంపభారతము శాలివాహనశకము 863వ సంవత్సరములో వ్రాయబడెను. గనుక యీ యుద్ధమల్లులు రాజరాజును ప్రాచీనులే.

రాజరాజు తరువాతకూడా చాళుక్య యుద్ధమల్లులు వుండివుండలేదని యెవరు చెప్పగలరు? దేశచరిత్రయు

♦ చూ. ఫ్లీట్సు కేనరీస్ డైనాస్టీస్ 211; 212; 380; 381 పుటలు; రైయిస్ దొరగారి కర్ణాటక భాషాభూషణము ఉపోద్ఘాతము 13, 14 పుటలు.

పూర్తిగా నున్నచో యిట్టివా రుండి యుండలేదని చెప్పుటకు అవకాశము వుండును. మనపూర్వులు చరిత్రముఖమే యెఱుగరే! ఒక్కపేరునుబట్టి యితడు యితనని నిర్ణయించరాదు.

బెజవాడశాసనపుభాషకు నన్నయభట్టుభాషకునువ్యత్యాసము వున్నది. అందుగూర్చి ముందు చర్చించెదను.

* విశ్వవిద్యాలయాలు : సంస్కృత, మాతృభాషలు

మద్రాసువిశ్వవిద్యాలయంలో సంస్కృతభాషా బోధన సత్ఫలితాలకు దారితీయలేదనీ, మాతృభాషల అధ్యయనం విఫలమయిందనీ సాధారణంగా అందరూ చెబుతున్నారు. ఇవి యిలాగున యెందువలన పరిణమించినవో కారణాలను తెలుసుకుందుకు ఇటీవలనే విచారణ ఆరంభమయింది. అయితే, యీ పరిశీలన యింకా ముగియకుండానే గవర్నమెంటు చేసిన గ్రాంటును యెలాగున వినియోగించాలనే సమస్య నిర్ణయింపబడవలసివచ్చింది.

ఎలిమెంటరీ, మిడిల్, హైస్కూళ్ళలో చెప్పే విద్య నుంచి కాలేజీలలో బోధించే పాఠ్యవిషయాల్ని వేరుచేసి దేనికది స్వతంత్రమైనదని మనం వీటిని పరిశీలించకూడదు. అలా అయితే తీర్థానికి తీర్థమే, ప్రసాదానికిప్రసాదమే! స్కూళ్ళలో చెప్పేవిద్య గట్టిపునాదులమీద లేనపుడు కాలేజీలలో

---

* మద్రాసు విశ్వవిద్యాలయ సెనేటుసభ్యులుగా అప్పారావుగారు ఆంగ్లంలోవ్రాసి సమర్పించిన పరిశీలనాత్మకనివేదికకు యిది ఆంధ్రానువాదం.

బోధించే విద్యను గురించి మనం పెద్దపెద్దపథకాలు ప్రణాళికలు వేసి లాభం లేదు.

సంస్కృత, మాతృభాషలను కళాశాలలలో ఏలాగున బోధించాలనేవిషయం చర్చించినది వాటిని క్షుణ్ణంగా తెలిసిన పండితులుకాదు. ఆ భాషలలో అభినివేశం లేనివారు, కేవల ఊహాలతో తమకు తెలియనివాటిని గురించి మిడిమిడిజ్ఞానంతో చర్చించారు. ఆధునిక విద్యాబోధనాపద్ధతులంటే యెలా వుంటాయో వాటి ముఖ్యా మొహామూ తెలియనివారు యిలా యిలా వుండాలని గీటుగీసి మరీ మరీ చెబుతున్నారు. పాండిత్యానికి కావలసిన ఆధునిక విజ్ఞానం వీరిలో మృగ్యం. చెన్నరాష్ట్రంలో సంస్కృతమాతృభాషల పాండిత్యమున్న వారు చాల అరుదు. ఆ భాషల స్వరూపస్వభావాలను తెలియని వారు, అతిముఖ్యమైన విద్యాసమస్యలజోలికి పోవడంవల్ల వాటితో ప్రమేయం పెట్టుకుని అవకతవకనిర్ణయాలు చేయడం చేత ఎంతో హానీ, ముప్పూ కలిగింది.

కళాశాలలలో మాతృ, విదేశభాషల స్థితి ఎలాగున వున్నదో పరిశీలించడానికి సెనేటు వొక కమిటీని వేసినప్పుడు, ఆ కమిటీ కొన్ని ప్రశ్నలజాబితాను తయారుచేసింది. ఈ జాబితా ఎంత పెద్దదైనప్పటికీ వొక ప్రధానమైన ప్రశ్న ప్రధానంగా యెంచబడి ఆఖరుకు నెట్టబడింది. న్యాయంగా దీనిని ప్రత్యేకం వొక శీర్షికగా విషయంగా భావించి చర్చించ వలసి వుండెను. ఈ ప్రశ్నను గురించి సంపూర్ణమైన విషయ సేకరణ చేయవలసివుండగా దీనిని అప్రస్తుత విధానమనుకొని కమిటీ వొక మారుమూలకు త్రోసివేయడం చింతగానేవుంది.

సంస్కృత మాతృభాషల సాహిత్యబోధన కళాశాలలలో ఎందుకు విఫలమవుతున్నదనే ప్రశ్నకు "మీరేమి జవాబిచ్చారని" నేనొక గొప్పవిద్యావేత్తను అడిగాను. ఈ ప్రశ్నకు యివ్వవలసినంత ప్రాధాన్యతను కమిటీ యీయలేదు కనుక తాను "క్లుప్తంగా" సమాధానమిచ్చాననీ, తనసమాధానం తనకే సంతృప్తినీయలేదనీ ఆయన నాతో చెప్పాడు. మాతృ, సంస్కృతభాషలు కళాశాలలలో యెందువల్ల విఫలమయాయో చెప్పడానికి కేవలం ఊహాలతో లాటరీవేసి చెపితే సరియైన సమాధానం దొరకదు. ఈ భాషల్ని మిగిలినచోట్ల ఎలాగ బోధిస్తున్నారో గమనించి మన పద్ధతులతో సరిపోల్చి చూసుకుంటే అసలువిషయం తెలియవస్తుంది. అట్టి 'తారతమ్య పరిశీలన' వొక్కటే మంచి ఫలితాల్ని యిస్తుంది. యిందుకోసం మన యిరుగుపొరుగునవున్న కలకత్తా, బొంబాయి విశ్వవిద్యాలయాలను పరిశీలిద్దాం.

బెంగాలు బొంబాయిలలోవున్న యించుమించు అన్ని కళాశాలలలోనూ సంస్కృతం బోధించడానకు పట్టభద్రులైన లెక్చరర్లు ప్రొఫెసర్లు వున్నారు. వీరిలో ఎక్కువమంది మన భారతీయ విశ్వవిద్యాలయాల్లోనో, లేదా విదేశ విశ్వవిద్యాలయాల్లోనో ఏం. ఏ. డిగ్రీ పుచ్చుకున్నవారే. ఈ రెండు రాష్ట్రాలు గొప్పగొప్ప పండితుల్ని తయారుచేసినవి. వీరికి యూరోపులోకూడా పేరుప్రఖ్యాతు లున్నవి. సైంటిఫిక్ సొసైటీలు వెలువరించే పత్రికలలోను సంచికలలోను వీరి వ్యాసాలు అచ్చుపడి మన్ననలను పొందుతున్నాయి. ప్రాకృత సంస్కృత కావ్యాలకు యీ పండితులు వ్యాఖ్యానం రాసి ప్రచురిస్తు

న్నారు. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలోనూ, స్వదేశ సంస్థా నాల కళాశాలలలోనూ ప్రత్యేకం పట్టభద్రులైన లెక్చరర్లు వున్నారు. కాని సంస్కృతవిద్యాబోధనాభివృద్ధికి చెన్నపట్టణం చేసిన కృషి. చెప్పుకోతగ్గదిమాటుకు కాదు.

మనకూ బొంబాయి బెంగాలు విశ్వవిద్యాలయాలకూ వున్న తారతమ్యం యిది : (అ) బొంబాయి బెంగాలులలో బి. ఏ. చదివేవారు సంస్కృతభాష తప్పనిసరిగా చదవవలసి వుంటుంది. (ఆ) ఈ రెండు విశ్వవిద్యాలయాల్లోనూ గొప్ప గొప్ప పండితులు బోధకులుగా వుంటూ, ముఖ్యంగా బొంబా యిలో సంస్కృతభాషావేత్తలైన డాక్టర్ బ్యుహ్లెర్, కీల్ హార్న్, పీటర్సన్, భండార్కర్ మొదలైనవారు సంస్కృతం చదివే ఆసక్తిని విద్యార్థులకు కలిగించారు. ఆధునిక పద్ధతులలో భాషాసాహిత్య పరిశోధనలను నిర్వహించారు. (ఇ) బొంబాయి బెంగాలు రాష్ట్రాలలో వాడుకభాష సంస్కృతానకు సన్ని హిత సంబంధంగల భాషలనుండి యేర్పడింది. సంస్కృత కావ్య పఠనమును సంస్కృతిలో వొక అంతర్భాగంగా ఆ రాష్ట్రాల సారస్వత సంప్రదాయం పరిగణిస్తుంది.

ఇంత సౌలభ్య మున్నప్పటికీ వంగీయ సాహిత్యపరిషత్తు 1894–95 సంవత్సరాలమధ్య పరిశీలన చేసినమీదట వొక సంగ తిని గ్రహించింది. బెంగాలు స్కూళ్ళల్లోనూ కాలేజీలలోనూ సంస్కృత భాషాబోధన అసంతృప్తికరంగావున్నదనిన్నీ, సాధా రణ పట్టభద్రునకు సంస్కృతంలో మిడిమిడిజ్ఞానంతప్ప గట్టితనం లేదనిన్నీ బెంగాలు సాహిత్యపరిషత్తు తన నివేదికలో పేర్కొ

న్నది. సంస్కృతభాషలో పాండిత్యం సంపాదించడం కష్టం. సంస్కృతకావ్యాలలో చాలభాగం వాడుకలోవున్న నుడికారం నశించిపోయినప్పుడు, సంస్కృతం మృతభాషగా తయారైనప్పుడు వ్రాయబడ్డవే. దేశంలో తదితరచోట్లకువలె, బెంగాలులోని ఉపాధ్యాయులకు దానిని బోధించడం తెలియదు. వంగీయ సాహిత్యపరిషత్తు యీ విషయమై విచారణ చేస్తున్నపుడు బరంపురం కళాశాలకు ప్రిన్సిపాలైన శ్రీ బాబూ వ్రజేంద్రనాథ్ శీల్ ఎం. ఏ; గారిలా తమ అభిప్రాయాలను తెలియజేశారు : "విద్యమీద ఆసక్తీ ప్రేమా లేనంతకాలం, విద్యకు గల ఆదర్శాలపట్ల గౌరవం మృగ్యమౌతున్నప్పుడు, దాని సిద్ధాంతమూ ఆచరణా తెలియనప్పుడు నాగరికదేశాల్లో విద్య యెలాగున అభివృద్ధి అయిందో దానిచరిత్ర పట్టించుకోనంత వరకూ మనం పెద్దపెద్ద పరుగులు పెట్టకూడదు. ఇవన్నీ మనం గ్రహిస్తే అప్పుడు మనదేశంలో ఉన్నతవిద్యను బోధించే బాధ్యతను స్వీకరిద్దాం. విద్యను చెప్పేటపుడు సిద్ధాంత ఆచరణల్లో ఆధునికపద్ధతు లున్నాయి. నాగరికదేశాల్లోని జాతీయ విద్యాసంస్థలు అవలంబిస్తున్న మార్గాలూ సూత్రాలూ నిజంగా గొప్పవి. ఈ విద్యారహస్యాలనన్నిటినీ మనం గ్రహించి ఆధునికపద్ధతుల్ని మన విశ్వవిద్యాలయంలో ప్రవేశపెడదామంటే తొడదొక్కిడిగా ఛాందసపండితులు వచ్చి అడ్డు తగుల్తారుకదా ! ఎవరో కొందరు తెలివైనవాళ్ళుతప్ప మిగిలినవాళ్ళందరూ దీనికి అభ్యంతరమే ! ఇదిమాత్రం నాకెంతో బాధగా వుంది." *

ఇక్కడా బెంగాలులోనూ సంస్కృతభాషలు ఆకర్షించక పోవడానికి అసంబద్ధమైన బోధనాపద్ధతులను అవలంబించడమే ప్రధాన కారణం. కావ్యభాషల్నీ మాతృభాషల్నీ చెప్పడానికి అధ్యాపకులకు "తగినంత రిసెర్చిజ్ఞానమూ విమర్శనాజ్ఞానమూ ఆధునిక యూరోపియనుపద్ధతులలో వుండాలనీ" మద్రాసులో యీమధ్య పదేపదే చెప్పబడుతోంది. కాని తీరా చూస్తే యివన్నీ వట్టిమాటలుగానే మిగిలి పోతున్నాయి. కాని ఆచరణలో యెట్టికృషీ కనిపించదు. ఉత్తరసర్కారుజిల్లాలలో ప్రత్యక్షబోధనాపద్ధతుల్ని అవలంబింపడంలో యేట్సుదొర విద్యావిధానంలో ఆధునికతను ప్రవేశపెట్టే ప్రయత్నాలు చేశాడు. పర్లాకిమిడిలో (శ్రీ) గిడుగు రామమూర్తిపంతులు గారు యేట్సు ప్రభావప్రోద్బలాలవలన చెప్పుకోతగ్గ సత్ఫలితాలను యిందులో సాధించారు. అయితే ఉపాధ్యాయులకు తగిన శిక్షణయివ్వందే ఆధునికపద్ధతుల్లో అభివృద్ధినీ అభ్యుదయాన్నీ సాధించడం దుస్సాధ్యం. ఇంతకంటె ప్రధానమైన విద్యాసమస్య మరొకటి లేదు. కలకత్తా ప్రెసిడెన్సీకాలేజీ ప్రిన్సిపాల్ (శ్రీ) హెచ్. ఆర్. జేమ్సు "1797–1910 మధ్య భారతదేశంలో విద్యారాజకీయజ్ఞత" అనే తన గ్రంథంలో యిలా రాశారు: "మసుగున పడిపోయివున్న ప్రాథమికవిద్యను ఉద్ధరించడానికి యోగ్యతకలిగిన మంచి ఉపాధ్యాయులు అవసరం. ఏదైనా మంచి సాధించాలంటే, నమ్రతకలిగిన విద్యాసేవకులు ఎంతోమంది ఉత్తేజంతో కృషిచేయవలసి వుంటుంది. నమ్రత శిక్షణ కలిగివున్న అధ్యాపకులు చాలమంది 'నా బాంధో' అని సేవచేస్తే గొప్ప ఫలితాలు చేకూరు

తాయి. విద్యావేత్తలు వీరికి శిక్షణ యిచ్చి నిర్మాతలుగా తయారు చేయాలి" 1897 లో ప్యాసుకాబడిన తీర్మానం "ఉపాధ్యాయులకు శిక్షణ" యీయవలసిన ఆవశ్యకత యెంతో వున్నదని నొక్కినొక్కి చెప్పింది. "ఉపాధ్యాయులకు శిక్షణ యిచ్చే స్కూళ్ళకు కాలేజీలకు ఎంత డబ్బు యిచ్చినా దండుగ లేదు. తరిఫీదులేని, యోగ్యతలేని ఉపాధ్యాయులు నడిపే గ్రాంటుస్కూళ్ళకు డబ్బు పెట్టడమంటే కేవలం ఆ సొమ్మును వృధాచేయడమనే అర్థం. సరియైన ఉత్తేజంతో ఆదర్శంతో ట్రెయినింగు కాలేజీలు కృషి సల్పితే ప్రతిసంవత్సరం మంచి మంచి ఉపాధ్యాయులను హైస్కూళ్ళకు పంపించగలుగుతాయి. ఉన్నత ఆదర్శాలంటే ఉత్సాహం, పట్టుదల మొత్తం సెకండరీ విద్యావిధానాన్ని విప్లవాత్మకంచేయగల నూతనబోధనా పద్ధతులపట్ల శ్రద్ధవున్న ఉపాధ్యాయులను యీ ట్రెయినింగు కళాశాలలు హైస్కూళ్ళకు పంపించగలిగితే ఎన్నో సత్ఫలితాలు కలుగుతాయి. ఇదివరకు యింగ్లీషును పాఠశాలలలో చెప్పే పద్ధతులు బహుచెడ్డవి."

ఇంగ్లీషుభాషనుగురించిన ఆఖరివాక్యమే యథార్థమైనట్లయితే అది సంస్కృత మాతృభాషలపట్ల మరీ నిజం. ఈ రాష్ట్రంలో వీటిని బోధించే విధానమున్నదే అది ఎంతటి దోషభూయిష్టమైందో మాటలతో వర్ణించి చెప్పలేం. వీటిని చెప్పే పండితులు మృతజీవద్భాషల్ని రెండింటినీ వొకేలాగున చెప్తారు. వ్యవహారంలోవున్న అర్థాలకు మారుఅర్థాలీయబడిన అనేక పర్యాయపదాలుగల నిఘంటువులు, ప్రామాణికంకాని వ్యాకరణాలూ వల్లెవేస్సి వాటిసహాయంతో భాషల్ని

బోధిస్తూ వుంటారు. ఈ గొడ్డుకొట్టుడు చదువులు విద్యార్థులకు విసుగునీ విముఖతనూ కలిగిస్తున్నాయంటే ఆశ్చర్యం లేదిక!

ప్రభుత్వమిచ్చిన గ్రాంటును యూనివర్సిటీ సక్రమంగా వినియోగించదలుచుకుంటే సంస్కృతం చెప్పడానికి విశ్వవిద్యాలయంలో వొక జర్మనుపండితుణ్ణి ప్రొఫెసరుగా నియమించడం మంచిది. మృతజీవద్భాషలను ఆధునికపద్ధతులలో బోధించగల సామర్థ్యం వున్న పండితుణ్ణిమాత్రమే విద్యాలయంలో ప్రొఫెసరుగా వేయాలి. ప్రొఫెసరుగా యెవర్ని వేసినా అతనికిమాత్రం నిర్దిష్టమైన పాండిత్యం వుండాలి. అతను విద్యావేత్తగా మన్ననలు పొందినవాడై వుండాలి. ఇంతటి పేరుప్రఖ్యాతులున్న పండితుడు మనకు దొరకాలంటే అతనికిచ్చేజీతం హెచ్చుగా వుండకతప్పదు. డబ్బును పొదుపుగా వాడుకోవాలని చెప్పడం యీ విషయంలో వొక నేరమే. హైస్కూళ్ళలో ఆధునికపద్ధతుల ననుసరించి భాషల్ని బోధించడానకు ఎలిమెంటరీస్కూళ్ళల్లో పండితులకు ఉపాధ్యాయులకు శిక్షణయిచ్చేందుకు పట్టభద్రులను నియమించవచ్చును. పట్టభద్రులకు శిక్షణయిచ్చేందుకు గవర్నమెంటు ట్రెయినింగుకాలేజీలలో పైనచెప్పిన యోగ్యతలుకల ప్రొఫెసరును నియమించవచ్చును.

మహారాష్ట్ర బెంగాలులలో ఉన్నతమైన పాశ్చాత్య సంస్కృతిని అలవరుచుకున్న పండితులు వున్నారు. ఎంతో పట్టుదలతో ఆసక్తితో తాము మాతృభాషలో కృషిచేయగలమని వారు పూనికవహించారు. గత అర్ధశతాబ్దికాలంలో బెంగాలుభాష సాధించిన అభ్యుదయం అద్భుతమైనది. దక్షిణ

దేశంలోని మాతృభాషలు సాధారణంగా సంస్కృతిలేని మిడి మిడి జ్ఞానంగల మహామహుల చేతుల్లోపడ్డాయి. సారస్వతకళ కొరతపడ్డట్టు స్పష్టంగా కనిపిస్తూనేవుంది. మాతృభాషలు విఫల మెందు కయినవో అని విచారణచేసే వారిదృష్టినుంచి కారణా లన్నీ తప్పించుకుపోయాయి. వారిదృష్టికి మూలహేతువులు కనిపించనేలేదు. అయినప్పటికీ దీనికి కారణ మేమిటో అన్వే షించడానకు మనం ఆట్టేదూరం పోనక్కర్లేదు. దుస్సాధ్యమైన కృతకభాషను విద్యావిధానంలో ప్రవేశపెట్టడమే యీ అన ర్థానికి కారణం; ప్రాచీనగ్రాంధికాన్ని కావ్యభాషగా స్వీక రించడమే యిందుకు హేతువు.

1912 అక్టోబరు నెలలో వెలువడిన "ఏషియాటిక్ క్వార్టర్లీ"లో వొక రచయిత ఈజిప్టులో అరబిక్ భాషల స్థితినిగురించి బహుచక్కని వ్యాసం రాశాడు. ఆయన చెప్పిన మాటలు దక్షిణ భారతదేశ మాతృభాషలకు సాధారణంగా వర్తింపజేసుకోవచ్చును. విశేషించి తెలుగుభాషకు ఆయన వాక్యాలను అన్వయింప జేసుకోవచ్చును: "జనులు మాట్లాడే భాష వొకటీ, కావ్యాలలో ఉపయుక్తమౌతున్న దింకొకటీ. రెండూ రెండు వేర్వేరు భాషలుగలదేశం వొక యీజిప్టు మాత్రమే కాదు. భాషలను యిలాగ వుపయోగించడ మనేది తదితర దేశాలలోకూడా కనిపిస్తున్నది. ఈ విధంగా యెందుకు జరుగుతున్నదో తెలుసుకోవాలనే కుతూహలం మనకు జనించడంసహజమే. వాడుకభాష వొకరీతిగను, కావ్యభాష మరోరీతిగను వుండడమనే ద్వంద్వస్వభావం వొక చెడుగుకు కారణమయింది. ప్రతిభ సన్నగిల్లింది. బుద్ధి

వికసించక కుంటుపడి సాహిత్యం మందగించింది. ప్రాచ్య దేశాలలో చాలావాటికి, పాశ్చాత్య దేశాలలో కొన్నింటికి యిదే స్థితి. ఈ దేశాలలో మాతృభాషలవిద్య యెందుకు పనికిరాకుండా పోతున్నదని గాఢరాపక్ష పెద్దలకు ముమ్మందు వొక విషయం తెలియవస్తుంది. తమ దేశంలో వాడుకభాష కాని దానిని, కావ్యభాషగా అంగీకరించడంవల్ల ఆకృతకభాషా సంప్రదాయం అభివృద్ధికి ఆటంకం కలుగజేస్తున్నదని త్వరలోనే వీరు గ్రహించక తప్పదు."

నేడు వున్న తెలుగువ్యాకరణం అచ్చంగా 11 వ శతాబ్దంలో రాయబడ్డ కావ్యభాషకు చెందినది. వ్యవహారంలో భ్రష్టమయిన శబ్దాలతో, ప్రాచీన రూపాలతో వ్యాకరణం నిండివుంది. సంస్కృత శబ్దాలనుంచి తత్సమతద్భవాలను చేయడమెలాగునో, సమాసం కట్టడమెలాగునో యీ వ్యాకరణం సూత్రీకరిస్తుంది. దీనికీ, ప్రస్తుతభాషకూ సంబంధమేమీ కనిపించదు. గత శతాబ్దపు చివరి అర్థకాలంలో కావ్యభాషలో ఆధునిక వచనరచనను సృష్టించడానికి పాశ్చాత్య సంస్కృతితో చాలీచాలని తగుమాత్రం సంబంధంకలిగిన కొందరుపెద్దలుప్రయత్నాలుచేశారు. తమ ప్రయోజనసిద్ధికోసం వ్యాకరణసూత్రాలను వుల్లంఘించారు. ఇప్పుడు వ్రాస్తున్న తెలుగువచనం చాలాభాగం బూతులబుంగ. కృతకమైన తప్పులతడకలతో నిండిన దోషభూయిష్టమైన పడికట్టురాళ్ళవంటి యీ తెలుగు భాషనే ప్రాథమిక ఉన్నత పాఠశాలలలోని పిల్లలకు నూరిపోస్తున్నారు. వాడుకభాష కొక నిఘంటువనేది లేదు. పోనీ, మృత జీవద్భాషల వ్యవస్థలను తెలిపే శాస్త్రీయపద్ధతులలో తయారు

చేసిన వ్యాకరణం అంతకుముందే లేదు. భాషం టేనూ, వ్యాకరణము టేనూ, పండితులనబడే వారికి అసలు సిసలు అభిప్రాయాలు లేవు. చాలామందికి వాటినిగురించి వున్నజ్ఞానం అశాస్త్రీయమైనదీ; ఆధారాల్లేనిదీ.

తెలుగుభాషాధ్యయనంలో అభివృద్ధి సుతారాం కనిపించదు. అలాంటప్పుడు తెలుగుభాష కొక ప్రొఫెసరును నియమించి డబ్బు దండుగపెట్టడం అనవసరం. ఒక ప్రొఫెసరు యూనివర్సిటీలో కూచుని పనిచేయతగ్గంత విషయసంపత్తి తెలుగులో యింకా జతచేయబడి వుండలేదు.

తెలుగుభాషను శాస్త్రీయపద్ధతులమీద పరిశీలించానని యిప్పుడు చెప్పుకోగల పండితుడు భారతీయుడుకానీ, లేదా యూరోపియను కానీ మనదేశంలో కనిపించడు. ఒకే వొక శ్రీ గిడుగు రామమూర్తిపంతులు తప్ప యీ విషయంలో నిర్దిష్టమైన ప్రామాణిక శాస్త్రపద్ధతులలో కృషిచేసిన పండితుడంటూ యింకొకడు లేడు. ప్రొఫెసరు పదవిని పొందడానికి తెలుగుభాషా సాహిత్యాలపై పరిశీలనచేసి చక్కని గ్రంథాలను వ్రాసి అర్హత సంపాదించుకున్న భారతీయుడు కానీ, లేదా యూరోపియనుగానీ యింతవరకు ఎవరూ లేరు. పదవిని పొందిన తరువాత మెల్లమెల్లగా ప్రొఫెసరుగిరీకి కావలసిన నేర్పూ, చాకచక్యంవూ అతనే సంపాదించుకుంటాడని అనడం కేవల మసంగతం.

గత సంవత్సరం విజయనగరంలో జరిగిన సమావేశ వివరాలను తెలిపే పత్రాన్ని యిందులో జతపరచి వుంచుతున్నాను. తెలుగును ఏయేపద్ధతులలో బోధించాలనే విషయం

చర్చకువచ్చి ఆ సమావేశం వొక తీర్మానాన్ని చేసింది. అనేక శతాబ్దాలనుంచీ వివిధదశలలో ప్రజలు మాట్లాడుకుంటూ వుండే తెలుగు ఏలావుండేదో తెలిపే సరియైన దాఖలాపత్రాలు కనిపించడంలేదు. కనుక శాస్త్రీయపద్ధతులలో అధ్యయన మనేది జీవద్భాషలతోనే ప్రారంభించవలసివుంది. కావ్యభాషనుగురించి ఎవరైనా నాలుగు విషయాలు తెలుసుకుందామని పూనుకుంటాడనుకుందాం. అప్పుడతనికి అడుగడుగునా, కాలుజారి ప్రమాదాల్లోకి తీసుకుపోతూనే వుంటుంది. గట్టితనమేమీలేని జారుడునేల మీద తాను కాలుమోపితినని అతను భయపడవలసివస్తుంది. పద్యరచనలో లాఘవంలేనందువల్ల, దీర్ఘసమాస రచనవల్ల పాదపూరణార్థమై శబ్దాలు మారిపోవడంవల్ల కావ్యభాషలో యేది కృతకమో యేదికాదో తెలియని దిక్కుమాలిన అవస్థ యెదుర్కొంటున్నది. ఈ కావ్యభాషలో యెంతమట్టుకు జీవద్భాష వున్నదో దానిని యేయేజిల్లాలలో యేయేకాలాలలో జనులు వాడుతూవుండేవారో, పోల్చుకోవడం కష్టమైనపని. కావ్యభాషలో ప్రయుక్తంకాని కొన్ని ధ్వని యుచ్చారణలు వాడుకభాషలో కనిపిస్తున్నవి. భాషలో కలిగిన యీస్థితికి ధ్వనియుచ్చారణ వలన కలిగినమార్పు యెంతమట్టుకు కారణమో, నిర్ధారించడం కష్టం. అదేవిధంగా తెలుగుభాషలోని ధ్వనులను యథాతథంగా రూపకల్పన చేయుటకు, ప్రాకృత అక్షరసమామ్నాయానికి యేయేచోట్ల తగినంత సామర్థ్యం లేదో తేల్చిచెప్పడంకూడా తేలికైనపనికాదు. జనులు మాట్లాడుకునే మాండలికభాషలను వొకదానితో వొకటి సరిపోల్చి జాగ్రత్తగా తారతమ్య పరిశీలనచేసిన తర్వాత కాని

ప్రాచీనకావ్యభాషను సమగ్రంగా తెలుసుకోవడం సాధ్య పడదు.

గ్రాంథులో కొంతభాగం తెలుగురీసెర్చికి పండితులకు శిక్షణ యిచ్చేందు కుపయోగించవలసివుంది. తెలుగు భాషను శాస్త్రీయపద్ధతులలో పరిశీలించి తగిన విషయసంపత్తిని సేక రించేందుకుగాను, వీరు కృషిచేయుగలరు. వ్యాకరణాలు, భాషా నిఘంటువులు, ప్రాచీనకవులనుగురించిన సమాచారం, శాసన పరి శోధనలు యెన్నో జరగవలసిన ఆవశ్యకతవుంది. శిష్టవ్యావహారిక భాషానిఘంటువును తయారుచేసినట్లయితే అది భారతీయులకీ, విదేశస్థులకీకూడా ఉపయోగపడుతుంది. మాతృభాషలను గట్టి పునాదులమీద విద్యాలయాలలో బోధింప దలుచుకుంటే ప్రభుత్వం జాప్యమేమీ చేయకుండా వెంటనే ద్రావిడభాషల పరిశీలనకు పూనుకోవలసి వుంటుంది.

ఈ పని మానుకుని వ్యక్తుల స్వంతలైబ్రరీలలోవున్న వ్రాతప్రతులను సేకరించి లాభంలేదు. వ్యాఖ్యానసహితంగా ప్రాచీన కావ్యాలను అచ్చువేసే కార్యం ప్రైవేటు కంపెనీ లకు వొదిలిపెట్టడం మంచిది. స్వతంత్రమైన తెలుగు కావ్యరచన యితరభాషలతో సరిపోల్చి చూసినట్లయితే మొన్న మొన్నటిదే అనిపిస్తుంది. కృతకంగానూ కవిసమయాలతోనూ నిండి వుండడంచేత యీ కావ్యాలు అంత అభిరుచిని కలిగించడం లేదు. స్వతంత్రప్రాచీన తెలుగుకావ్యాలలో మనకు ఆసక్తిని పుట్టించేవి గ్రంథావతారికలలో వర్ణించిన కవివంశావళుల కవిపోషకుల చరిత్ర. కానీ యివికూడా పైపై మెరుగులేకాని నిజమైన చారిత్రకజ్ఞానాన్నీయవు.

తెలుగులో రీసెర్చి చేయడానికి విశ్వవిద్యాలయంలో రెండు ఫెల్లోషిప్పులు, మూడు స్కాలర్‌షిప్పులు వుండాలని నా ప్రతిపాదన. అవి ఎన్ని సంవత్సరాల కాలంవుండాలో, వాటికి నెలకు యెంత ధనాన్ని వినియోగించాలో సిండికేటు నిర్ణయించుకోవచ్చును. వీటిని పొందుతున్న పండితులు ఆధునిక పాశ్చాత్య పద్ధతులలో శిక్షణ పొందవలసి వుంటుంది. తెలుగు భాషను మాత్రమేకాక అధమపక్షం ద్రవిడభాషల్లో ప్రధానమైన వొకభాషనైనా వీరుచక్కగా నేర్వాలి. ఇదే విధంగా తమిళ, మళయాళ భాషలలో పండితులను నియమించడంమంచిది. మళయాళీ కన్నడుల జనాభా మన రాష్ట్రంలో తక్కువ. ఈ భాషల అభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధతో తిరువాంకూరు కొచ్చినులు పాటుపడుతున్నవి. మంగుళూరులోవున్న బేసిల్ మిషను పండితులసహాయాన్నీ సేవను కన్నడభాష పొందుతున్నదంటే అది నిజంగా కన్నడులఅదృష్టం.

ఇండియాప్రభుత్వమిచ్చిన గ్రాంటు విశ్వవిద్యాలయ ప్రత్యేకావసరాలకే ఉద్దేశింపబడినదని నా ఊహ. మాతృభాషలను శాస్త్రీయపద్ధతులమీద ఉద్ధరించడమనేది అత్యవసరమైన కార్యం. విద్యా స్వరూప స్వభావాలకు యివి ప్రాతిపదికలను చేకూర్చగలవు. వీటినిబట్టే సాహిత్యసృష్టిలో గుణం నిర్ధారింపబడుతుంది; వీటి ప్రోత్సాహంమీదనే సాహిత్యరచన బహుళంగా జరగడమో, లేక జరగకపోవడమో సంభవిస్తుంది. ప్రజలందరినీ విద్యావంతులను చేయడమనేది మాతృభాషల అభివృద్ధిమీదనూ, వ్యుత్పన్నమౌతున్న సారస్వతం మీదనూ ఆధారపడి వుంటున్నది. మాతృభాషలను బోధించే

వారి రూపొందించేవారి భుజస్కంధాలపై నేను మహత్తర మైన బాధ్యతవుంది. ఈ సత్యాన్ని వారు గ్రహిస్తారని నే నాశిస్తున్నాను.

ఇప్పుడు అమలులోవున్న దోషాలను రూపుమాపాలంటే అతుకులబొంతలను వాటిపై కప్పి ప్రయోజనంలేదు. ఆధునిక స్థాయిలలో మాతృభాషలను బోధించడానికి ఉపాధ్యాయులకు శిక్షణయిచ్చే ప్రణాళికలను జాగ్రత్తగా రచించితీరాలి. వాటిని విస్తృతంగా, ధారాళంగా ఆచరణలో సాధించాలి. ఏ పని చేయదలచుకున్నా దానిని సమగ్రంగా, పరిపూర్ణంగా చేయవలసివుంటుంది. ఒకదానికొకటి పరస్పర విరుద్ధమైన ప్రణాళికలను ఊహించి వున్న ఆ కాస్త సొమ్మును ఎందుకూ పనికిరాకుండా వెచ్చించరాదు. అలా అయితే ఏ ప్రణాళికా నెరవేరదు. వేసిన అన్ని ప్రణాళికలూ ధ్వంసమౌతాయి.

భారతదేశ ఆర్థికశాస్త్రాన్ని, విషయాలను పఠించవలసిన ఆవశ్యకత యెంతోకలదని నేను పూర్తిగాగుర్తిస్తున్నాను. అది చాలా ప్రధానమైనదని నా నమ్మకం. ఇది వొకేవొక రాష్ట్రానికి సంబంధించినదికాదు. ఇంతవరకూ జిల్లాసంఘాలు స్థానిక ఆర్థిక విషయాలపై పెద్దపెద్ద ప్రసంగాలు చేయడపు ఉత్సాహంతో అదైనా యేడాదికొక్కసారి సమావేశాలు యేర్పాటు చేస్తున్నవి. ప్రజలు ఆర్థిక విషయాల పఠనమునకు గల ఆవశ్యకతను, ప్రాధాన్యతను గ్రహించి మేలుకొంటారని ఆశిద్దాం. మద్రాసు ఆర్థికసంఘం యేర్పడడం యెంతో శుభసూచన. ఈ సంఘానికే ప్రస్తుతం ఆర్థికశాస్త్రాధ్యయన మనే కార్యభారం వొప్పగించవచ్చునేమో?

సంస్కృత పాళీ ద్రావిడభాషలలో ఆధునిక విద్యా బోధనా పద్ధతులను ప్రవేశపెట్టే ప్రణాళికకు ఇండియా గవర్న మెంటు ప్రోత్సాహమిచ్చే సూచనలు కానవస్తున్నవి. శిక్షణా పాఠశాలలను నెలకొల్పడానికి హెచ్చుగ్రాంటు కావలెనని విశ్వవిద్యాలయం రాష్ట్రప్రభుత్వంద్వారా ప్రభుత్వాన్ని అడగవలసివుంది.

మాతృభాషల్లో ఉపాధ్యాయులను తరిఫీదు చేయడ మనేది విశ్వవిద్యాలయాల విద్యుక్తధర్మం. ఎలిమెంటరీ, సెకండరీతరగతుల ఉపాధ్యాయులకు శిక్షణయిచ్చేందుకు ఆక్స్ఫర్డు యూనివర్సిటీకి చక్కని సంస్థ వొకటికలదని నేను వేరే మీకు చెప్పనక్కరలేదనుకుంటాను.

* ఆధునిక ఆంధ్రవచన రచన

శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి వాదనల ధోరణినీ, సారాంశాన్నీ నేను సమంగా బోధపరచుకున్నట్టయితే, అవి యివీ: ఈ ప్రతిపాదనల్ని చేయడంలో ఆయన ఉద్దేశం "తెలుగు ఉపయుక్తమైన జీవద్భాషగా సరియైన దారిలో పెంపొందున"ని! మాతృభాషలకు, భౌతిక ప్రకృతిశాస్త్ర గ్రంథాల పఠనమునకూ, ఏకవిధమైనసంబంధము కుదిరినపుడు యీ లక్ష్యం నెరవేరగలదు. ఇటువంటి సంబంధాన్ని కలగచేయడముకు ఆధునికఅభిరుచులుగల విషయాలపై రాసిన వచన గ్రంథాలను హెచ్చుగా పాఠ్యభాగాలుగా నిర్ణయించాలి. ఇది ఒక సాధనమనిన్నీ యిలా చేసినట్లయిన, గ్రంథకర్తలను ప్రోత్సహించినట్టవుతుందనిన్నీ ఆయన అభిప్రాయం.

ఇందుకుగాను ఇంటర్మీడియటు పరీక్షల కీ దిగువ విధంగా పుస్తకాలుండాలని శ్రీరెడ్డిగారు ప్రతిపాదిస్తున్నారు. (అ) ఆధునిక విషయాలపై ఆసక్తిని కలిగించే వచనగ్రంథాలు మొత్తము పాఠ్యభాగంలో సగానికి సగం వుండవలె.

---

* మద్రాసు విశ్వవిద్యాలయ సెనేటుసభ్యులుగా వున్నపుడు అప్పారాయకవి విద్యాలయపాఠ్యప్రణాళికపై కావించిన పరిశీలనము: ఆంగ్లమునకు తెలుగు.

(అ) పుస్తకాలలో కొన్ని భాగాలనుగాక పూర్తిగ్రంథాలనే నిర్ణయించాలి. ఆరువందలపేజీలవచనం విద్యార్థులు చదవడానికి భారమైనట్టిదని అనుకోరాదు. (ఇ) ఒక సంవత్సరానికి వేసిన టెక్స్టు బుక్కులు తిరిగి వేయగూడదు.

బి. ఏ. పరీక్షకులకు వెళ్ళే విద్యార్థులుమీాదఉదహరించిన వచనగ్రంధములవంటివి మూడింటినైనా చదువవలసి వుంటుంది. ఇంటర్మీడియట్ వారికందువలెనే ఆరువందలపేజీల వచనమును పాఠ్యభాగముగా నిర్ణయిస్తూ, ఒకసారివేసిన పుస్తకమును మళ్ళీ టెక్స్టుబుక్కుగా నియమించరాదు.

ఇవీ శ్రీ రామలింగారెడ్డిగారు చేసిన ప్రతిపాదనలు. ఆధునిక అభిరుచులపై ఆసక్తికలిగించే వచనగ్రంథాలను పాఠ్యభాగాలుగా వేయాలని ఆయన అంటున్నారంటే పోనీ అవి "తెలుగులో నవలలనబడే పుస్తకాలైనా" కావు; సైన్సు పుస్తకాలను పాఠ్యగ్రంథాలుగా విద్యార్థులకు నియమించాలని ఆయన సూచన. విద్యార్థుల భాషాభివృద్ధికి మనం కోర్సులను పెట్టేటపుడు ఆ పుస్తకాలు "మంచి సాహిత్యం" కలిగినవైనా,వుండాలి; లేదా భాషాసాహిత్యచరిత్రలపై విద్యార్థులకు కొంత విషయజ్ఞానం బోధించేవిగానైనా వుండాలి. టెక్స్టుబుక్కులకు యీానియమాలు వుండాలనేవిషయం శ్రీ రామలింగారెడ్డిగారు విస్మరించినట్లు ఎవరికైనా బోధపడక మానదు. కాని శ్రీ రెడ్డిగారుమాత్రం తన జాబితాలోవున్న గ్రంథాలు ఉదాత్తమైన సాహిత్యలక్షణాలు కలిగినవని అంటున్నారు. అందులో కొన్నిపుస్తకాలు ఆయన మాటల ప్రకారం "స్వకీయప్రతిభకు ఉపజ్ఞకు పరిశోధనకు మహత్తర

మైన దృష్టాంతాలు; దుష్టమైన, పాండిత్యప్రకర్షను చాటే భావ వీటిల్లోమృగ్యం. మధురమైన సంశోధరీతిని సొగసైన శైలిలోను యీ గ్రంథాలు రచించబడ్డాయి."

తమ జాబితాలోవున్న గ్రంథాలకు శ్రీ రామలింగా రెడ్డిగారు చెబుతున్న యీ లక్షణాలేవుంటే, ఆయన సూచించిన రీతిలో కొంత ప్రయత్నంచేయ తగును. వెంటనే ఆ మార్గాలను ఆచరింపకతప్పదు. కాని ఆ పుస్తకాలను పఠించినతరువాత నాకు కలిగిన అభిప్రాయాలు శ్రీ రెడ్డిగారిఊహాలకు భిన్నములు. ఇలా చెప్పవలసివస్తున్నందుకు విచారంగానేవున్నది. కొంత వివరణలతో యీ గ్రంథాలను సమాలోచిస్తాను.

శ్రీ రెడ్డిగారి జాబితాలోని పుస్తకములను మూడు విధాలుగా విభాగింపవచ్చును. (అ) సైన్సు టెక్స్టుబుక్కులు లేదా ఏదోవిధాన సైన్సును సంబంధించిన గ్రంథాలు (ఆ) చారిత్రక (ఇ) కల్పనా గ్రంథాలు.

సైన్సుకు సంబంధించిన గ్రంథాలపై శ్రీ రెడ్డిగారు వొత్తివొత్తి చెప్పడమువలన ముందుగా వాటినిగురించే తెలియచేస్తాను. విజ్ఞానచంద్రికామండలివారి 3,6,7,11,12,14, 18,22,23,25,26,27 నంబరుగల ప్రచురణలు ఎలిమెంటరీ సైన్సుకు చెందిన టెక్స్టుపుస్తకాలు. ఇందులో రెండువైద్య గ్రంథాలు: వొకటి కలరామీదను, మరొకటి మలేరియా మీదను వ్రాయబడ్డాయి. ఆంధ్రభాషాభివర్ధనీసమాజం వారచ్చొత్తించి ప్రచురించిన గ్రంథాలలో వొకటి ఆరోగ్య శాస్త్రానికి సంబంధించినదీ, మరొకటి పశువైద్యానికి సంబంధించినదీ! ఆంధ్రప్రచారణీసభ సీరీసులో సైన్సు గ్రంథాలు

లేవు. కేవలం అవన్నీ నవలలే. కొవ్వొత్తులను తయారుచేయ డము గురించి వొక గ్రంథరాజమూ, అగ్గిపెట్టెల ఫ్యాక్టరీల గురించి యింకొక పుస్తకమూ మానవసేవాసమాజంవారు ప్రచురించారు.

శ్రీ రామలింగారెడ్డిగారు రాసిన అర్థశాస్త్రమనే గ్రంథం తప్ప, మిగిలిన యీ సైన్సుపుస్తకాలన్నీ స్వకీయప్రతిభతో కూడివున్నవీకావు; స్వతంత్రమైనవీకావు, అక్కడవీ యిక్కడవీ తెచ్చి పేర్చికూర్చిన గ్రంథాలు యివి, ఇస్కూలుపిల్లలకు జనులకు సైన్సును గురించిన కొన్ని ప్రాథమికవిషయాలను తెల్పేటందుకుగాను వీటిని ప్రచురించారు. అదే ప్రచురణకర్తల ఉద్దేశం. ఈ ప్రచురణలను సాహిత్య గ్రంథాలుగా ప్రచురణ కర్తలుగాని లేదా రచయితలుగాని చెప్పుకోవడంలేదు. ఇంగ్లీషు టెక్స్టుబుక్కులకు యివి అనుసరణములు; లేదా యింగ్లీషు వ్యాసాలకు తెలుగుకూర్పులు. ఇంతకంటె మరేమీకావు!

తాము అలవాటుపడని భాషలలోని సైన్సు విషయాలను తెలుగులో రాస్తున్నప్పుడు రచయితలు సమానార్థకశబ్దాలకు, సాంకేతికపదాలకు ఎంతో అవస్థపడ్డారు; కాని వారిచ్చిన పారిభాషికపదాలు సులభద్యోతకములు కాకపోతేమానె, వాటికి అర్థమేమో తెలియని తికమకావస్థలో మనంపడతాము. తామీ పనికి కొత్త వారమని రచయితలు పీఠికలో చెప్పుకొ న్నారు. విజ్ఞానచంద్రికామండలి సంపాదకులు తమ ప్రచుర ణాలయప్రకటనలోనూ, సాధారణపీఠికలోనూ యీ విధంగా సెలవిస్తున్నారు: "మా గ్రంథాలన్నీ జనోపయోగ మునకై వ్రాయబడినవి. ఇంగ్లీషుభాష తెలియనివారికి ఇంగ్లీ

షున వ్రాయబడిన విషయాలను తెలియచెప్పి జ్ఞానమును కలిగించు ఆశయముతో యీ ప్రచురణములను ప్రారంభించితిమి."

"భౌతికశాస్త్ర ప్రాథమికవిషయాల"నే గ్రంథపీఠికలో రచయిత యిలాగున వ్రాసినారు. "ఇటువంటి విజ్ఞానశాస్త్ర విషయములనుగురించి వ్రాయుట నాకిదే ప్రథమప్రయత్నముగాన, యిందు స్ఖాలిత్యములుండిన నుండవచ్చును ... క్రిందితరగతుల జదువువిద్యార్థుల యవసరములను దీర్చుటకై వారి కుపయోగపడునట్లీ గ్రంథమును రెండుభాగములుగ విభజించుట జరిగినది." ప్రకృతిశాస్త్ర విషయాలపై రాసిన ప్రైమరులను చిన్నపిల్లలకు పనికివచ్చేవిధంగా అచ్చొత్తించామని వారే రాస్తున్నారు.

తమకోసం పుస్తకాలను రాసేవారికి సాహిత్యరచనలో చెయ్యి తిరగవలెననికానీ, లేదా వారు విషయమెరిగిన పండితులు కావలెననికానీ, విజ్ఞానచంద్రికామండలి సంపాదకులు కోరడములేదు. మాన్యుయల్ ఆఫ్ బయాలజీని కూర్చినది శ్రీ లక్ష్మీపతిగారు. అప్పుడు ఆయన, యం. బి. సి. యం. ఫైనలు క్లాసు చదువుతూవుండిరి. "తమకు తీరికి చిక్కిన వేళల్లో" ఆయన యీ గ్రంథమును రాశారట! ఇదేవిధంగా మాన్యుయలాఫ్ కెమిస్ట్రీని జతకూర్చిన శ్రీ విశ్వనాథశాస్త్రిగారు ఆ గ్రంథమును సమకూర్చునప్పటికి ఎం. ఏ క్లాసును చదువుతూవుండిరి.

ఈరకమైన గ్రంథాలను "నిర్దుష్టమైనవిగానూ, అనవసర పాండిత్యప్రకర్షను చూపేభాషలో కాకుండా నాజూకైన మధురభాషలో రాయబడినవిగానూ" శ్రీ రామలింగా

రెడ్డిగారు ఉదహరిస్తున్నారు. ఈ గ్రంథాలకు కలవని శ్రీ రెడ్డి గారు చేస్తున్న క్లెయిమ్సును వాటి ప్రచురణకర్తలే చేయడము లేదు. మీదను రెడ్డిగారు పేర్కొంటున్న లక్షణాలు తమ గ్రంథాలకు పట్టవలెనని రచయితలను సంపాదకులే కోరివుండ లేదు. దానిమాటకేమి, గ్రంథకర్తలకు వ్యాకరణ పరిజ్ఞానము చక్కగా కుదరవలెననే కోరికనుసైతం సంపాదకులు కోరివుండ లేదు. 'భౌతికశాస్త్రము' గ్రంథపీఠికలో సంపాదకులు యిలా శెలవిచ్చి యున్నారు: "రచయితలు పంపిన గ్రంథములలోని వ్యాకరణదోషములను యితర స్ఖాలిత్యములను సరిదిద్ది గ్రంథకర్తలకు ఉదాహరణరూపముగ వారిదోషములను వారికి జూపి సర్వవిధముల వారికి సాహాయ్యము జేయుటయే మా మండలి ఆశయము.

మీది పేరాలలో నేను ఉదాహరించిన వారి వాక్యాలను పరిశీలించినట్లయితే యీ సైన్సు గ్రంథాల విలువ, స్వభావము, తత్వము ఏలాటివో అర్థమవుతాయి. వెర్నాక్యులరు టెక్స్టుబుక్కుల భాగాలుగా యీ సైన్సు పుస్తకాలను భావించుకుని, వీటిని చదవమని విద్యార్థులను కోరడం ఏమాత్రమూ న్యాయంకాదు. ఈ సైన్సు విషయాలను తెలుగుపండితులు క్లాసులలో విద్యార్థులకు ఎలాగున బోధించగలరు ?

ఈ పుస్తకాలు దేశంలో విరివిగ చెల్లిపోతున్నవని శ్రీ రెడ్డిగారంటున్నారు. ఇవి శాశ్వత పోషకుల అభిమానంపై చందాదారుల పోషణపై ఆధారపడి వున్నవని నేనంటున్నాను.

ఇక చరిత్ర గ్రంథాలను గురించి కొంత ముచ్చటిస్తాను. రచయితలు అద్భుతమైన తెలివితేటలతో పరిశీలనసాగించి తమ

స్వకీయ ప్రతిభను ఉపజ్ఞతను, ప్రదర్శించారని శ్రీరెడ్డిగారు యీ చరిత్రగ్రంథాలను దృష్టిలోపెట్టుకొనే అని వుంటారనుకుంటాను. నేనీ పుస్తకాలను జాగ్రత్తగా చదివాను. ఇవి శాస్త్రీయ ప్రామాణికపద్ధతులకూ, విషయాలకూ దూరంగావుంటూ వీటిల్లో వొక్కొక్కచోట కల్పితకథలను నిజమైన చరిత్రగా చెప్పడం కనిపించింది. 'ఆంధ్రులచరిత్ర' మినహాయించి, మిగిలిన చరిత్ర గ్రంథాలన్నీ క్లుప్తీకరింపబడిన కూర్పులు. చారిత్రక గ్రంథాలను రాసేటప్పుడు ప్రామాణికమైన మూలఆధారాల జోలికి రచయితలుపోలేదు. శాసన ఆధారాలేవీ వున్నట్లు సాధారణంగా కానరావు. భారతదేశ సంక్షిప్త చరిత్రలోని ఉదయపూర్ రాజపుత్రులను గురించిరాశిన ప్రకరణమొకటి యిందుకువుదాహరణ. ఈ గ్రంథంలో వర్ణింపబడిన పృథ్వీరాజు రాణీసంయుక్తల చరిత్ర నొకపరి తిలకించవలసినదిగా కోరుతున్నాను. శ్రీ లక్ష్మణరావుగారు రాశిన చరిత్ర గ్రంథం నుండి కొన్నిభాగాలను మెట్రిక్యులేషను పరీక్షలకు పాఠ్య విషయాలుగా వేయడంకూడా తటస్థించింది.

సాహిత్య లక్షణమేవీ పట్టని గ్రంథాలను విద్యార్థుల మెడకు తగిలించడం వొట్టి దురన్యాయమని నా దృఢవిశ్వాసం. విశ్వవిద్యాలయమూ, విద్యాశాఖా తెలుగురచయితలకు ప్రోత్సాహం కలుగచేయవలెననే సిద్ధాంతం యిదివరకు తెలుగు సాహిత్యానికీ, తెలుగున విద్యాపఠనానికీ ఎంతో హాని కలగచేసింది. చెత్తపుస్తకాలను విద్యార్థుల మొహాన కొట్టడం వలన తక్కువ జాతి సాహిత్యం దేశంలో విరివిగా పుట్టి పెరగ జొచ్చింది. ఎట్టి సాహిత్యశాఖకుచెందిన యే మంచి పుస్తకా

నైనా రాయాలంటే ప్రత్యేకమైనసాధన శిక్షణ అవసరం. రచయితలలో చాలామందికి యీ గుణసంపత్తి కొరవడింది. సాహిత్య కళా రచనాభ్యాస మనేది యీ దేశంలో ఎరగని మాట; తెలిసీ తెలియని పాండిత్యంతో యువకులు గ్రంథాలను రాసి అందులోని భాషను పండితులచేత దిద్దించుకుంటూ గ్రంథరచయితల మనిపించుకుంటున్నారు. వీటిని దిద్దే పండితులు నిర్లక్ష్యంగా యీ భాషను పరిశీలించి తప్పులతడకల తోనే దేశంలోనికి వొదులుతున్నారు. నేను ఈ దిగువ కొన్ని గ్రంథాలను పేర్కొంటున్నాను. వీటిల్లోని భాష శుద్ధ తప్పుల మయం. కాస్త తెలివితేటలున్న కాలేజీ విద్యార్థిసైతం యిల్లాంటి తప్పులు రాస్తాడని నే ననుకోను.

శ్రీ రామలింగారెడ్డిగారు తమ జాబితాలో పేర్కొన్న విజ్ఞానచంద్రికా మండలి ప్రచురణ 'ఢిల్లీ దర్బారనే' గ్రంథం; మహాభారత కథ; శ్రీకృష్ణుని జీవితం అనే పుస్తకాలు.

మన దేశంలో దురదృష్టవశాత్తూ సాహిత్యంపై విమర్శనము కొనసాగడమే లేదు. సారస్వత విమర్శనా సహాయం పొందకుండానే, దాని అజమాయిషీ లేకుండానే, సాహిత్యం మన దేశంలో ఎదుగుతూ వున్నది. గ్రంథకర్త తనకుతాను అభివృద్ధిపొందని దే విశ్వవిద్యాలయం అతనికి ప్రోత్సాహమీయలేదేమోనని నా అభిప్రాయం.

అయితే కొంతమంది రచయితలు, ప్రచురణకర్తలు కావిస్తున్న దేశభక్తిపూరిత కృషికి నేను తక్కువవిలువ కడుతున్నానని ఎవరూ ఎప్పుడూ అనుకోరాదు. శ్రీ రామలింగారెడ్డిగారి జాబితా : అఖకుపేరాలో : కన్నడులకంటె

తెలుగులు ఎంతో హెచ్చు సాహిత్యకృషిని కావించారని వాకమాట వున్నది. అయితే తెలుగున సైన్సు రచయిత, చారిత్రక గ్రంథకర్తా హాక్సలే భండార్కర్లకు కొన్ని మైళ్ళ దూరం వెనుకపడివున్నారని సరిపోల్చి నేనుచెప్పడం, తెలుగు గ్రంథకర్తలను కించపరచడానికి కాదు.

తెలుగులో వెలువడుతున్న సైన్సు గ్రంథాలను ప్రోత్సహించవలసినది మన దేశ ప్రజలు. వీటిని హెచ్చుగా ఆదరించవలసినదిగా విశ్వవిద్యాలయాన్నే కాక దేశీయులకు శ్రీ రెడ్డిగారు విజ్ఞప్తి చేయవలసివుంటుందనుకుంటాను. వెర్నాక్యులరు టెక్స్టుబుక్కులద్వారా ఇస్కూలువిద్యార్థులకు సైన్సును బోధించడంవల్ల అవి ఎంతవరకు ఉపయోగకారి అనే విషయమై దేశభక్తులకూ, విద్యావేత్తలకూ మధ్య తీవ్ర అభిప్రాయ భేదాలున్నవి. అయినప్పటికీ వాటి నా విధంగా పిల్లలకు బోధించవలెనని (శ్రీ) రెడ్డిగారు వాదించవచ్చును. అందులో తప్పేమీా కనిపించదు.

తెలుగులో మంచి ఆధునికవచనపుస్తకాలకు కరువుగానేవున్నది. అందువల్లనే యూనివర్సిటీ కోర్సులలో ఎక్కువ భాగం ప్రాచీనకవుల గ్రంథాలనే పెట్టడం సంభవిస్తుంది. ఈ గ్రంథాలు కొంత గద్యములోను, మరికొంత పద్యములలోను రచింపబడ్డవి. ఇవి చంపూకావ్యములు.

ప్రాచీన పెంపువులలోని వచనం కొంతచెప్పుకోతగిన లక్షణాలతో వున్నది. నేటికాలపుగద్యరచనలో ప్రాచీన సాహిత్యకళాచాతుర్యము కానరాకపోతేపోనీ ఆధునిక సాహిత్య కళావిన్యాసమూా అవుపించదు.

లను నవలలోనికి జొప్పించి వాటిని వ్యాపింపజేస్తూ సంఘానికి చెప్పరాని అపకృతిని చేస్తున్నారు.

విజ్ఞానచంద్రికామండలి వెలువరించిన చారిత్రకనవలల్ని స్థూలంగా చూసినా, నేను వీటినిగురించి యిచ్చిన అభిప్రాయాలు నిజమైనవని బోధపడగలదు. ఇందుకొక వుదాహరణగా యీ మధ్యనే బహుమతిపొందిన "విజయనగర సామ్రాజ్యమనే" నవలను పరిశీలిద్దాము. ఈ నవల ఎంతోగొప్పదని దండోరా వేసి మరీ చెప్పుకుంటున్నారు.

ఇదియెంతో అసంగతమని సంకోచించకుండా "విజయనగర సామ్రాజ్య" నవలారచయిత పీఠికలోనే వొక వోకవిషయం పేర్కొంటున్నారు. 1913 ఏప్రియలు 28వ తేదీన ఏదో కథ అందులోనూ చారిత్రకనవల రాద్దామనే కుతూహలం కలిగి భారతదేశచరిత్రను చదువనారంభించిరట! అదేసంవత్సరం మేనెల మొదటి తారీఖున నవలారచన కుపక్రమించి, అదే నెల 26 వ తేదీనాటికి నవల ముగించిరట! తమ నవలలోని కథాపీఠికకు వలయు చారిత్రకవిషయాలను లక్ష్మణరావుగారి మహమ్మదీయమహాయుగమునుండి నవలాకారుడు సేకరించితి నని చెబుతున్నారు. అయితే యీ నవలారచనకు కావలసిన సమాచారం శ్రీ లక్ష్మణరావుగారి మొత్తం పుస్తకములో పన్నెండుపేజీలకు మాత్రం కుదించబడింది. ఇంత కుద్దింపుకల చాలీచాలని చారిత్రకవిషయాలను మాత్రమే ఆధారంగా తీసుకుని రాసిన నవల ఎలావుండవలెనో అలాగు నేవున్నది. తాము ఏ చారిత్రకదశయందలి ఘట్టాలను నవలగా రచింప పూనుకున్నారో, ఆ చారిత్రకదశను గురించి "నవలిక" జరిపిన

పరిశోధన యింతస్వల్పం! ఇట్టి స్వల్పపరిజ్ఞానంతోనే నవల మొదటిప్రకరణం ఆరంభమవుతుంది! సివెల్సు రాసిన "విస్మృత సామ్రాజ్యము" అనే ఆంగ్లగ్రంథం చదవడానికి కూడా రచయిత పూనుకోలేదు. నలుగురికీ తెలిసిన చారిత్రక విషయాలుకూడ నవలాకర్తకు తెలియకపోయెను! తాళికోట యుద్ధవర్ణన నవలలో విచిత్రం. తిరుమలరాయడు రామరాజు సోదరుడు. మూడవ రాజవంశంలో మొదటిరాజు. ఇతణ్ణి నవలారచయిత నిష్కారణంగా తాళికోట యుద్ధంలో చంపివేస్తున్నాడు. తాళికోట యుద్ధానంతరం తిరుమలుడు కన్నడరాజ్యాన్ని పరిపాలించాడు. ఈ చిన్న విషయం శ్రీ లక్ష్మణరావుగారి గ్రంథాన్ని కొంచెం జాగ్రత్తగా చదివివుంటే నవలారచయితకు తెలిసివుండేది. ఆయన యింతటి పొరపాటుపడేవాడు కాదు. తాళికోటయుద్ధానంతరం తిరుమలుడు వొక ప్రబంధాన్ని అంకితం పుచ్చుకున్నాడు. ఈ ప్రబంధం వొకరకపు పద్ధతికిదోవతీసి కృత్రిమమైన అనేక ప్రబంధాలకు మాతృకవంటిదయింది. ఆంధ్రసాహిత్యంలో ఆమాత్రపు యీమాత్రపు పరిచయమున్న పిల్లవానికైనా తెలిసే యీ విషయం చారిత్రకనవలను రాసేవారికి తెలియక పోవడం క్షంతవ్యంకాదు.

ఈ నవలలో పరిపోషితమయిన రెండు సంగతులను గురించి మాత్రమే ముచ్చటించి, యిది యెంత అసంగతమైన రచనో చూపిస్తాను. నాటిరాజకీయ మహారూపకంలో ప్రధానమైన ముగ్గురువ్యక్తులను నవలారచయిత యేవిధంగా పాత్రీకరించాడనేవిషయం, తాళికోటయుద్ధాన్ని యేవిధంగా వర్ణించ

గలిగాడనే సంగతి, ఈ రెండూ చరిత్రకు సన్నిహితంగానైనా నవలలో పోషింపబడినవా అనే ప్రశ్నను కొంచెం తీసుకుందాము. ముందు యుద్ధఘట్టవర్ణనను పరిశీలిద్దాము.

నవలలో వర్ణితమైన యుద్ధవృత్తాంతం అబద్ధాలకు పెట్టిందిపేరు. 'నవలిక' చెప్పే విషయాలు చాలా తమాషాగా నవ్వును పుట్టిస్తున్నాయి. ఫెరిష్తా అనే చరిత్రకారుడు రాసిన విషయాలు నవలాకారునకు యెలాగూ తెలియవు. దాని కేమి; ఇంగితజ్ఞానంకూడా ఎరుగని వ్రాతలను ఏమి అనవలె ? పౌరాణిక యితిహాసాలలోలాగున యిందులోని రాజులు సేనానాయకులు వొకే యుద్ధరంగంలో పోట్లాటారు. సేనానాయకులు తమతమ కాపలాస్థలాలను విడిచిపెట్టి నవలాకారుడు ఎక్కడకురమ్మంటే అక్కడికి ఎప్పుడుపిలిస్తే అప్పుడు ప్రత్యక్షమవుతూవుంటారు. నవలలో నాటకీయతకోసం రచయిత వీరిని చీటికీమాటకీ తన చిత్తమొచ్చినరీతిని అటూయిటూ తిప్పుతూనేవుంటాడు ! సైనికశ్రేణులు చిందరవందరగా చెల్లాచెదరై వొక వరసా వాడీ లేకుండా యుద్ధరంగంలో పోట్లాంటాయి. ఫెరిష్తా గ్రంథాన్ని అనుసరించేనని చెప్పుకున్న సివెల్ను డా యీ విషయం తప్పుగానేపేర్కొన్నాడు. విజ్ఞానచంద్రికామండలి సంపాదకులు ఫెరిష్తా యేమివ్రాశాడో చూడకుండానే సివెల్నుపై ఆధారపడ్డారు. ఇక నవలారచయితమాట చెప్పే దేముంది ? సైన్యం యుద్ధరంగంలో యెలాగున తీర్చివున్నదో విడిచిపెట్టి రచయిత తన ఊహాలతోపాటు సైన్యాన్ని పరుగు లెత్తించాడు. యుద్ధరంగాన రామరాజు ప్రధాన సైన్యం మధ్యభాగంలో వుండవలసివుండగా దానిని రచయిత కుడి

భాగాన నియుక్తపరచి వర్ణనలకు దిగాడు. వేంకటాద్రిపై న్యాన్ని యుద్ధరంగ మధ్యభాగాన వుంచి చిలవలూ, పలవలూ అల్లుకు పోయాడు.

ఈ యుద్ధంలో యిరుపక్షాలతరఫున అనేక వేల లక్షల మంది పోరాడారు. ఇంతమందిలోవున్న యుద్ధరంగంలో ఆదిల్షా యెక్కడవున్నదీ చటుక్కున పోల్చుకొని ఆ తిరుమల రాయడు అతనిమీదికు హఠాత్తుగా లంఘిస్తాడు. ప్రమాదంలో చిక్కుకున్న ఆదిల్షా ప్రాణరక్షణార్థం అనేకమంది ముస్లిం సైనికులు హుటాహుటీవచ్చి అక్కడ వాల్తారు. వేంకటాద్రి యిది గమనించి తన శ్రేణినీ, వ్యూహాన్నీ వొదిలేసి ఆదిల్షాపై విరుచుకుపడతాడు. ఇక నేముంది? ఆదిల్షా యేనుగును తిరుమలరాయుడు నేల కూలుస్తాడు. ఆదిల్షా యేనుగుమీంచి కిందకురికి ప్రాణం దక్కించుకుందుకు పలాయనం చిత్తగిస్తాడు. తిరుమలరాయుడు ఆదిల్షాను పట్టుకొని వెంటనే చెంతాడంత ఉపన్యాసం ఆరంభిస్తాడు. ఇదంతా నవలలో వర్ణించిన చరిత్ర. ఇక తిరుమలరాయుడిఉపన్యాసం ఉదహరించి చూపుతాను: "ఓరీ! పాపాత్ముడా! హీనుడా! కుక్కా! నిన్న మొన్నటి వఱకు తండ్రీ! తండ్రీ! యని మా యన్నగారిం బిలుచుచు శత్రువులతోఁ గలిసి నేడు యుద్ధమునకు వచ్చితివా? నేటితో నీ పాపములు సర్వము తగిన ఫలము నందుచున్నవిలే. నీవంటి పితృద్రోహులకు ... మాతృద్రోహీ!" ఈ ఉపన్యాసమిలాగ కొనసాగినతరవాత గ్రంథకర్త వర్ణిస్తున్నాడు: "ఆదిల్ శాహీ కనులనుండి నీరు స్రవించెను. ప్రాణముపోవునని యతడు లోలోన నేడ్వసాగెను. ఏమి చేయుటకును దోచలేదు. అతఁడు

చేసిన ద్రోహములను, పాపములను సతతంబుస్మరించెను. దుఃఖించుచుండెను ... అతని సైన్యములన్నియు నావలకే పారిపోయెను. కాని యింతలో నొక తురుష్క సైనికుం డచ్చటికి పరుగెత్తివచ్చి యా తిరుమలరాయని హస్తమును హఠాత్తుగా తెగనఱికెను. అతడు వ్రేటుతిన్న పెద్దపులివలె రెండవచేతం గత్తింగైకొని యా తురుష్కుంబొడిచి విజృంభించెను. ఇంతలో ఆదిల్‌శాహ పారిపోయెను."

రామరాజు మరణవార్త వినగానే వికలాంగుడైతేనేమి, తిరుమలుడు హుటాహుటీ అక్కడకు పరుగెత్తుకెళ్ళాడు. కాని ముస్లింలు వంచనచేసి అతణ్ణి చంపివేశారు!

వేంకటాద్రిసైతం యిదేవిధంగా "చనిపోయిన తన అన్నగారిని" చూసేందుకు వెళ్ళాడు. ఒక ముస్లింసైనికుడు అతణ్ణి ఎదుర్కొని అతని తల రెండుముక్కలయ్యేట్టు నరికివేశాడు. ప్రాణంపోతున్నప్పుడుకూడా, గిలగిల కొట్టుకుంటున్నప్పటికీ, వేంకటాద్రి తనపైనపడిన ముస్లింయోధుణ్ణి చంపివేశాడు. ముస్లించేతులో మరణించడం అవమానకరమని వేంకటాద్రి చివరకు తానే ఆత్మహత్య చేసుకున్నాడు.

నవలలో వర్ణించబడిన యుద్ధఘట్టాలలో కొన్ని మచ్చుతునకలనుమాత్రమే నేను మీాద ఉదహరించాను.

దక్కనును పాలించిన యిద్దరు అతిసమర్థులైన ముస్లిం రాజులను తన నవలలో వట్టిపిరికిపందలుగా చిత్రించడమే రచయిత చేసిన అపరాధం. కుటిలురైన యీ ముస్లిం ఏలికల దుష్టపన్నాగాలకు రామరాజు మోసపోయాడని చూపడం రచయిత ఉద్దేశంవలె కనిపిస్తున్నది. కనక నవలారచయిత

రామరాజును వొట్టి తెలివితక్కువ దద్దమ్మగా చిత్రించాడు. నిజంగా రామరాజు తన జీవితకాలంలో అనేక అంతర్యుద్ధాలు, కలహాలు చవిచూసినట్టి పురుషుడు. విజయనగరసామ్రాజ్య సింహాసనంమీద నామమాత్రమైనవ్యక్తిని అధిష్ఠింపచేసి వాస్తవానికి తానే రాజరికాన్ని నడిపాడు. చరిత్రలో కనిపించే రామరాజువేరు; నవలలో చిత్రింపబడే రామరాజువేరు; ఇద్దరికీ యేకోశానా పోలిక కనిపించదు!

బీజపూరుసుల్తాను ఆదిల్షా, రామరాజుతో అతిధైర్యమైన రాజకీయవిధానాన్ని చేపట్టి స్నేహంసంపాదించాడు. ఈ విషయాన్ని ఫెరిష్తా తన గ్రంథంలో పేర్కొన్న విధం గమనించతగ్గది. రామరాజుకొడుకు మరణించగా అతనికి తన సానుభూతి తెలిపేనిమిత్తం ఆదిల్షా స్వయంగా వందగుర్రాలపై భృత్యులు వెంటరాగా, విజయనగరం బయలుదేరేడు. రామరాజు భార్య ఆదిల్షాను తన కుమారునిగా సంభావించేదని ఫెరిష్తా తన గ్రంథంలో పేర్కొంటాడు. ఆదిల్షా రామరాజుల మైత్రి కేవలం రాజకీయమైనదికాదని అంతకుమించినదని దీనిని బట్టి నాభావం. బ్రిగ్స్ అనే చరిత్రకారుడు ఆదిల్షా, రామరాజుకు "దత్తుడ"ని పేర్కొంటున్నాడు; కాని దానికి మూల గ్రంథాలలో ఆధారంకనిపించదు. ఆదిల్షా తనవద్దకురాగా రామరాజు సగౌరవంగా ఆదరించాడు కాని, ఆదిల్షా వెళ్ళుతున్నపుడు లాంఛనంప్రకారం అతణ్ణి కాస్తదూరమైనా సాగనంపలేదు. ఈమాత్రపు లాంఛనాన్ని పాటించకపోవడం ఆదిల్షా తనకు అవమానకరంగా తలపోశాడు. రామరాజుచేసిన యీ అవమానం అతనెన్నడూ మరిచిపోలేదు.

ఈ సంఘటననుబట్టి ఆదిల్షా పౌరుషం ఆత్మాభిమానం గల పరిపాలకుడనీ, తన వ్యక్తిత్వంమీద తనకెంతో గౌరవం కలవాడనీ స్పష్టపడుతున్నది. ఏదో వొక రాజకీయ ప్రయోజనంకోసం రామరాజుముందు తనుతానే తగ్గించుకునే వ్యక్తిత్వం కలవాడుకాడు ఆదిల్షా.

కాని నవలారచయిత ఆదిల్షాను రామరాజు కొక మైనాతీగానూ, యిచ్చకాలాడి ఆత్మగౌరవాన్ని అమ్ముకునే వాడుగానూ చిత్రించాడు. రామరాజు చూస్తూండగానే, అతని యెరికలోనే ఆదిల్షా విజయనగరంవచ్చి స్థిరపడిపోయి, యథేచ్ఛగా అసహ్యాకరంగా రాచకార్యాల్లో వేలుపెడతాడు. లావాదేవీల్లోకి దిగుతాడు.

అంతఃపురమందిరంలోనికిసైతం తనరాక ముందు తెలియచేయకుండానే రామరాజువద్దకు వెళ్ళి సలాములుచేస్తాడు. రామరాజు, ఆదిల్షాపెట్టిన సలామునైనా అందుకోడు. కాని కుర్చీలో కూర్చోమని సౌజ్ఞమాత్రం చేస్తాడు. రామరాజును ఆదిల్షా తన యజమానిలా భావించి యెంతో వినయవిధేయతలతో సంబోధిస్తాడు. రామరాజుమాత్రం ఆదిల్షాను సేవకుణ్ణి పిలిచినట్టు యేకవచనంలో సంబోధిస్తాడు !

ఆదిల్షా రామరాజుల మధ్య జరిగిన సంభాషణలో ఆదిల్షా యిలా చెప్పుకుంటాడు : " అవును. శాంతస్వభావులగు హిందువులు మహమ్మదీయులవలన జాలబాట్లు పడినారు. ఆ పాపఫలమును వీరనుభవింపక తీరదు. దేవుని యవతారములు తమవంటివారే. తప్పక తమరే ధర్మరక్షణకుఁ బూను కొనవలయును. నేను మహమ్మదీయుఁడనయినను నాకు

హిందూమతమునందు ప్రీతి చాలఁగలదు. ధర్మమెచటనుండునో అచట జయముకూడ నుండును."

నవలలో చిత్రీకరించబడ్డ యిబ్రహీం పాత్రకు తాను ఆదిల్షాకు వ్రాస్తున్న ఉత్తరం ఎవరికంటైనా పడుతుందేమోననే సంకోచంలేదు. ఎవరైనా దారిలో అడ్డగిస్తే తన ఉత్తరం పట్టుపడుతుందనే భయంలేకుండా యిలాగున లేఖ రాస్తున్నాడు: "...ఆ విజయనగరసామ్రాజ్యము పేరువిన్న గుండెలు పగిలిపోవుచున్నవి. ఎంత సామ్రాజ్యము! ... అది మనకుఁ బ్రక్కలోని బల్లెము...కాని మీ రన్నట్లు వారినియుద్ధములో జయింపలేము. స్నేహము నటించుచునే వంచించి విజయ మందవలెను. ఆ యాంధ్రవీరుల పేర్లు తలపగనే గుండెలు వ్రక్కలగుచున్నవి! అట్టి సామ్రాజ్యముతోడను, ఆ సైనికుల తోడను మనమెల్లరమునుగూడ గలసి యెదుర్కొనినను జయింపజాలము..."

అలీఆదిల్షా, యిబ్రహీం ఆదిల్షా లిద్దరూ సాహిత్యాన్నీ కళలనూ పోషించినవారు. అనేక కట్టడాలతో, శిల్పాలతో బీజపూరు నగరాన్ని అలంకరింపచేసిన మొట్టమొదటి సుల్తాను ఆదిల్షా. అతనివద్దకు అక్బరు రెండు రాయబారవర్గాలను పంపించాడు. అతని ఉత్తరువులపైననే జుమ్మామశీదు, షాజీపూరు నిర్మింపబడ్డాయి. నగరఅగడ్తలను కట్టించినది యితనే. నగర అన్నివీధులకు నీరు అందేటందుకుగాను అక్విడేట్లను నిర్మించాడు.

ఆదిల్షా తన తండ్రినిసైతం లెక్కచేసేవాడుకాడనీ, మాటకుమాటా వొప్పగించి విమర్శిస్తూ వుండేవాడనీ మత

విషయాలలో మూర్ఖపు పట్టుదలలుగల తన తండ్రిని నిర్మొహమాటంగా ధైర్యంగా యెదిరించేవాడనీ ఫెరిస్తా వ్రాసిన కథలవల్ల మనకు స్పష్టపడుతున్నది.

దక్కను పాలించిన ముస్లిములలోకల్లా పాదుశా ఇబ్రహీంకుతబ్‌షా గొప్పవాడని చెప్పవచ్చును. విద్యలమీద అతనికి ఆదరణ హెచ్చు. అందులోనూ ప్రాచ్యదేశాల సాహిత్యమంటే మరీ అభిమానం. ప్రసిద్ధిగాంచిన యిద్దరు తెలుగుకవులు తమ కావ్యాలనీ సుల్తానుకు అంకితమిచ్చారు. హిందువులపై తమపోషకులుజరిపిన దండయాత్రలను, విజయాలను యీ కవులు స్తుతిస్తూ హిందూదేవుళ్ళతో వీరిని సరిపోల్చి వర్ణించారు. ఇబ్రహీంకుతుబ్‌షా గురించి ఫెరిస్తా తన గ్రంథంలో యిలాగున వ్రాశాడు: "కుతుబ్‌షా స్వయంగా యుద్ధంలో తన సైన్యానికి నాయకత్వం వహించినప్పుడు అతని సైన్యం ఓటమి ఎరుగునట్లు చరిత్రలో యెక్కడా చెప్పబడలేదు. అతని విడిదెలో ఆలోచనాశీలురయిన చతురతగల ప్రసిద్ధులుంటూవుండేవారు. సుల్తాను వీరిసలహాలను పాటిస్తూవుండే వాడు. న్యాయధర్మాలనుగురించి అవసరమైనపుడు సుల్తానుకు వీరు సలహాలిస్తూవుండేవారు. ఇతని అధికారం చెప్పలేనంతగ్గది. రక్షకభటులనిఘా దేశంలో హెచ్చుగావుండేది. తలమీద బంగరు పళ్ళెంతో నగలనుపెట్టుకుని వొక ముసలిదికైతం గోలకొండనుండి బెంగాలుకు, లేదా బీజాపూరుకో, అహమ్మదు నగరుకో యెట్టి దొంగలభయంలేకుండా ప్రయాణం చేయవచ్చును. ఆమె సొత్తుకు యెట్టి అపకారమూ జరిగేదికాదు. తెలంగాణాలో యీకాలంలోకూడా దొంగలభయం విపరీతంగావుంటున్నపుడు

యిట్టిభద్రతను సుల్తాను రక్షకభటులు కలిగించేవారంటే. సుల్తాను పరిపాలనాయంత్రం యెంతటిదో వూహించుకోవచ్చును. దండయాత్రలలో యితను జయించినవి, ప్రధానమైనవి కొండవీడు, రాజమండ్రి, కొండపల్లిలు. దానధర్మాలకు, పౌరసౌకర్యాలకు, రాజవంశస్థు లుండేందుకు సుల్తాను అనేక కట్టడాలను నిర్మించాడు.

గోలకొండ శిఖరంచుట్టూ ప్రాకారాన్ని నిర్మించాడు. ఇబ్రహీంతోటలు, గుల్షన్, అన్న సత్రవులు, ఇబ్రహీం పట్నం వద్ద చక్కని కోనేరు, హుస్సేన్‌సాగర్ మొదలైనవి ఇతను కట్టించినవే. మశీదులు, కళాశాలను అనేకం నిర్మించాడు. కుతుబుషా న్యాయపరిపాలనలో తెలంగాణా యీజిప్టువలె ప్రపంచాని కొక అంగడిగా రూపొందింది. తుర్కిస్థాన్, అరేబియా, పెర్షియాలనుండి వర్తకులు యిక్కడకు వచ్చేవారు. ఇక్కడ దొరికే వస్తువులకు ఆకర్షింపడి తరుచు వారొచ్చేటట్లు అంగడి కళకళలాడుతూ వుండేది."

తాళికోటయుద్ధంలో ముస్లింపరిపాలకులందరూ యేకం కావడానికి రామరాజు పూర్తిగా బాధ్యుడని చరిత్రలో స్పష్టంగా వ్రాయబడింది. తాళికోటయుద్ధంలో నవలాకారుడు వర్ణించినట్లు ముస్లింలు కుట్రలూ, కుహకాలూ పన్నేరనే కథకు చారిత్రకఆధారమేమీలేదు. రచయిత తన నవలలోని 209, 210, 211 పుటలలో వర్ణించిన దానినిబట్టికూడా రామరాజు అహంకారంతో, తలబిరుసుతో ప్రవర్తించాడు. అతని సైన్యం అహమ్మదునగరాన్ని ముట్టడించేటప్పుడు చాలాఅసహ్యకరంగా నడుచుకుంది. మశీదులను పడగొట్టి ముస్లింలను అవ

మానపరచింది. ఆదిల్షాకు రామరాజుకు జరిగిన సంధిషరతు లకు యీ చర్యలన్నీ పూర్తిగా విరుద్ధం.

నవలా రచయితకు చరిత్రలో యేవి జరిగినదో, జరగని దేదో తెలియదు. ఆయన అజ్ఞాన మపారం. ఈ విషయానికి ఆయన నవలే దాఖలా! ఇది కూడునా కూడదా అనే సంకోచ మైనా లేకుండా నవలా రచయిత కేవలం తన ఊహాలలో వొక దానిమీద యింకొకటి కట్టుకథలను పేర్చుకుపోయాడు. వివాద మేమీలేని చారిత్రక సత్యాలనుకూడా మార్చివేశాడు!

తెలుగుదేశంలో విజ్ఞానచంద్రికామండలి యెన్నో పుస్త కాలను ప్రచురిస్తున్నది. తమ కృషిని విజయవంతం చేసే టందుకు సంపాదకుడూ, మేనేజరూ శాయశక్తులా ప్రయత్ని స్తున్నారు. అయితే. వారి ప్రచురణమండలి బహుమతియిచ్చిన 'విజయనగర సామ్రాజ్యమ'నే నవలను పరికిస్తే దేశంలోగల అభిరుచులు యెలా వున్నవో తెలుస్తాయి. ఇదే యింగ్లండులో అయితే యీ నవలకు ప్రచురణకర్త అంటూ వొకడు దొరకక పోను! ప్రచురణకర్త దొరకకపోవడం మాట అలా వుంచండి. అసలు యిలాంటి నవలను యోచనగల యే యింగ్లీషువాడూ వ్రాసివుండడు. 'విజయనగర సామ్రాజ్య' నవలా రచయిత కున్న పరిజ్ఞానంకంటె కాస్తంత హెచ్చు పరిజ్ఞానం తన దేశం గురించి మామూలు ఇంగ్లీషువాడికి, బడిపిల్లవాడికి వుంటుంది.

నవలలో చారిత్రకయితివృత్తం యెంత బాగున్నదో భాషకూడా అంతే బాగుంది. సంప్రదాయసిద్ధమైన గ్రాంథిక మైనా కొంచెం సొగసులుతీరి వుంటే బాగుండేది. పైగా

నవలలో భాషాస్ఖాలిత్యాలనేకం. ఇలాంటిభాషను అవలీలగా యెవరైనా వ్రాయవచ్చును.

శ్రీ రామలింగారెడ్డిగారు తమ జాబిలో పరికొన్ని నవలల్ని చేర్చారు. కాని మొత్తం తెలుగునవలాసాహిత్యంపై శ్రీ రెడ్డిగారికి సదభిప్రాయం కుదరనట్లే కనిపిస్తున్నది. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి "రాజస్థాన కథావళి"ని గురించి చెబుతూ 'అది కాల్పనికమైనదికాదు; లేదా చారిత్రకగ్రంథమైనాకాదని' రెడ్డిగారు దానిని కొట్టివేశారు. శ్రీ లక్ష్మీనరసింహముగారిని యీనాటి ప్రసిద్ధరచయితగా అందరూ పరిగణిస్తూవుంటారు. ఆయన్ని బహుళప్రచారంగల రచయితగా అందరూ గుర్తిస్తారు. అలాంటపుడు శ్రీ రెడ్డిగారు ఆయననే కాదన్నట్లయితే దాని అర్థం ఆధునిక తెలుగుసాహిత్యాన్నే విముఖతతో త్రోసిపుచ్చుతున్నట్లు కాదా! ఈ గ్రంథాన్ని యింటర్మీడియటు పరీక్షలకు పెట్టారు. విద్వాన్ పరీక్ష కింతకన్నా మంచిపుస్తకం దొరకడం లేదన్నట్లు దీనినే నిర్ణయించారు.

రాజస్థానకథావళి ఇంగ్లీషులోవున్న "ఫ్రంటీ లేండాఫ్ దీ ప్రిన్సెస్సు" అనే గ్రంథానికి అనుసరణ. ఆ సంగతి రచయిత యెక్కడా చెప్పలేదు. దీనిని చిన్నపిల్లలకోసం ఫెస్టింగ్సు అనే ఆయన వ్రాశాడు. మూలగ్రంథాన్నీ తెలుగు పుస్తకాన్నీ సరిపోల్చి చూసినట్టయితే ఆంగ్లరచయితకున్న కళాచాతుర్యము తెలుగురచయితకు కొరవడిందని బోధపడుతుంది.

శ్రీ లక్ష్మీనరసింహముగారు రాసిన "హేమలత"ను యింటర్మీడియటు విద్యార్థుల 'నాన్డిటైల్డు స్టడీ' కోసమని పెట్టినారు. ఇది రాజస్థానకథావళికంటె -యేమీ మెరుగుకాదు.

మెడోస్ టైలరు నవలనుండి కొన్ని సంఘటనలు పాత్రలను గ్రహించి నొక దారీ తెన్నూ లేకుండా యీ నవలను లక్ష్మీనరసింహంగారు అల్లారు. ఫలానా పాత్రను సన్నివేశాన్ని ఫలానా గ్రంథంనుంచి తీసుకున్నామన్నా వారు గుర్తించినారు కారు. ఢిల్లీ పాదుషాకు వ్యతిరేకంగా హిందూరాజుల్ని యేకం చేద్దామనే రాజపుత్రవీరుని సాహసకృత్యవర్ణనలతో నవల మొదటిప్రకరణం ఆరంభమౌతుంది. దౌలతాబాదు రాజదూతగా అతిముఖ్యమైన రాజకీయవార్తను పట్టుకుని ఉదయపూరునకు బయలుదేరుతాడు. ఆగ్రాకు సమీపములోవున్న తన ముసలితండ్రినీ, తన కూతురును చూసిపడదామని కూడ సంకల్పిస్తాడు. దౌలతాబాదునకు ఉదయపూరు ఉత్తరాన వున్నది. ఆగ్రా మరివొక వందమైళ్ళ దూరాన యీశాన్యమూలను వున్నది. కొద్దిగా వివేకమున్న వాడెవడైనా ముందు తనకు అప్పగించిన రాచకార్యం ఉదయపూరులో పూర్తిచేసుకుని అటుపిమ్మట ఆగ్రావైపుకు బయలుదేరుతాడు. కాని యీ రాజపుత్రుడు ఉదయపూరుకు వెళ్ళకుండా దాన్ని దాటి ఆగ్రావైపుకు దారితీస్తాడు. దారితీసి ఉన్మత్తునిలాగ ఆగ్రాదాటి దారితప్పుతాడు. ఇద్దరు పెద్దరాక్షసుల వంటి మనుష్యులు యెదురయితే వారిని చూసీచూడగానే మూర్ఛపోతాడు. ఇంత పిరికితనం రాజపుత్రుడైన వీరుడని పేర్కొన్న యితనికి అంటగట్టడం యేమి సమంజసమో అవగాహన కావడంలేదు. అతను రాజపుత్రసైనికుడు. నడుతున్నదా రాచకార్యం నిర్వహించడంకోసం. దూరమూ హెచ్చు. ఐనా అతనిచెంత వొక ఖడ్గమైనా వుండదు! రాజ.

పుత్రవీరుడు తనతో తీసుకువెడుతున్న రహస్యపత్రాలను శత్రువులు చేతచిక్కించుకో గలిగారనే విషయాన్ని చెప్పడం కోసం యిలాంటి అసందర్భసన్నివేశాలను నవలారచయిత సృష్టించాడు. నవలలో తరువాత యీ రాజపుత్రుడు సన్యాసివేషంలో ఉదయపూరువద్ద ప్రత్యక్షమౌతాడు. ఈసన్యాసికి దేశభక్తి చెప్పలేనంత. కొన్నివందలమంది గూఢచారులు యితని చెప్పుచేతలలో మెలగుతూవుంటారు. పరిస్థితులను తన అదుపాజ్ఞలలో పెట్టుకో గల సమగ్రతగల యంత్రాంగాన్ని కలిగివుంటాడు. టయిలరు నవలలోంచి బంకిం చంద్రుడు ఈ రాజకీయ ఆచార్యులను ఎరువు తెచ్చుకుని తన నవలలో చిత్రీకరించాడు. సన్యాసుల వేషంలోవున్న రాజకీయజ్ఞులను బంకిం పాశ్చాత్యపద్ధతులలో చిత్రించాడు. బంకించంద్రుణ్ణి అనుకరించడం తెలుగు నవలా రచయితలకొక అంటువ్యాధి అయింది. దేశభక్తిని ప్రదర్శిస్తూ యతి వేషంలోవున్న రాజకీయపురుషపాత్రలేని చారిత్రకనవల ఒక్కటికూడా కనిపించదు.

బహుమతిపొందిన "విజయనగరసామ్రాజ్యము" యిటువంటియోగి పశ్చాత్తాపంతోనే ప్రారంభమవుతుంది.

వ్రాయబడ్డ, ప్రచురించబడ్డ చారిత్రకనవలలో "ఆంధ్రుల చరిత్ర" కొంత మెరుగైనది. స్వతంత్రమైన పరిశోధనలనుచేసి దీనిని వ్రాశారు. అయితే యిదీ వొట్టి రాజవంశావళిని యేకరువుపెట్టి ఆసక్తిని కలిగించదు. రాజులు మతసంస్థలకు ఎంతెంత ధనమిచ్చిందీ, యే యే దానధర్మాలనుచేసిందీ, యీ పుస్తకంలో వర్ణింపబడినది. కులాలనుగురించి స్పష్టంగా ఎటూ తేలని వివాదగ్రస్త విషయాలను ఈ గ్రంథం వివరిస్తుంది.

ఇప్పుడు మరొక విషయాన్ని గుర్తుకు తెస్తాను. ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో మాతృభాషల విద్యాబోధనం మీద వొక తీర్మానాన్ని శ్రీ రామారాయణింగారు ప్రతిపాదించారు. ఆ తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ సురేంద్రనాథ్ బెనర్జీ యిలా అన్నాడు: "భారతీయభాషలలో బెంగాలీ అభివృద్ధి ఐన భాష అయినప్పటికీ గణితభూగోళశాస్త్రాలను చక్కగా తెలియపరిచే సరియైన పుస్తకాలు ప్రస్తుతం మృగ్యం."

ఇదే అభిప్రాయాన్ని కొన్నేళ్ళక్రితం వంగీయసాహిత్యపరిషత్తు విచారణకమిటీముందు అనేక విద్యావేత్తలు వెలిబుచ్చారు.

బెంగాలీభాషకంటె తెలుగుభాషస్థితి మరీఅధ్వాన్నంగా వుందని వేరే మనం చెప్పనక్కరలేదు.

ఇంటర్మీడియటువిద్యార్థులకు ఆరువందలపుటలు వచనమైనా చదవడానికి విద్యాలయాల్లో పెట్టాలని శ్రీ శేషగిరి రంటున్నారు గాని యిది అతి భారమైనదని నా అభిప్రాయం. ఈ మధ్యనే యింటర్మీడియటువిద్యార్థులకు నాన్‌డిటెయిల్డ్ పేరుతో కొన్ని పుస్తకాలను వేశారు. ఇవి తప్పనిసరిగా చదవాలని వొక నియమం విధించారు. దానికితోడు యీ ఆరువందలపుటలవచనమూ పెడితే పిల్లవాళ్ళు గుక్కతిప్పుకుందుకుకూడా వీలుండదు. నాన్‌డిటెయిల్డ్ అనే పదంలోనే శ్రమ యేమీ లేకుండా చదువుకు పోవచ్చుననే అర్థంవుంది. కాని తెలుగుకు మాత్రం యీ అర్థం అన్వయించదు. ఏమీ అంటే వీటి పేరున తెలుగులో పెట్టిన గ్రంథాలు కొరకరాని కొయ్యలు. చదవాలంటే అంతా శ్రమే. ఈ పేరుతో పెట్టిన పుస్తకాలలోని

భాష రెండురకాలుగా వుంది. ప్రాచీన గ్రాంథికం; ఆధునిక మనే పేరుతో వ్రాసిన నేటిగ్రాంథికం. వ్యాసాలు వ్రాసే విద్యార్థులు ప్రత్యేకం ప్రాచీనవ్యాకరణాలమీద కృషిచేయ వలసివస్తున్నది. ఈ పేరుతో యింటర్మీడియట్ విద్యార్థులు పుచ్చుకుంటున్న "మోతాదు" చాలునని నా అభిప్రాయం. నేను ఇదివరకు చెప్పిన ప్రాచీనమిశ్రమకావ్యాలను ఇంటరువిద్యార్థులకువేస్తే చాలును. అంతకుమించి వారిని గ్రాంథికభాషా మోతాదు విద్యార్థులను పుచ్చుకోమనడం మంచిదికాదు.

ఇప్పుడు తెలుగు విద్యార్థికి కావలసినవి యివి: కావ్యభాషను, శైలిని సశాస్త్రీయ పద్ధతులమీద పరిశీలించడం; ఆధునికవచనరచనను గురించి చక్కగా తెలుసుకోవడం; సాహిత్యాన్ని విమర్శనాత్మకదృష్టితో అధ్యయనంచేయడం. వీటివలన విద్యార్థులకు సారస్వతాభిలాష హెచ్చుతుంది. ఆధునిక వచనం తెలుగువిద్యార్థుల మనోవికాసానికి ఉపకరించడం లేదు.

తెలుగులో సొగసైన ఉత్తమ వచనరచనలు వెలువడే వరకూ యిప్పటి వచనగ్రంథాలను చదవమని బి. ఏ. తరగతుల వారిని ఇబ్బందిపెట్టక పోవడమే మంచిది. మంచివచనపుస్తకాలు వచ్చేవరకూ కాస్త ఆగితే మన కొంపేమీ మునిగిపోదు!

* మద్రాసు కాంగ్రెసుమహాసభ

ఈసంవత్సరం మద్రాసు కాంగ్రెసురుతువు వేడుకలంతో చూడతగ్గ దృశ్యాలతో నిండిపోయింది. అగ్గస్కున్నట్లు నాకూ అన్నోటికళ్ళు వున్నవనే అనుకుందాం. పురుకూసకున్న కాళ్ళు నాకూ వున్నాయనే తలుద్దాం. అయినాసరే నేనీ కాంగ్రెసు వేడుకల దృశ్యాల్లో సగంవాటినైనా చూడలేక పోయేవాణ్ణి.

మొట్టమొదట నేను చూసిన ప్రదర్శనం భారతజాతీయ కాంగ్రెస్సేనని వేరేచెప్పనక్కరల్లేదు. ప్రదర్శనగాయిది నాకు ఆశాభంగమే కలిగించిందని చెప్పక తప్పదు. మనం పదిరూపాయల రుసుం చెల్లిస్తిమా వెంటనే మనల్ని బెల్టుతో వున్న వొకవలంటీరు 'జె' అనే బ్లాకుకు తీసుకువెడతాడు. ఇంతకంటె యీ వలంటీరు మరేమీచేయడు. మనం యేభోగట్టా అడిగినా మూతి బిడాయించుకుంటాడు. నాకొక వలంటీరుతో చిన్న చర్చపడింది:

---

* సూరత్ కాంగ్రెసు అనంతరం 1908 లో జరిగిన మద్రాసు కాంగ్రెసు మహాసభనుగురించి అప్పారావుగారు వ్రాసిన ఆంగ్లవ్యాసం. ఆంగ్లదినపత్రిక హిందూలో ప్రకటితము. మద్రాసు కాంగ్రెసుకు ఆహ్వానసంఘాధ్యక్షులు క. కృష్ణస్వామిరావుగారు. అధ్యక్షులు రసవిహారీఘోష్.

"మిస్టర్ వలంటీర్! అహాఁ! మాటవరసకే అనుకుందాం. మరి యీ టిక్కెట్టుమీద 'జె' అనే అక్షరంవుందికదా; దీన్ని దాని పక్కనేవున్న అక్షరం 'K' గానో, లేదా 'I' గానో మనం మార్చేస్తేనో?"

"అక్షరాలు యెన్నటికీ మారవు" ఈ విషయం తన కెంతో సూక్ష్మంగా తెలుసున్నట్టేచెప్పేడు వలంటీరు.

"అంతదబ్బున అనేయకు. అక్షరాలు మారు తూంటాయి. అందులోనూ గ్రామరులో."

"గ్రామరూలేదు; గ్రీమరూలేదు యిక్కడ; కాంగ్రెసు 'చరిత్రను' నిర్మిస్తోంది."

అతనీమాట అనేసరికి నాకు నోరు మూతపడింది. అతని మనోగతమైన యీ ఆలోచన, యీ వాక్యం, నిజమేనా అనే సంశయం పుట్టింది. చరిత్రను నిర్మించడమనే ప్రయత్నం కాంగ్రెసు యెప్పుడైనా చేసిందీఅంటే అది వొకేవొకసారి; సూరత్‌లో శ్రీ బాలగంగాధరతిలక్ కుర్చీలను గాలిలోయెగిరే టట్టు చేసినప్పుడు!

భూమికి అవతలప్రక్క యేముందో మనం చూడనట్టు, బ్లాకు 'జె'లో కూచుంటే యేదీ మనకు కనబడదు. ప్రదర్శనాన్ని చక్కగా చూడాలంటే ఆహ్వానసంఘసభ్యత్వం యెలాగో వోలాగ సంపాదించడంమంచిది. కాదూ, కష్టమేకాని, మరి వీలంటూవుంటే మనం ఆడవాళ్ళలాగ మారిపోవడం మరీ మంచిది. ఇందులో నీ కేదిష్టమైతే అది చేస్తేచేయ్; కాని, నీ పుణ్యామాయెను; బ్లాకు 'జె' లో మాత్రం అడుగుపెట్టకు; టిక్కెట్టువృథా. ఒకళ్ళకివ్వడానికి వీల్లేదు. కనక ముక్కముక్క

లుగా చించనైనా చింపుకోకాని బ్లాకు 'జె' లోకి మాత్రం ప్రవేశించకు. డబ్బుదండుగయిందని విచారించకు. ఏమంటే, యీరీత్యానైనా నీడబ్బు వొకళ్ళకి దానంచేశావు. లోనికి కారి వయ్యావు.

బ్లాకు 'జె' లో నువ్వు కూచొని చూస్తే సభలో నీకు కనిపించే దేదీలేదు; వినిపించే దంతకన్నా లేదు, పక్కవీధుల్లో పోతున్న బుయ్‌మనే కార్లధ్వనితప్ప! చెప్పొద్దూ నాకుకోపం లావయింది. వలంటీరు ఎవరైనా కనిపిస్తే నాలుగూ అడిగేద్దామనుకున్నాను. అయితే వొకటీ; అతను మాత్రం యిందాకటి వలంటీరంత జట్టీకోరు కాకుండావుంటేనే. అంత జట్టీకోరయితే నే నడిగేదిలేదు.

వలంటీరుకోసం అటుయిటూ చూస్తినిగదా, బ్లాకు మొదట అతను కూర్చునేకుర్చీ కాళీగావుంది. కాస్సేపుపోయాక మళ్ళీ చూశాను; యింకా కాళీగానే వుంది. ఇంక అప్పెప్పుడూ కాళీవే! పక్కబ్లాకులోనూ యింతే. ఇక్కడ, వలంటీరుండాలి కదా యేమయినట్టు? కొంచెంసేపు పోయాక లేడీసు బ్లాకువద్ద వలంటీరు అడావుడిగ అటుయిటూ తిరుగుతున్నారు. కుర్చీలూ బెంచీలు సర్దుతున్నారు!

బహుశా పొడుంపట్టుకోసం కాబోలును, వొక వలంటీరు నన్ను తోసుకుని పోతుంటే అడ్డేశాను: "చూడండిటూ; అహాం మాటవరసకే అంటున్నానూ, నన్ను ఆహ్వానసంఘంలో పారేస్తేనో అని?" ఆహ్వానసంఘం సభావేదికకువొక భాగమంతా ఆక్రమించుకుని కూర్చుంది. నా ప్రశ్నకువలంటీరు నోరుతెరిచి ఆశ్చర్యం వెళ్ళబుచ్చాడు.

"అది నాపట్లు కాదు !"

"ఎందుక్కాదూ ! మీరు తెలుసుకుంటే !"

"అహాఁ?"

"అక్కడ కూచుని వాళ్లంతా యేమిటిచేస్తున్నట్టు ? నాకాస్త చెబుదురూ !" చిన్న రంగ ఆరంభించాను.

"ఏం చేస్తున్నారా ? వచ్చేవాళ్ళని ఆహ్వానిస్తున్నా రనుకుంటాను."

"భలేవసమాట. సరిగ్గా మీకు చెప్పిందే వాళ్ళు చేయడం లేదు. తింగురంగాని తీవిణీ వేసుకుని కూచున్నారు. బిళ్లకుడుం లాటిరూపాయలు వొకటూ రెండా...ఇచ్చుకున్నాను. ఒక్కడూ వచ్చి నన్ను రిసీవ్ చేసుకోండే! మీరేం మాట్లాడరేం ? బాబ్బాబూ... వాళ్లని బ్లాకు 'జె'కి వెళ్ళమనిపంపుల యిప్పుడొచ్చేవాళ్ళని రిసీవు చేసుకుందుకు అదే తగినబ్లాకు."

"నాకిదంతా గొడవగొడవగా వుందిసార్ ! నన్ను మీరు అన్యాయంగా చట్టవ్యతిరేకంగా అడ్డగిస్తున్నారే ! అవతలకి పోనీయండినన్ను." కాంగ్రెసు ప్రెసిడెంటు దగ్గరనుంచి వలంటీరు దాకా, వీళ్ళల్లోచాలామంది చట్టానికి విధేయులని సూటిగా నాకు బోధపడిపోయింది. సరేనని వలంటీరును వెళ్ళిపోనిచ్చాను.

సభావేదికమీద యెవరో నించునట్టు కనిపించింది. కరతాళధ్వనులు మిన్నుముట్టాయి. "ఆయనే కృష్ణస్వామిరావుగారంటే" అనే గుసగుసలు వినవచ్చాయి. నా సంతోషాని కంతులేదు. వ్రాసుకున్న కాగితాల్ని చేత్తోపట్టుకుని అదేపనిగా

ఆయన వొక్కొక్కటీ తిప్పుకుపోతున్నాడు. ఒక్కొక్క పేజీ అయిదేసి నిమిషాలు. నాకు కనిపించినదల్లా యింతే! అప్పుడప్పుడు వొక్కొక్క అక్షరం యేకాకిగావచ్చి నా చెవిదగ్గర వాలడంకద్దు. ఆయన ఉపన్యాసంలో పోని వొక్కొక్క అక్షరమే; వింటున్నప్పుడల్లా 'శెభాషం'దామని మనసుపుట్టింది. అయితే నా కొకటే భయం. 'శెభాష్ శెభాష'ని అరిచానా, స్త్రీల బ్లాకు దగ్గరున్న వలంటీర్లపనీ చెరిపినవాణ్ణవుతాను; వేదికమీద కునుకుపాట్లుపడుతున్న ఆహ్వానసంఘసభ్యుల నిద్రా చెరిపినవాణ్ణవుతాను. పోనీ ఏమీ కనిపించకపోతే మానె, నిద్రయినా వస్తుందాఅంటే నాకదీరావడంలేదు! ఊసుపోక 'జె' బ్లాకులో వున్నవాళ్ళం కబుర్లు చెప్పుకుంటున్నాం. గంభీరమైన అధ్యక్షోపన్యాసంకూడా మాకు వినిపించి మా సంభాషణకి అంతరాయం కలిగించదలుచుకోలేదు. మధ్యమధ్య కరతాళధ్వనులు మాత్రమే మా దృష్టికంతరాయం. మాట్లాడినవారిలో వొక్క ఉపన్యాసకుడుమాత్రమే ధాటీగాఉపన్యసించాడు. ఇంత ధాటీగా ఉపన్యసించేడనే కాబోలును, ఆయన్ని అంతా "మన్రోల్కర్" అన్నారు. ఇంతకుమించి మాకేమీ వినిపిస్తే మీరు వేసినవొట్టు. మిగిలినదంతా నిశ్శబ్దం. కవిహృదయాన్ని పరవశంచేసే, మానిని మైమరిపించేటంతటి నిశ్శబ్దం. ఈ నిశ్శబ్దంలో అధ్యక్షుని ఉపన్యాసం దూరానపారే సెలయేరులాగ వినిపించేది. వినిపించడమంటే ఉపన్యాసంలోని మాటలుకాదు; గొణగొణ ధ్వని!

నాటి సమావేశం ముగిసేసమయానకు మా సంభాషణ రసకందాయంలో పడింది. బ్లాకు 'జె'లో మనం యింతసేపూ కూర్చున్నందుకు రేపట్నుంచైనా ప్రత్యేకరుసుం మనమే

వాళ్ళ దగ్గర్నుంచి నమూనాలు చేసుకోవలసుంటుందని నేను ప్రతి పాదించాను. అందరూ యిళ్ళకు వెళ్ళిపోతున్నారు. స్త్రీల నందరినీ కాస్తదూరం సాగనంపి అంతా వెళ్ళిం తరువాత వలం టీర్లు "ఫైల్లో" నుంచున్నారు. నేనొక వలంటీరును మెల్లగా సమీపించాను. ఇతను అందర్లోకి డాబుగాకనిపిస్తున్నాడు. తానొక పెద్దలాగ వ్యవహరిస్తున్నాడు. ముఖ్యుళ్లాగ అవుపిస్తు న్నాడు. ఆయన్ని నాసందేహ నివృత్తికోసం యిలా అడిగాను : "ఈవ్యవహారమంతా మీచేతులమీదే నడుస్తోందనుకుంటాను."

"నో, నో."

"సరే; అయితే దీన్ని నడుపుతున్నవాళ్ళెవరో వారికి యీ చీటీయివ్వండి". "ప్రదర్శనా వ్యవహారంలో ఆరితేరిన వొక స్నేహితుడి సూచనలు" అని వ్రాసి ఆయన చేతిలో వొక కాగితం వుంచాను.

"ఎవరయ్యా ఈ 'డీ' అంటే, నువ్వా, నేనా ? అసలు మీ రెవరు ?"

"నేనా ? నేను అమితమైన మితవాదిని. మితమైన తీవ్ర వాదిని."

నే నంటున్న మాటలు ఆయన అర్థంచేసుకోలేదు.

ఇక యెవరు అర్థం చేసుకుంటారు ?

'కాంగ్రెసు ప్రదర్శనాన్ని చక్కగా నడిపేందుకు నిపుణు డైన వొక స్నేహితుని సూచనలు' :

(అ) ఈ ప్రదర్శనాన్ని యేర్పాటుచేయడంలో మీ ఉద్దేశం దీన్నొక ప్రహసనంగా లేదా వొకవ్యాపారంగా

నిర్వాహకులారా! దీన్ని మీరు ప్రహసనంగా నడపదలచుకుంటే నోయక, ఇప్పుడున్న యేర్పాట్లు పకడ్బందీగా వున్నాయి. ఉన్నవి సరిపోతాయి కానీ అయినా నాకొక సలహా. పెండాలకు అవతల ప్రేక్షకుల్ని కూర్చోబెట్టి పెండాల్ కప్పుమీద ఆహ్వాన సంఘాన్ని హాయిగా కూర్చోమనండి. మరో నాటకంటె వారు అక్కడుంటేనే తాము చేయవలసినపనిని సక్రమంగా చేయ గలుగుతారు.

(ఆ) ప్రహసనంగా కాకుంటే కేవలం దీనిని వ్యాపార సరళిలో నడపదలచుకున్నారూ! యేముందీ, ఇంతకంటె రుసుము లను హెచ్చించండి. టిక్కెట్లు తక్కువధరలకు అమ్మకండి. ఇది నా సలహా. మొట్టమొదట అధ్యక్షుడితోనే యీ వ్యవహారం ఆరంభించండి, పదివేలకు తక్కువైతే అధ్యక్షుని హోదాకు నామర్దాయే. విహారీబాబు ఆమాత్రం చెల్లించుకోగలరు. పది వేలరూపాయలు యిచ్చుకోగల తాహతువున్న వాడు పదివేలనూ చెల్లించడమంటే అతనికి దేశంలో ప్రతిష్టా హెచ్చుతుంది. ప్రదర్శ నానికా, డబ్బువస్తుంది. స్త్రీలకు సభావేదిక ఉచితం. మిగిలిన వారికి పదేసివేలు రుసుము. అలాఅయితే ఆహ్వానసంఘుసభ్యులు వేదికమీద క్రిక్కిరిసలాడరు. అధ్యక్షుడికి ఉక్కపోయదు. హాయిగా గాలి పీల్చుకుంటాడు. ఫేను అక్కరలేదు. అప్పుడు ఆహ్వానసంఘు సభ్యులు అన్ని అక్షరాలుగల శ్లోకుల్లోనూ సద్దు కుంటారు. పదవులను ఉద్యోగాలనుబట్టి టిక్కట్లను తరగతుల వారీగా విడదీయండి. మొదటి తరగతి టిక్కెట్టు ఏభై రూపా యలు. మూడో తరగతిది యిరవై. దీనికొక్కదమ్మిడీ తగ్గించ

కండి. ధరపడిపోతుంది. కానీ మీకు పుణ్యముంటుంది, ఆ బ్లాకు "స్తా" మాత్రం రద్దుజేసేద్దురూ!

(ఇ) సభావేదికమీద చిన్నచిన్న తోలుబొమ్మలాట లాంటి ప్రయోజనంలేదు. ఊపిరితిత్తులు బలంగావున్న సురేంద్ర నాథ్‌బాబు వంటి ప్రదర్శకులనే ఎన్నికచేసి తమ ఉపన్యాసాలను అనర్గళంగా చదవమనండి. గ్రీకు నాటకాలలో పాత్రధారులుధరించే మాస్కులను వీరు ధరించవచ్చును. (ఈ) స్త్రీల బ్లాకువక్ష వలంటీర్లను గుమిగూడనీయక వెళ్లిపొమ్మనండి.

మర్నాడు నేను కాంగ్రెసు సభాప్రాంగణంలోనికి అడుగుపెట్టగానే వొక వలంటీరు సరాసరివచ్చి ఉద్యోగ అధికారంతో "ఆ కాగితంవ్రాసిన 'గ్రంథకర్త' నువ్వేనా? అని ప్రశ్నించాడు. ఇక నేను కాస్త 'నిషూ' గా వుంటేనే కాని లాభంలేదనుకున్నాను. "జేబులో మీరు కొబ్బరికాయ పెట్టుకొనిరాడం మెచ్చుకోతగ్గ ఐడియా?"

"కొబ్బరికాయా యిదీ! హాఁ! యిలాటి చిలిపిప్రశ్నలు అడగడానికి నీకు నోరెలావచ్చిందయ్యా?...ప్రోగ్రాం కాయితాల్ని చూసి కొబ్బరికాయంటాడూ! అహాయ్! కొబ్బరికాయ! కొబ్బరికాయ!"

"అబ్బే! వాతావరణం పసందుగావుందేమో, కొబ్బరికాయ కొట్టుకొచ్చిందేమో అనుకున్నాను; ప్రోగ్రాములు మా ప్రేక్షకులకు, సామాన్యులంకదా మరి, అందుబాట్లోలేవు. వేదికమీదజరిగే తమాషాల్ని తలుచుకుని ఆనందించడమే మా ప్రోగ్రాంలు. ఎంత ఆనందం కావాలంటే అంత సరదాగానూ ఊహించుకోడమే మాపని."

"ఈ మాటలకేంగాని ... ఆ మెమో రాశిన గ్రంథ కర్తవు నువ్వేనా ?"

"నేనే అనుకుంటూ మాటవరసకి! అయితే జరిగేదేమిటి?"

"ఏమీ జరగదు. నాతో నువ్వు రావడమే జరుగుతుంది. మా కెప్టెను దగ్గిరకి పద!"

ఆయన వెంట బయలుదేరి వెళ్లాను. కెప్టెను ఆఫీసులో నిశ్చలంగా యేదో ధ్యానిస్తూ కూచున్నాడు. నాముట్టుకు నాకు ఆలోచనన్నా, ధ్యానమన్నా యెంతో ప్రేమ. నన్ను చూసి కెప్టెను ఏమీ మాట్లాడకుండానే కూర్చోమని సౌజ్ఞ చేశాడు. ఏదో కాగితం తీసి నా ముందరికి విసరిపారేశాడు. తెరిచి చూస్తునుకదా, కాగితంమీద యీ క్రింది 'పేరడీ' కనిపించింది:

"Tell me not in scornful numbers
Congress is an 'empty' show
For though many a delegate slumbers
Seats are 'full' in every row.

Congress is earnest! Congress is real!
Self - Government is its goal;
Acton said, a high ideal
Is always good for the human soul!

In the Congress field of battle,
In constitutional strife,
Indulge internal rattle,
Never lift a chair for life.

Lives of Moderates all remind us
We should wisely keep from crime;
Open sedition only finds us,
Shelter in a far - off clime !

Let us then lie up and Speaking,
Speaking at a furious rate;
Not always some benifit Seeking,
Learn to be loyal and to wait."

* దీనికి తెలుగుగీతం :

పాడవోయ్ కవీ ! కాంగ్రెస్ ఒక
భజనసమాజం మాత్రమే అనీ !
ప్రతినిధులంతా నిద్రపోయినా
భవనం క్రిక్కిరిసిన సత్రమేసుమీ !

కాంగ్రెస్ నిత్యం, కాంగ్రెస్ సత్యం !
స్వపరిపాలనం కాంగ్రెస్ గమ్యం !
ఆత్మ అనే దీపం వెలిగేందుకు
ఆదర్శమనే తైలం ముఖ్యం !

కాంగ్రెస్ యుద్ధం - రూల్సు ప్రకారం
కాగితాలలో - నామకార్థకం
అడపాదడపా అంతఃకలహం !
అయితే బిల్‌కుల్ అహింసాత్మకం !

మితవాదులు నేర్పే గుణపాఠం
ఏయే ఎండల కాయా గొడుగులు !

---

*"ప్వామవేదం" అనే పేరున మహాకవి శ్రీశ్రీ చేసిన స్వేచ్ఛానువాదం'

కాదని బరిదిగి తిరగబడితే
ద్వీపాంతరమే ! లేదిక తిరుగుడు !
కావున జోరుగ కంఠశోషగా
వుపన్యసిస్తూ నుంచుందాం !
అస్తమానమూ లాభించూడక
రాజభక్తితో పొంచుందాం ?

నామానాన నేనీపద్యం చదువుకుంటున్నాను. కెప్టెను చెవిలో వలంటీరు యేదోగుసగుసమంటున్నాడు. సందేహం లేదు; యేదో పెద్దరాజ్యాంగవిషయమయ్యే వుంటుంది, ఆ గుసగుస !

పద్యం చదువుకోవడం అయింతరువాత అన్నాను కదా, "ఈ పద్యంలో ఆఖరి రెండుపాదాలూ సాటిలేనివండీ ! మీ హృదయౌన్నత్యానికీ, బుద్ధిబలానికీ, కీర్తి తెచ్చేటట్టుగా వున్నాయి, దీనికోసమే కాంగ్రెసువారు పాటుపడాలి."

"నిజం;నిజం" అంగీకరించాడు కెప్టెను. దీనితో మేమిద్దరం నేస్తులమయి పోయాం. ఎంతో మర్యాదా మన్నితంతో కెప్టెను చుట్టలపెట్టె అందించాడు. చెప్పొద్దూ మరినాకు పొగచుట్ట మీదకు మనసుపోయింది. చుట్టయితే తీసుకున్నాను కాని వెంటనే మళ్ళీ దాన్ని చుట్టలపెట్లో పెట్టేశాను.

"అదేమిటండీ ! తీసుకున్న చుట్ట వొదిలిపెట్టేసారు."

"చుట్టలకి మీరేమైనా ఛార్జి చేస్తారేమోనని పస్తాయించాను."

"అతిథులకి ఛార్జీలేదు."

"అతిథులికి లేకపోవచ్చు. చుట్టల కుండొచ్చునేమోననీ! మీరుకూడా ఓ చుట్ట ముట్టించకూడదూ? పదిమందిలోనూ కాలిస్తేనే చుట్టసొగసు!"

"సొగసే కానీ నా కలవాటులేదు."

"అవ్వనైడి. మన బ్రాహ్మలకి దక్షిణాదివాళ్ళకే అనుకోండి, చుట్టపొగ కిట్టదు."

"అయితే మరి, నన్నెలా కాల్చమంటున్నారు మీరు?" చుట్ట కాల్చేవాళ్ళంతా పిచ్చివాళ్ళన్నట్టు కెప్టెను నాకేసి చూశాడు.

చుట్టలు దిండిగల్లువి. కమ్మనివి. స్పెన్సరుచుట్ట దొరికితే దాని మజాచూడక విడిచిపెట్ట బుద్ధయిందికాదు. పొగతాగడంలో నా నేర్పరితనమంతా చూపించాలనిపించింది. చాలా అమాయకంగా చూస్తున్న మంచి పసందయిన చుట్ట యెంచుకున్నాను. తీసి బల్లమీద కెప్టెనుకు దగ్గరగా జేరబడ్డాను. అతనికేదో గొప్ప సలహాయిస్తున్నట్టు యెంతో హుందాగా నుంచుని చుట్టవెలిగించాను: "వీరులైన నేస్తులారా! పరిపాలనే మీకు చేద్దామనివుంటే పొగతాగడం ఆరంభించండి. తూర్పుదేశాల్ని పరిపాలించిన యేదేశం పొగతాగకుండా పాలించింది? తమ వృచ్ఛదశలో ముసల్మానులు హుక్కా పీల్చేవారు. ఇప్పుడింగిలీషులు చుట్టకాలుస్తున్నారు. చుట్ట ఘాటుగావుంటే, సిగరెట్టు మొదలెట్టండి" నా సీటులో నేను చతికిలబడి మళ్ళీ ఆరంభించాను. "కాంగ్రెసు సభాప్రాంగణం పొగతో చూడముచ్చటగావుంది. చుట్టపొగ సున్నాలుగా

సాగుతూ వేదకాలంలో ఆర్యులు యజ్ఞసామగ్రులతో స్వర్గం వంక ప్రయాణం చేస్తోంది. ఈ పొగచూస్తుంటే వేదకాలంనాటి ఋషులు జ్ఞాపకమొస్తున్నారు. చరిత్ర పునరావృతమౌతోంది లెండి...గుండాకటిపద్యం బహుసొగసుగావుందే! నామిత్రుడు లాంగ్ ఫెలర్ పద్యాలు దీనికిబలాదూరు."

"ఆయనేమన్నా తీవ్రవాదా ?"

"కాదు. తనకాలంలో ఆయన తగుమాత్రం పేర్లో కొచ్చాడంతే. అయితే మితవాదినీ, తీవ్రవాదినీ దేన్నిబట్టి పోల్చు కోవడమో చెబుతారా ?"

"నాకీభేదాలేమిటో దేన్నిబట్టిచెబుతానో తెలియ దండోయ్!"

"మర్మంవిడిచి మనసులో వున్నమాట చెప్పినందుకు సంతోషం సోల్జర్లా మాట్లాడేరు! మీామనుష్యుల్ని బాల్కాన్ల కెందుకు పంపించకూడదూ ? అక్కడ అన్నిఅవకాశాలున్నాయి కదా!"

"ఆయుధచట్టం అమల్లోవుందికదూ !"

"ఆయుధాలకు బదులు కొబ్బరిబొండాలు తీసుకెడితేసరి; కొబ్బరికాయలకు మనదేశంప్రసిద్ధి".

"నీవరసచూస్తే డిటెక్టివ్‌లా వున్నావే! కాదూ మరి పిచ్చివాడివో! ఎవరివయితేనేం మాజనరల్ దగ్గరకోసారి రా" కూచున్నచోట్నించి గభాలునలేచి కెప్టెనుకోపంగానే అన్నాడు. అంటేనేమి; నా కతనిచ్చిన కితాబుకు నాకే సంతో షంగా వుంది. అయిదునిమిషాలు పోయాక జనరలు రానే

వచ్చాను. మనిషి సరసత తెలిసినవాళ్ళాగే వున్నాడు. ఠీవిగా హుందాగా వుందినడక. ముఖంలో ఔదార్యం వుట్టిపడుతోంది. ఆప్యాయంగా కరస్పర్శచేసి యిలాఅన్నాడు: "మీరు స్నేహ పూర్వకంగా పంపిన సలహాలందాయి. మీ సలహాలకెప్పుడూ స్వాగతమే! మీరొకభావుకులు. మాకింకా యిలాంటి భావు కులు మరోపదిమందుంటే బావుణ్ణు......అబ్బబ్బ! చచ్చి పోతున్నానంటే నమ్మండి; యీ మహాసభావ్యవహారాలు వొకంతకి తెమలవ్. మీరే దీనికి అజమాయిషీ చేయండి. నా కంటే మీరేనయం. బాగానిర్వహిస్తారు. తీసుకోండిక, అంతా వొదిలిపెట్టేస్తాను మీమీద లోటుపాట్లు యేం జరుగు తున్నాయో నాకు తెలియదనా మీ ఊహ! అన్నీ తెలుసు. అందుకే మీరే యీ భారం వహించండి. అలసిపోయిన చిన్న పిల్లవాడిలా చూస్తూకూచుంటాను."

కెప్టెను ఈ మాటలకి విస్తుపోయాడు. నేను నిర్వీణ్ణుడ నయాను. నిరాయుధుణ్ణయిపోయాను. జనరల్ అంటే నా కెంతో గౌరవం కలగజొచ్చింది. "మనుష్యులంటే నిజంగా మీరే. దేశప్రజల్ని ఉద్ధరించేందుకు మీరు పడుతున్నశ్రమ యెవరు హర్షించకుండా వుండగలరు? బ్రహ్మాండమైన క్రేన్ వున్నదీ అంటే అది ఘనపదార్థాలనే మీదకుయెత్తగలుగు తుంది. అటుఇటూచల్లిన యిసకను యెత్తలేదుకదా!

మహత్తరమైన మీ నేషనల్ ఎసెంబ్లీనుంచి ప్రదర్శన మనే కార్యక్రమంతొలగించివేశారా డబ్బుకుడబ్బు మిగు ల్తుంది. శ్రమా తగ్గుతుంది. ప్రతినిధులు యెందుకలాగ

సభలో నిద్రపోతూ గుర్రులు తీస్తారు! ఫిల్మ్‌షోన్ని చూడాల్సా మని వచ్చేవారినీ, సభకొచ్చిన యిష్టంగా పోగానే పోలాగ ఖల్లాకొల్లా "రాజకీయ సాహిత్య"లో మునిగిపోయేవారినీ ప్రతినిధులుగా చేర్చుకోకండి. అలాంటివాళ్ళకు ఇల్లాంటిసభలు రాజకీయసమావేశాలూ చాలును. అవి వాళ్ళ ఉత్సాహాన్ని తీరుస్తాయి. కావలసిన రాజకీయవిద్యను బోధిస్తాయి. ఇంత పటాటోపం లేకుండా చిన్నదిగా చేసేం కాంగ్రెసును, పకడ్బంద్‌గానే ప్రండనీయండి. భారత దేశ నగరాల్లో వున్న యే పబ్లిక్ హాలులోనైనా సభలు జరుపుకోవచ్చును. ఆలా అయితే ఖర్చులు బాగాతగ్గుతాయి. అవసరమైనవాళ్ళనందర్నీ ఆహ్వానించే శ్రమతప్పుతుంది. మద్రాసునుంచి నాలుగువందల మంది, యితరరాష్ట్రాలనుండి రెండువందలకు పైగా ప్రతినిధులు వస్తే చాలును. మీ విషయనిర్ణయసంఘ సభ్యుల సంఖ్య మరి మూడునాలుగు రెట్లు పెంచండి. కాంగ్రెసు సమావేశానికి ప్రస్తుతం యీ సంఖ్య చాలుననుకుంటాను. జాతీయ వాదులనీ, తీవ్రవాదులనీ, మితవాదులనీ పేర్లుపెట్టి వాటివల్ల మోసపోవద్దు పేర్లుపెట్టుకున్నంతమాత్రాన వొకడు యేవాదీ కాలేడు. ఒకవ్యక్తియేవాదో అతను చెప్పేకబుర్లనుబట్టికాదు మనం నిర్ణయించేది. అతను యేమిటి ఆలోచిస్తున్నాడు; యేమిటి చేస్తున్నాడు అనేవాటిపై అతను ఏవాదో ఆధారపడి వుంటుంది.

మీరు గతరాత్రి జరిగిన "అల్ థియిస్టు కాన్ఫరెన్సుకు" రాలేకపోవడం యెంత దురదృష్టకరం! సభలో శ్రీమతి సరోజని ఉపన్యసించింది. ఆమె ప్రసంగం మంత్రించినసంగీ

తంలా వుంది. ఇలాంటి వందకాంగ్రెసు సమావేశాలకంటె ఆవిడ బోధన యెంతో అమూల్యమైనది; హితమైనది. మాట వినపడని బ్రహ్మచెవుడుతో బాధపడుతోన్న మద్రాసుకు ఆమె నాగస్వరం పట్టింది. సంగీతం వినిపించింది. పెద్ద పెద్ద పదవుల వారూ, రాళ్ళపాదాన ప్రజాల తమ్మెల్లకలవారూ సభలో యెక్కడా కనిపించలేదు. ఆమె పెదవులమీద ఉత్సాహం యువకత్వం తొణికిసలాడాయి. తనదేశ ప్రజలయెదుట ఆమె వొక మహోన్నత ఆదర్శాన్ని వుంచింది. రాజకీయ విప్లవక యేని వాస్తవికమైన ప్రాతిపదికలో, ఆ ఆదర్శాన్ని ఆమె విప్ప చెప్పింది. అదే సోదరత్వమనే ఆదర్శం!

ఆమె ఉపన్యాసం పత్రికలలో సమగ్రంగా అచ్చు కాలేదు. అయితేనేమి, ఆమె ప్రసంగ మొక వేకువ. చేయ వలసిన వ్యక్తిధర్మాన్ని తెలిపే కోడికూత. ఆమె తన ప్రసంగంలో కాంగ్రెసును తీవ్రంగానే విమర్శించింది. కాని కాంగ్రెసుకు చీమకుట్టినట్లయినా లేదు!

కాంగ్రెసు సమావేశం ముగియగానే ప్రతినిధుల్లో చాలామంది ఎవరిపనుల్లోవారు, మామూలు జీవితంలోని స్వలాభంతప్ప యిక ఏమీలేని సాధారణ నిత్యకృత్యాల్లోకి ప్రవేశిస్తారు. ఆహ్వానసంఘం వచ్చిన సొమ్మును లెక్కచూచు కుంటుంది.

అయితే యిందుకోసమేనా మనం జీవించివుండేది?



PRINTED AT
SWATANTRA ART PRINTERS,
VIJAYAWADA-2.